ఆంధ్ర పత్రికి చందా వివరం

దినపత్రిక ఆదివారపు సంచికతో సహా

		రూ.	న.పై
సంవత్సరం చందా	...	28	00
అర్ధ సంవత్సరం చందా	...	14	00
మూడు మాసముల చందా	...	7	00
నెల చందా (పోస్టుద్వారా)	...	2	50
విడివడి సాధారణ దినములలో	...		7
ఆదివారపు దినపత్రిక	...		13

(చందాలు ముందుగా చెల్లించవలెను)

ఆంధ్రపత్రిక

301664

Regd. No. M 1118

FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO

సంపుటం 50 : సంచిక 146

కవిరాజ్ ఎన్.ఎన్. సేన్ వారి

సిద్ధమకరధ్వజ

శరీరములోని అశక్తతను అణగద్రొక్కి మెదడుకు, అవయవములకు ఉత్తేజాన్ని కలిగించును.

కవిరాజ్ ఎన్. ఎన్. సేన్ & కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్.

18/1, 19 లోయర్ చిత్పూర్ రోడ్, కలకత్తా - 1.

బుధవారం 28-8-1963 ★★★ THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు 7 నయాపైసలు

20 లక్షల టన్నుల బియ్యం నిలవచేసే సంకల్పం

అమెరికా, అరబ్ రిపబ్లిక్, బర్మాల నుంచి దిగుమతులకు ఆలోచన

లోక్‌సభలో సహాయమంత్రి థామస్ వివరణ: 30 లక్షల టన్నులవరకు గిడ్డంగి సౌకర్యాలు

న్యూఢిల్లీ, ఆగస్టు 27:

అమెరికా, ఐక్యఅరబ్ రిపబ్లిక్, బర్మా మొదలైన దేశాల నుంచేగాక, సరసమైన ధరకు మంచిసరుకు లభించే సావకాశం కన్పిస్తే కొన్ని ఆగ్నేయాసియారాజ్యాల నుంచి కూడా బియ్యం దిగుమతిచేసుకోడానికి భారత ప్రభుత్వం సంసిద్ధం అవుతున్నట్లు నేడు లోక్‌సభలో వెల్లడిచేయబడింది.

అంతేగాక, 20 లక్షల టన్నుల బియ్యం నిల్వ చేయడానికి వీలుగా ఈ ప్రయత్నం జరుగుతున్నట్లు కూడా ఈ సందర్భంలో అభివ్యక్తం చేయడం జరిగింది.

లోక్‌సభలో ప్రశ్నోత్తరాల సమయంలో మొదటి విషయాన్ని ఆహారశాఖలో పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ ఏ. ఎస్. షిండే, రెండో విషయాన్ని ఆహారశాఖ ఉపమంత్రి శ్రీ ఏ. ఎం. థామస్ వెల్లడిచేశారు. శ్రీ థామస్ ఇదే సందర్భంలో చెల్లము, ఖండసారిలమీద సుంకం విధించడాన్ని గూర్చి కేంద్రం ఆలోచిస్తున్నదని, త్వరలోనే ఈ విషయంపై ప్రభుత్వం నిర్ణయం ఏమిటో ప్రకటింపబడుతుందనికూడా తెలియజేశారు.

అస్సాం, బెంగాల్, ఒరిస్సా, బీహార్ రాష్ట్రాలలోను, త్రిపురా ప్రాంతంలోను వైఖరిమూలంగా, బకాయివసూళ్ల ఉద్యమం విఫలమై పోతున్నదంటే, అందులో ఆశ్చర్య పడవలసినదేమీ లేదని పరిశీలకులు అంటున్నారు.

"ఆకలి చావులను" గూర్చి వచ్చిన ఆరోపణలను శ్రీ థామస్ తిరస్కరించారు. ఆ విధంగా ఎవరూ మరణించలేదన్నారు.

క్షామ పరిస్థితులనుగురించి, ఆకలి చావులనుగురించి వచ్చిన ప్రశ్నలకు సమాధానం ఇస్తూ శ్రీ థామస్ ఇట్లా అన్నారు:

"పైన పేర్కొన్న రాష్ట్రాలలో ఆకలి చావులమగురించి ఆరోపణలు వచ్చాయి. ఆ ఆరోపణలను గురించి ఆయారాష్ట్ర ప్రభుత్వాలు పరిశోధనలు జరిపించాయి. వాటివలన ఆ మరణాలు ఆకలి మరణాలుకాదని, సహజమరణా లేనని తేలింది."

ఏయే రాష్ట్రాలలో క్షామప్రాంతాలు వున్నదీ, ఆ ప్రాంతాలలో క్షామనివారణకు ఏరకమైన కృషి జరుగుతున్నదిగూడా ఆయన ఈ సందర్భంలో వివరించారు.

ఆంధ్రప్రదేశ్, బీహార్, గుజరాత్, రాజస్థాన్, మధ్యప్రదేశ్, మైసూరు, ఒరిస్సా, ఉత్తరప్రదేశ్, మణిపుర్, త్రిపురాలలో క్షామప్రాంతాలు వున్నట్లు పేర్కొన్నారు.

బియ్యం దిగుమతులు

బియ్యం దిగుమతులకు సంబంధించిన ప్రశ్నలకు సమాధానం ఇస్తూ, ఈ బియ్యాన్ని ఏ ధరకు దిగుమతిచేసుకోవడమో, కంట్రాక్టులు ప్రాసుకునేప్పుడు లేఖ్చుకోవలసి వుంటుందని శ్రీ థామస్ చెప్పారు.

దేశంలో అయారాష్ట్రాలలో ధాన్యసేకరణం జరుగుతూనే వుంటుందని. వేరు వేరు రకాల ధాన్యాలకు (బియ్యానికి) వేరు వేరు ధరలు ఇచ్చి ఈ సేకరణం కొనసాగుతుందని ఆయన అన్నారు.

బెల్లం, ఖండసారీలపై సుంకాలు విధింపు

బెల్లము, ఖండసారీలపై సుంకం విధింపునుగూర్చి వచ్చిన ప్రశ్నలకు సమాధానంగా శ్రీ థామస్ ఇట్లా చెప్పారు:

"బెల్లము, ఖండసారీలపై సుంకం విధింపునుగూర్చి ఇప్పుడు ఆహారశాఖ, ఆర్థికశాఖలమధ్య మతనాలు జరుగుతున్నాయి. త్వరలో ఈ విషయంలో మంత్రిమండలి నిర్ణయం జరుగుతుంది.

"ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వాలతో సంతనలు కూడా జరిగాయి, ఆ తర్వాతనే ఈ సుంకం వ్యవహారాన్నిగూర్చి ఆహార మంత్రిత్వశాఖవారు కొన్ని ప్రతిపాదనలను ఆర్థిక శాఖ వారికి అందజేశారు.

ఇప్పుడు బెల్లం ధరను పెంచడంలో దొంగసారాబట్టీలను అరికట్టడానికి కూడా ప్రయత్నం జరుగుతున్నదా అని శ్రీ పి. వెంకటసుబ్బయ్య అడగ్గా, ఆహారమంత్రి శ్రీ పాటిల్ 'అవును' అని సమాధానం ఇచ్చారు. బెల్లాన్ని ఇట్లా దుర్వినియోగంచెయ్యడం ప్రభుత్వానికి పెద్ద ఆందోళన కల్గిస్తున్నది. ఇట్లా ఎంత బెల్లం వృథాఅవుతున్నదీగూడా పరిశీలన జరుపబడుతున్నది అనిగూడా శ్రీ పాటిల్ తెలియజేశారు.

పంచదారమిల్లులను కొన్నింటిని ప్రభుత్వం తీసుకుంటుందన్న వార్తలను శ్రీ పాటిల్ ఈ సందర్భంలో ఖండించారు. అటువంటి ప్రతిపాదన ఏమీలేదన్నారు.

మంత్రివర్గంలో జరుగుతున్న మార్పు దృష్ట్యా "నిల్వల" పద్ధతిలో మార్పు ఏమన్నా వస్తుందా అని శ్రీ నాథ్‌పాయ్ ప్రశ్నించారు.

"ఆ కొత్త పరిస్థితులలో జనం ఎక్కువ బియ్యం కావాలని కోరుతారు" అని శ్రీ పాటిల్ సమాధానం చెప్పారు.



భారత్‌కు ఆయుధాలు

నష్టపోయి అభివృద్ధికి కెనడా ఆలోచన

న్యూఢిల్లీ, ఆగస్టు 27: భారత్‌కు మరికొంత ఆయుధ సహాయాన్ని చేసే అవకాశాన్ని కెనడా ప్రభుత్వం పరిశీలిస్తున్నదని ఇచటికి చేరిన వార్తలవల్ల తెలుస్తున్నది.

మిషిష్టి విమాన విన్యాసాల్లో కెనడా పాల్గొనే అవకాశం లేకపోయినప్పటికీ, భారత్‌కు కెనడా అధికంగా ఆయుధ సహాయం చెయ్యాలని ఒట్టావాలోని ఉన్నతాధికారులు భావిస్తున్నారు.

త్వరలో కెనడా ఈ విషయంలో గట్టి నిర్ణయాన్ని తీసుకుంటుందని భావిస్తున్నారు. పరిపాద్దుల్లో శత్రువును అడ్డగించటానికి నిర్మిస్తున్న పర్వత ప్రాంత సేనావిభాగాలకు కెనడా సాయం చేయవచ్చునని ఈ వార్తలు తెల్పుతున్నాయి. ఎటువంటి సహాయం చేస్తుందో, ఎంత మొత్తంలో సహాయం చేస్తుందో నిర్ణయం కావలసి యున్నది.

భారత్ ఇంతకుముందే కెనడా అధికారులను కొన్నిరకాల రక్షణ పరికరాలను అడిగిందని అభిజ్ఞవర్గాల ద్వారా తెలుస్తున్నది. ఈ విషయమై న్యూఢిల్లీ, ఒట్టావా మధ్య సంప్రతింపులు జరుగుతున్నాయి. (నాఫెన్)

సాలీనా రాబడి పన్ను బకాయిలు పెరుగుదల

వసూలు ఉద్యమం విఫలం: కేంద్ర ఆర్థికశాఖ పట్టులేని వైఖరి ఫలితం

న్యూఢిల్లీ, ఆగస్టు 27:

రాబడిపన్ను బకాయాలను వసూలు చేయడంకోసం ప్రభుత్వము పెద్ద ఉద్యమాన్ని ప్రారంభించినా, ఆ ఉద్యమం దారి ఉద్యమానిది, బకాయాలదారి బకాయాలది అయిపోయి, బకాయాలు ఆ యేటికన్నా ఆయేడు అధికమై పోతున్న పరిస్థితులు ఏర్పడిపోయాయి.

ఈ బకాయాలను గురించి ఇప్పుడు ఆందుతున్న లెక్కలనుబట్టి ఒక్క ఏడాదిలో 18 కోట్ల 52 లక్షలు పెరిగిపోయినట్టు విదితం అవుతున్నది, 31-3-1962 నాటికి వసూలుకావలసిన రాబడిపన్ను బకాయిలు 149 కోట్ల 42 లక్షలుగా వున్నాయి. 1962-63 ఆర్థికసంవత్సరం లెక్కల ప్రకారం ఈ బకాయాలు 167 కోట్ల 94 లక్షలుగా వున్నాయి.

ఈ బకాయాలలో అధికభాగం మహారాష్ట్ర, పశ్చిమబెంగాలు రాష్ట్రాలలో వసూలు కావలసివున్నాయి. ముఖ్యంగా బొంబాయి, కలకత్తా నగరాలలో ఈ బకాయాలు అధికం. దేశం మొత్తంమీద దాదాపు 168 కోట్ల బకాయాలు తేలగా, పై రెండు రాష్ట్రాలలోను 112 కోట్లదాకా బకాయాలు పెరిగివున్న పరిస్థితి ప్రోత్సాహకం అవుతున్నది.

ఆర్థికశాఖ వారుగూడా ఈ బకాయాలవిషయంలో "మన కిమ్" ఇలే అనే స్థితిలో వచ్చినట్లుగూడా తెలియవస్తున్నది. పెద్ద పెద్ద ఎగ్గులుచేసినవాళ్లు చలామణి అవుతూ వున్నకాలంలో ఆ లోపాలను పూర్తిగా మాపించడం కేవలంగూడా ఈ శాఖవారు భావిస్తున్నారు. ఆదాయసమ్మతులను అన్నుల సంపాదనలో ఇక్కుపెట్టడం లేదుగనుక, వారివద్ద మంచి నిధంగా రావలసివున్న బాకీమొత్తాన్ని రాబట్టడం కష్టంగా వున్నదనిగూడా ఈ శాఖవారు అంటున్నారు. ఈ బకాయాల మొత్తంలో కొంతభాగం నిజంగా వివాదాస్పదమైనది వుండవచ్చునని గూడా వీరు వాదిస్తున్నారు. కేంద్ర ఆర్థికశాఖవారు ఇట్టి పట్టు విధంమై పోతున్నదంటే, అందులో ఆశ్చర్య పడవలసినదేమీ లేదని పరిశీలకులు అంటున్నారు.

భారత్ సందర్శనకై వస్తున్న నేపాల్ రాజదంపతులు.

విశాఖజిల్లా ఏజన్సీప్రాంతంలో మరో 600 ఎకరాలలో కాఫీతోటలు

వచ్చే నాల్గు ఏళ్ల కార్యక్రమంపై సీతారామరెడ్డి వివరణ

(స్వకీయ విలేఖరి)

బెంగళూరు, ఆగస్టు 27: విశాఖపట్నం జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతంలో వచ్చే 4 ఏండ్లలో మరో 600 ఎకరాలలో కాఫీ తోటలు పెంచబడుతవని 'భారత కాఫీబోర్డు' అధ్యక్షుడు శ్రీ హెచ్. సీతారామరెడ్డి నిన్న ఇక్కడ చెప్పారు.

పత్రికా విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ ఆటవీశాఖవారు గిరిజన సంక్షేమ పథకం క్రింద ప్రస్తుతము విశాఖ ఏజెన్సీ ప్రాంతంలో 400 ఎకరాలలో కాఫీ తోటలు పెంచారని, ఈ తోటలనుండి ఈ ఏడాది 15 టన్నుల కాఫీగింజలు పండుతాయని భావించబడుతున్నదని, ఏజెన్సీ ప్రాంతములో కాఫీతోటలు పెంచడానికి మంచి పునాది పడినదని చెప్పవచ్చునని శ్రీ సీతారామరెడ్డి చెప్పారు. ఆయన ఇకా క్రింది విషయాలను వెల్లడించారు: అంతర్జాతీయ కాఫీ ఒప్పందం క్రింద కోటా దేశాలకు ఎక్కువగా ఎగుమతి చేసేందుకు వీలుగా కాఫీ కోటాను పెంచవలసిందిగా భారత కాఫీబోర్డు అంతర్జాతీయ కాఫీ సంస్థకు విజ్ఞప్తి చేసింది. భారత్‌కు కేటాయించిన కోటామేరకు 21,350 టన్నులకాఫీ గింజలను భారత్ కాఫీబోర్డు ఎగుమతి చేస్తుంది.

కోటాలేని రష్యాలాంటి దేశాలకు కాఫీ బోర్డు 2500 టన్నుల కాఫీగింజలు ఎగుమతి చేసింది. కోటా యివ్వబడిన దేశాలను, కోటాలేని దేశాలకు కలిసి గత సంవత్సరం కాఫీబోర్డు 18829 టన్నుల కాఫీగింజలు గుర్తుతిచేసింది. 1963-64 లో 60 వేల టన్నుల కాఫీ పంట పండుతుందని తాజా అంచనా. గత ఏడాది పంట 54801 టన్నులు మాత్రమే.

రోబస్టా కాఫీగింజల ఎగుమతిధర ఈఏడాది కొంచెము పెరిగిందిగనుక, ఎక్కువగా ఈ రకం కాఫీగింజలను ఎగుమతికి విడుదల చేయడమైనది. పోలండ్, రష్యాలాంటి తూర్పు ఐరోపాదేశాలకు భారత కాఫీగింజల ఎగుమతులు పెంచడము గమనార్హము.

అస్సాం, పశ్చిమబెంగాల్, ఒరిస్సా, ఆంధ్రప్రదేశ్‌లో ప్రయోగాత్మకంగా కాఫీతోటలు పెంచడం ప్రారంభించడమైనది. దేశంలోని ఇతర రాష్ట్రాలకంటే మద్రాసు రాష్ట్రంలోనే కాఫీగింజలు ఎక్కువగా 18 వేల టన్నుల కాఫీ గింజలు వాడుకోబడుతున్నవి. అన్ని రాష్ట్రాలకంటె తక్కువగా (2 టన్నులు మాత్రం) కాఫీగింజలు వాడుకునే రాష్ట్రము రాజస్థాన్, మైసూరురాష్ట్రంలో 8900 టన్నుల కాఫీగింజల వాడుకోవడం జరుగుతున్నది.

మహేంద్రప్రయాణం

కాట్మండు, ఆగస్టు 27: తాము భారత్, ఇజ్రాయిల్ దేశాలను పర్యటిస్తున్న సమయంలో నేపాల్ రాజ్యవ్యవహారాలను నిర్వహించటానికి నేపాల్‌రాజు శ్రీ మహేంద్ర నేడు తమ ఆఖరు తమ్ముడు వీరేంధర రాకుమారుడు అధ్యక్షులుగా కల ప్రభుత్వ సంఘాన్ని నియమించారు.

న్యూఢిల్లీకి వెళ్లబోయేముందు వారు ప్రజలకు ఒకసందేశం యిచ్చారు. తాము దేశంలో లేని సమయంలో దినసరి పరిపాలనా వ్యవహారాలను మంత్రిమండలి చూసుకుంటుందని వారు సందేశంలో తెల్పారు. ఇతర వ్యవహారాలు చూసుకోవడానికి తమ కుమారుడు వీరేంద్ర విక్రం షా దేవ కింకా మైనారిటీ తీరనందున సోదరుడు వీరేంధర విక్రం షా దేవా అధ్యక్షతలోని ప్రభుత్వ సంఘం చూసుకుంటుందని వారు తెలియజేశారు. దేశంలో శాంతిభద్రతలను కాపాడటంలో అందరి సహకారం ఉంటుందని ఆశిస్తున్నానన్నారు.

లావోస్ సమస్య:

వియంతియేన్‌కు పాథెట్ లావో మంత్రుల రాక

ప్రధానికి పరిష్కార ప్రతిపాదనలు అందజేస్తామని వాంగ్ పిచిత్ వెల్లడి

వియంతియేన్, ఆగస్టు 26: లావోస్ మిశ్రమ ప్రభుత్వంలో ఉపప్రధానీ, పాథెట్ లావో వర్గనాయకుడూ అయిన సౌఫానొవాంగ్ రాకుమారుడూ, సమాచార మంత్రి అయిన ఫావోపౌమి వాంగ్ పౌలిత్ నేడు తిరిగి రాజధానికి వచ్చారు.

వీరు నాలుగునెలంక్రితం ఇక్కడినుంచి తమ వర్గం ప్రధానకేంద్రమైన ఖంగ్‌ఖేకు వెళ్లి పోయినసంగతి తెలిసిందే, అప్పట్లో శ్రీవాంగ్ పౌచిత్, ఇక్కడ తమ భద్రతకు తగు హామీ లేదనేరాటం చెప్పి వెళ్లిపోయారు. భారత దేశం అధ్యక్షతనుగల అంతర్జాతీయ పర్యవేక్షక సంఘంవారు నిన్న ఖంగ్‌ఖే వెళ్లి వీరభద్ర తనుగురించి హామీలు ఇచ్చివచ్చారు,

లావోస్ ప్రస్తుత పరిస్థితి పరిష్కారానికి తాము కొన్ని ప్రతిపాదనను ప్రధానిసౌవన్న పౌమా రాకుమారునికి అందజేయ దలిచినట్లు శ్రీ వాంగ్ పౌచిత్ అన్నారు.

దక్షిణాఫ్రికా జాతివివక్షత:

భారతీయ ప్రతినిధులతో ప్రధాని వెర్వోర్డ్ చర్చలు

ప్రభుత్వం ఏర్పాటుచేసే మండలిలో చేరి సహకరించవలసిందిగా అభ్యర్థన

డర్బాన్, ఆగస్టు 26: దక్షిణాఫ్రికాలోని భారతీయ సంతతి 'యోగక్షేమాల'ను గమనించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేయదలిచిన 'మండలి'లో చేరి సహకరించవలసిందని ప్రధాని హెన్రిక్ వెర్వోర్డ్ భారతీయసంతతి ప్రతినిధులను కొందరిని కోరారు.

దేశం వివిధ ప్రాంతాలనుంచి వలసించబడిన 15 మంది భారతీయ ప్రతినిధులను ప్రధానీ, భారతీయ వ్యవహారాల మంత్రి విలెమ్ మారీ కలుసుకొన్నారు మొదట ఈ ఇద్దరు మంత్రులూ ఆ భారతీయ ప్రతినిధులతో కరచాలనం చేశారు. తర్వాత వారిద్దరూ ఒక పొడుగాటి బల్ల మొగదలను కూర్చున్నారు. భారతీయులు దానిచుట్టూ గల కుర్చీలలో కూర్చున్నారు.

సంకర జాతీయులకు ఏర్పరచినట్లే భారతీయులకూ యావద్దేశ ప్రాతిపదికపై ఒక మండలిని ఏర్పాటు చేయటానికీ, దానిద్వారా ఒక ప్రత్యేకవర్గంగా భారతీయుల భవితవ్యాన్ని తీర్చి దిద్దటానికీ తోడ్పడనలసిందని ప్రధాని కోరారు.

భారతీయులకు సంబంధించిన విషయాలను ప్రధానీ, అందుకు సంబంధించిన కాబినెట్ మంత్రులూ భారతీయుల ప్రతినిధులతో చర్చించేందుకు ఒక సమావేశాన్ని ఏర్పాటు చేయవలెనని భారతీయ ప్రతినిధులు ప్రధానిని కోరారు తాము దక్షిణాఫ్రికావాస్తవ్యులేనని, మరే దేశానికో చెందినట్లు తాము భావించటం లేదనీ వారు చెప్పారు. చాలమంది భారతీయులు దుర్భర పరిస్థితులలో జీవిస్తున్నారనీ, వారందరి విశ్వాస, సహకారాలను పొందాలంటే, ప్రభుత్వం ఒక సమావేశం ఏర్పాటుచేసి వారి సమస్యను చర్చించాలనీ కూడా వారు సూచించారు. భారతీయులు తాము దక్షిణాఫ్రికన్లలో అంతర్భాగంగా వుండి, ఆవిధంగా గణ్యత పొందాలనే కోరు కొంటున్నారని కూడా వారు అన్నారు.

బాధ్యతాయుతులైన మంత్రులను కాదనీ, వేర్పేరు వర్గాలవారిసమస్యను తాము స్వయంగా వినాలనే కోర్కెను తాము పాటించజాలరని ప్రధాని అన్నారు. భారతీయులు, ఇతరులతో సమాన పాయాలో అభివృద్ధి చెందటానికి అవకాశాలు కల్పించాలని ప్రభుత్వం మనస్ఫూర్తిగా కోరుతున్నదనే విషయాన్ని అంగీకరించవలసిందిగా ఆయన భారతీయులను కోరారు.

మద్రాస్ జడివాన

ముగ్గురి మరణం

మద్రాస్, ఆగస్టు 27: నగరములో అతి వృష్టివలన పల్లపుప్రాంతాలు జలమయమైనిన్న సాయంత్రము ముగ్గురు మరణించారు. తండియార్‌పేటలో పెద్దగోడకూలి ఇద్దరు స్త్రీలు చనిపోయారు. మరొకరు గాయపడ్డారు.

స్టాన్లీ ఆస్పత్రిలో ఆయాగావుంటున్న చిన్నమ్మాళ్ విద్యుత్‌తీగె జారి పీదపడినందున చనిపోయింది. ఈ సంఘటన ఆస్పత్రి ఆవరణలోనే జరిగింది.

వాన నిన్న సాయంత్రం 6-30 గంటలకు ప్రారంభమైంది. కొద్దిసేపట్లో రోడ్ల మీద మోకాలిలోతు నీరు నిలిచింది. గంటలో అంగుళము వాన కురిసింది.

వాషింగ్టన్, ఆగస్టు 26: సోవియట్ రాయబారి శ్రీ ఎ. ఎస్. డోబ్రినిన్ ఈవేళ అమెరికా అధ్యక్షుడు శ్రీ కెనెడీని కలుసుకుని సుమారు ఒక గంటసేపు సమాలోచనలు జరిపారు.

ఈ చర్చల సందర్భంలో శ్రీ డోబ్రినిన్ శ్రీ కెన్నెడీకి సోవియట్ ప్రధాని శ్రీ నికితా క్రుశ్చేవ్ పంపిన ఒక సందేశాన్ని అందజేశారు.

కాంగ్రెస్‌సమావేశానికిముందే రాష్ట్రమంత్రివర్గాల్లో మార్పులు

ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ పట్నాయక్ వివరణ

(స్వకీయ విలేఖరి)

భువనేశ్వర్, ఆగస్టు 27: ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ ఆమోదించిన రాజీనామాలాలూకు ముఖ్యమంత్రులు రాష్ట్రాల మంత్రివర్గాలలో మార్పులు చేయడము అఖిల భారత కాంగ్రెసు సమావేశానికిముందే పూర్తవుతుందని ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ పట్నాయక్ ఇక్కడ చెప్పారు.

అఖిల భారత కాంగ్రెసు సమావేశము అక్టోబర్‌లో జరుగుతుంది. తమ రాజీనామా ఫలితంగా ఒరిస్సా మంత్రివర్గంలో మార్పులు ఈ శాసనసభ సమావేశము ముగిసిన తరువాత జరుగుతాయి, అక్టోబర్ మొదటివారంలో శాసనసభ సమావేశము ముగుస్తుందని కేంద్ర మంత్రివర్గంలో మార్పులు ఇంతకంటే చాలా ముందుగానే జరుగవచ్చునని శ్రీ పట్నాయక్ చెప్పారు. ఎనుస్థానే ఒరిస్సా ముఖ్యమంత్రిగా ఎవరు వచ్చేది ఆయన సూచించలేదు. ఒరిస్సా ముఖ్యమంత్రిగా శ్రీ బిజేన్‌మిశ్రా రావచ్చునని తెలుస్తున్నది.

సర్దార్ పటేల్ కాలములోవలెనే ఇమీదట కేంద్ర కాంగ్రెసు పార్లమెంటరీబోర్డు 'ఆమోద' అధికారాన్ని చలాయిస్తుంది. రాష్ట్రాలలో పార్టీవాళ్లుకుని ఎన్నిక విషయములో యిది ఆధిపత్యప్రాయంగా వ్యవహరిస్తుంది. ముఖ్యమంత్రిగా నా రాజీనామా అనంతరము కూడా నేను శాసనసభ సభ్యుడుగాను, రాష్ట్ర ప్లానింగ్‌బోర్డు అధ్యక్షుడుగాను వుంటాను అని శ్రీ పట్నాయక్ చెప్పారు.

దూమపాన ఆవారం!

మరక పడకూడదు...చెడగొట్ట కూడదు!

కాలుచుండే సిగరెట్‌ను ఏ కర్ర పామాను మీదనూ వేయకుండుట. లేదా ఏ శృంగారముగ నున్న బల్లమీదనైనా నొక్కి ఆర్పకుండుట ఆవశ్యకమైన మర్యాద. ఏష్ట్రే దగ్గరుంచుకోండి. మీరు బల్లమీద కాలిన తొట్టుమగాని లేక చలవరాతి పీటమీద మట్టిరంగు మరక గాని కలిగించకుండా వుండగలరు.

గూమపానమునకు, బహూకరించుటకు మంచి ఆహ్లాదకరమైనవి

పనామా



ఇవి చివరి దమ్ము వరకూ మంచివి

ప్రత్యేక సంప్రదాయ కర్తలు: గోల్డన్ టొబాకో కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్ బొంబాయి-58.

భారతదేశమందు ఇట్టి పరిశ్రమల్లో గొప్ప జాతీయ సంస్థ

GT 610 TEL Greens' Advtg.

కావలెను

ఈ క్రిందిఖాళీలలో ఆంధ్రపత్రిక, నచ్చిన వారపత్రిక, పాఠకులను వారిస్వంతబాధ్యతపై నియమించుకొనుటకున్యూస్‌వెండర్లు కావలెను.

ఊరు.	జిల్లా.
పెద్దమామిళ్ళ	కడప
కలికిరి	చిత్తూరు

మేనేజరు,
ఆంధ్రపత్రిక.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
సాంకేతిక విద్యాశాఖ, హైదరాబాదు
ప్రకటన

విద్యాశాఖ అధీనంలోగల ఇంజనీరింగ్ కళాశాలలు, పాలిటెక్నిక్‌లు, జూనియర్ సాంకేతిక పాఠశాలలోని ఉద్యోగ ఖాళీలో డైరెక్ట్ రిక్రూట్‌మెంట్‌ద్వారా నియమించబడే నిమిత్తం నిర్ణీత విద్యార్హతలుగల అభ్యర్థులనుంచి దరఖాస్తులు కోరబడుతున్నవి. దరఖాస్తులు హైదరాబాదులోని ఆంధ్రప్రదేశ్ సాంకేతిక విద్యాశాఖ డైరెక్టరుకు 1963 సెప్టెంబర్ 9-వ తేదీ సా॥ 5 గంటలవరకు చేరాలి.

1. **అసోసియేట్ లెక్చరర్లు :**
కాకినాడ ఇంజనీరింగ్ కళాశాలలోని మెకానికల్, ఎలెక్ట్రికల్, టెలికమ్యూనికేషన్ ఇంజనీరింగు శాఖలలో : జీతపు స్కేలు రు. 300-560 ప్లస్ డి. ఏ.
విద్యార్హతలు : పరిగణించబడిన విశ్వవిద్యాలయంనుంచి ఆయా శాఖలలో డిగ్రీపొందివుండాలి.

2. **అసిస్టెంట్ లెక్చరర్లు, ఇన్‌స్ట్రక్టర్లు, డ్రాఫ్ట్స్‌మన్ ఇన్‌స్ట్రక్టర్లు :**
పాలిటెక్నిక్‌లలోని సివిల్, మెకానికల్, ఎలెక్ట్రికల్ ఇంజనీరింగ్ శాఖలలో జీతపుస్కేలు రు. 260-500 ప్లస్ డి. ఏ.
విద్యార్హతలు : ఆయా శాఖలలో డిగ్రీ లేక డిప్లొమా పొందివుండి మూడుసంవత్సరాల పాటు ప్రత్యక్షఅనుభవం గడించివుండాలి.

3. **టెమాన్‌స్ట్రేటర్లు :** పాలిటెక్నిక్‌లలోని సివిల్, ఎలెక్ట్రికల్, మెకానికల్ ఇంజనీరింగ్ శాఖలలో : జీతపుస్కేలు రు. 160-300 ప్లస్ డి. ఏ.
విద్యార్హతలు : ఆయా శాఖలలో డిప్లొమా పొందివుండి ఒకసంవత్సరంపాటు ప్రత్యక్ష అనుభవం గడించివుండాలి.

4. **వర్క్‌షాప్ ఫోర్మన్ :** జూనియర్ సాంకేతిక పాఠశాలలో : జీతపుస్కేలు రు. 180-300 (డి.ఏ.విలీనంచేయబడినది)
విద్యార్హతలు : ఈ పనికి సంబంధించిన శాఖలో డిప్లొమా పొందివుండి రెండుసంవత్సరాల పాటు వర్క్‌షాప్ అనుభవం గడించి ఉండాలి.

5. **వర్క్‌షాప్ ఇన్‌స్ట్రక్టర్లు :** జూనియర్ సాంకేతిక పాఠశాలలో : జీతపుస్కేలు రు. 140-250 (డి.ఏ.విలీనంచేయబడినది)
విద్యార్హతలు : III ఫారం ఇ.ఎస్.ఎల్.సి. పరీక్షలో ఉత్తీర్ణులైవుండి లేక ఇ. టి. వి. పరీక్షనేకేటుపొందివుండి రెండుసంవత్సరాలపాటు వర్క్‌షాప్ అనుభవం గడించివుండాలి.

6. **ఇంజనీరింగ్ డ్రాయింగ్‌లో ఇన్‌స్ట్రక్టర్లు :** జూనియర్ సాంకేతిక పాఠశాలలో : జీతపుస్కేలు రు. 220-375 (డి. ఏ. విలీనం చేయబడినది.)
విద్యార్హతలు : డిప్లొమా పొందివుండి రెండుసంవత్సరాలపాటు డ్రాయింగ్ ఉద్యోగంలో అనుభవం గడించివుండాలి.

7. **పార్ట్‌టైమ్ లెక్చరర్లు :** హైదరాబాద్ కాకినాడ, విజయవాడలలోని పాలిటెక్నిక్‌లలో యీ దిగువ సబ్జెక్టులను బోధించుటకు—
లెక్కలు, ఇంజినీరింగ్ సైన్సు, భౌతికశాస్త్రము } ఆయా సబ్జెక్టులకు సంబంధించిన ఎం. ఏ. లేక ఎం. ఎస్‌సి.
టెక్నాలజీ : ఎలెక్ట్రికల్ ఇంజనీరింగులో బి. ఇ.
కమర్షియల్ అప్లయిడ్ మెకానిక్స్ మెకానికల్ } మెకానికల్ ఇంజనీరింగులో బి. ఇ.
ఇంగ్లీషు : ఎం. ఏ.
ప్రతి లెక్చరునమానికి రు. 10/- చొప్పున ఇవ్వబడును.

XXII విద్య—డి. స్పెషల్ (ఎ)ఫీజులు మరియు ఇతర వసూళ్ళు—ప్రభుత్వ ప్రత్యేక పాఠశాలలు—సాంకేతిక పాఠశాలలు" అనే పద్దుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి రు. 1/- (ఒకరూపాయి) చలానాను స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలోగాని, రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియాలోగాని లేక ఏదైనా ప్రభుత్వ ట్రెజరీలో గాని కట్టి, ఆ చలానా రసీదును హైదరాబాద్ హైదర్‌గూడాలోని ఆంధ్రప్రదేశ్ సాంకేతిక విద్య డైరెక్టర్ కార్యాలయానికి పంపి సైన్ ఉద్యోగానికి అభ్యర్థుల యోగ్యతలు, వయోపరిమితి మొదలయిన ఇతర వివరాలూ; దరఖాస్తు పత్రాలూ పొందవచ్చును.

రాష్ట్రం వెలుపలగల ట్రెజరీలోనూ, బ్యాంకులలోనూడబ్బుకట్టేవారు చలానాపత్రం పైభాగంలో ఎర్రసిరాతో "ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము" అని వివరంగా వ్రాయవలెను. గమనిక : దరఖాస్తు పత్రాలకొరకు వ్రాసేవారు తమ లేఖలతోపాటు ".....ఉద్యోగానికి దరఖాస్తు పత్రము" అని వివరముగా వ్రాసిన 9" అంగుళముల పొడవు కవరును జతచేర్చి పంపవలెను.

దరఖాస్తులోపాటు చలానారసీదు జతపర్చకున్నను, కవరుపై తగినస్టాంపులు జతపరచకున్నను లేక దరఖాస్తుపత్రాలు సరిగా పూర్తి చేయకున్నను వారి దరఖాస్తులు ఎంతమాత్రమూ పరిశీలించబడవు.

(సం) సాంకేతిక విద్య డైరెక్టరు.
ఆంధ్రప్రదేశ్,
హైదరాబాదు (దక్కన్.)

బహిరంగవేలములు

మద్రాసు, సైదాపేటలో నారాయణముదలి వీధిలో, 54 నెంబరుగల విలువైన ఇళ్ళులను ఆవరణము, ఇంటిస్థలము బహిరంగవేలములో ఇంటిఆవరణములోనే 1963 సెప్టెంబరు 1 వ తేదీ ఆదివారము ఉదయము 10-30 గంటలకు విక్రయింపబడును. ఇతర వివరములకు: ఎం. ఆర్, విజయరంగం, కమిషనర్, 11, బాలుముదలివీధి, తండియార్‌పేట, మద్రాసు

విజ్ఞప్తి

భీమవరం పురపాలక సంఘమువారిచే ఈ క్రింది స్థలములలో, జాతీయ నాయకులు, మహాత్మాగాంధీ, మరియు శ్రీ పొట్టిశ్రీరాముల గార్ల కంచువిగ్రహములను స్థాపించుటకుఉద్దేశింపబడినది, గాన, పదరు జాతీయ నాయకుల కంచు విగ్రహములు బహూకరించవలసినదిగా ఆధ్యాత్మిక, ధార్మిక వ్యక్తులను సంస్థలను కోరడమైనది. అట్టి వారిపేర్లను పదరు విగ్రహముల పునాదులపై లిఖించబడును.

(1) మహాత్మాగాంధీ విగ్రహమును ప్రకాశంచౌక్‌వద్ద కొత్తగా నిర్మించబడిన ట్రాఫిక్ జులెండువద్దనూ, (2) శ్రీ పొట్టిశ్రీరాములు విగ్రహమును మున్సిపల్ బాలికోన్నత పాఠశాల కెదురుగా నిర్మాణములో నున్న బాలల పార్కులోనూ స్థాపించబడును.

భీమవరం, 22-8-63 } సయ్యద్ హుస్సేన్, కమీషనర్ & స్పెషల్ ఆఫీసరు

నోటిఫికేషన్

ఆంధ్రా యూనివర్శిటీ, వాల్తేరు.

1963 మార్చిలో జరుపబడిన మెట్రిక్యులేషన్, ప్రీ-యూనివర్శిటీ పరీక్షలందు ఉత్తీర్ణులైన అభ్యర్థులనుండి, వారి పాస్ సర్టిఫికేట్లకై పంపు దరఖాస్తులనుఅందుకొనుటకు ఆఖరుతేదీ 1963 నవంబరు 18 గా నిర్ణయింపబడినది. సర్టిఫికేటుకొఱకై పంపు ప్రతి దరఖాస్తుతో దరఖాస్తుదారుని గుర్తింపు సర్టిఫికేటున్నూ, రు. 3/-చెల్లించి పొందిన చలానాయు, జతపర్చి పంపవలెను. అభ్యర్థులచే సరాసరిగా పంపేదరఖాస్తులు అందుకొనబడవు. పై నిర్ణీత తేదీకి దరిమిల్లా సర్టిఫికేట్లకై దరఖాస్తులు పంపే అభ్యర్థులు, సర్టిఫికేటు ఒకటికి రు. 10/-అదనరుసుముగా చెల్లించవలసివచ్చును. అభ్యర్థులను గుర్తించే వ్యక్తి లేక వ్యక్తులద్వారా యీ సర్టిఫికేట్లు డిసెంబరు 15 వ తేదీకి దరిమిల్లా జారీచేయబడును.

తె. వి. గోపాలస్వామి
తేదీ 20-8-63 — రిజిస్ట్రారు
యూనివర్శిటీ ఆఫీసు, వాల్తేరు

కావలెను

భారత ప్రభుత్వము
కోర్ ఆఫ్ ఎలెక్ట్రికల్ & మెకానికల్ ఇంజినీర్స్

కోర్ ఆఫ్ ఎలెక్ట్రికల్ మరియు మెకానికల్ ఇంజనీర్సులలో దిగువ తెల్పిన ఉద్యోగాలకు భారతదేశ ప్రజలు, భారతదేశమునకు చెందిన వారై పాకిస్తాన్‌నుండి వలసవచ్చి భారతదేశమున శాశ్వతముగ నివసింప దలచినప్రజలు, సిక్కిమ్ ప్రజలు లేక పాండిచ్చేరి నివాసులు మరియు నేపాల్ ప్రజలు లేక 1-1-62 కు ముందుగ ఇండియాలో శాశ్వతంగానివసించిన టిబెటన్ ప్రజలవద్దనుండి దరఖాస్తులు కోరబడుచున్నది. కాని వీరు తమ అర్హతలను బుజువుపరచు అర్హతా సర్టిఫికేట్లను దాఖలు చేయవలెను. దరఖాస్తులను దూర్పికేటునందు చేతితో (వాయుచు, అందు పేరు, పుట్టిన తేదీ, పూర్తి వివరములైన విద్య మరియు సాంకేతిక అర్హతలు, సబ్జక్టులు, ప్రతీసబ్జక్టులో పొందినమార్కులను తెలుపుచూ, యూనివర్సిటీ/సంస్థలలో మరియు శిక్షణ/అనుభవ వివరములను తెల్పుచూ ఆఫీసర్ ఇన్-ఛార్జ్, ఇ.ఎం.ఇ రికార్డ్స్, ఇ. ఎం. ఇ.,రికార్డ్స్ పోస్టు, సికిందరాబాదు-21 వారికి సదరు దరఖాస్తులను 20, సెప్టెంబరు 1963 లోపున చేరునట్లు పంపవలెను.

సూపర్‌వైజర్లు టెక్నికల్ (గ్రేడ్ I : షెడ్యూల్డు కులమువారికి 6 ఖాళీలును, షెడ్యూల్డు తెగలవారికి2ఖాళీలు మరియు మొత్తం 33ఖాళీలు. జీతం : రు. 335-15-485 అర్హతలు : గుర్తించిన యూనివర్సిటీ/సంస్థలయందుఎలెక్ట్రికల్/మెకానికల్ ఇంజనీరింగులో డిగ్రీ/డిప్లొమా పొందిగాని లేక దానికి సమానమైన అర్హతగాని పొందియుండవలెను. అనుభవము : డిప్లొమా హోల్డర్‌లైనచో ఎలెక్ట్రికల్/మెకానికల్/ఆటోమొబైల్/ఇంజనీరింగ్ నందు పబ్లిక్/ప్రైవేట్ సెక్టర్‌లో 2 సం॥ ల అనుభవము వుండవలెను.

2. సూపర్‌వైజర్లు టెక్నికల్ (గ్రేడ్ III : షెడ్యూల్డు కులమువారికి 49 ఖాళీలును, షెడ్యూల్డు తెగలవారికి 14 ఖాళీలును చేరి 283 ఖాళీలు వున్నవి. జీతం రు.150-5-175-6-205-ఇబి-7-240. అర్హతలు : గుర్తించిన యూనివర్సిటీ/సంస్థలలో మెట్రిక్యులేషన్ లేక సమానమైనఅర్హతగల పరీక్ష తప్పక ప్యాసుకావలెను. మరియు భారతప్రభుత్వముక్రింద సబార్డినేట్ ఉద్యోగాలకు గుర్తించిన ఎలెక్ట్రికల్/మెకానికల్ ఇంజనీరింగులో డిప్లొమా పొందియుండవలెను.

వయస్సు : రెండుకేటగిరీలకు 35 సం॥ ల వరకును, షెడ్యూల్డు కులము/షెడ్యూల్డు తెగలవారికి 5 సంవత్సరములకు సడలింపును, పాకిస్తాన్‌నుండి వచ్చిన కాందిశీకులకు 45 సం॥ వరకును వయోపరిమితిలో సడలింపులు చూపబడును.

ఎన్నుకోబడిన అభ్యర్థులు క్రింద తెలిపిన చోట్లలో తమకు ఇష్టమైన చోటును తెలుపుకొనుచు తమ స్వంతఖర్చులమీద స్వయముగా ఇంటర్వ్యూకు హాజరు కావలసి యుండును.

బెంగుళూరు, కలకత్తా, ఢిల్లీ, లఖ్నో బాదు, అంబాలా, పూనా మరియు సికిందరాబాదు.

DA-I(734)/63

గ్రామీణగృహనిర్మాణ పథకం సమస్యలు

సలహాసంఘం చర్చ : 5 వేల గ్రామాలలో నిర్మాణం

న్యూఢిల్లీ, ఆగస్టు 26 : గ్రామీణ గృహనిర్మాణ పథకం సమస్యలు గురించి పార్లమెంటు సలహాసంఘం (గృహనిర్మాణశాఖ) నేడు చర్చించినట్లు తెలిసింది. రాష్ట్రాలకు నిధులు కేటాయించడమేగాక అవి ఎలా సరిగా వినియోగించాలో మచ్చుకు కొన్ని గ్రామాలలో అభివృద్ధిపనులు చేపట్టి చూపించేందుకు ఏదయినా పద్ధతి అలోచించాలని కొందరు సభ్యులు సూచించారు.

గృహనిర్మాణ — పునరావాసశాఖ మంత్రి శ్రీ మెహర్‌చంద్‌ఖన్నా మాట్లాడుతూ ఈ పథకంక్రింద 13767 ఇండ్లు పూర్తయినవని, గ్రామీణులకు కొద్దిగా ఆర్థిక సహాయం చేసి సాంకేతిక సలహా నివ్వడంద్వారా తోడ్పడడమే ఈ పథకం ఉద్దేశమని తెలిపారు. గ్రామాలలో 540 లక్షల గృహాలు కలవని వీటిలో 5 కోట్ల ఇండ్లకు బాగా మంచిమరుగు వగైరా చేయడానికి రు 5 వేల కోట్లు కావాలని, ఈ మొత్తం చాలా పెద్దదిగను, తృప్తికరమైన ప్రణాళికాకాలంలో ఈ పథకాన్ని 5 వేల గ్రామాలకు మాత్రమే నిర్మించజేయడం జరిగిందని వివరించారు పథకం ఎంతవరకు జయప్రదమైనదో, ఏమైనా మార్పులు అవసరమేమో, రాష్ట్రప్రభుత్వాలకు వ్రాసి కనుక్కుంటామన్నారు. బస్తీలలో భూమి స్వాధీనం అనేది చాలా పెద్ద ఎత్తున జరగాలని, అందుకు విపరీతంగా ఖర్చు కాగలదుగనుక ప్రస్తుత ఆర్థికపరిస్థితిదృష్ట్యా సాధ్యం కాదన్నారు.

భారతీయునికి గాయం

జమ్మూ, ఆగస్టు 26 : సాయుధపాకిస్తాన్ సైనికులు పూంచ్ ప్రాంతానికి 35 మైళ్ళ దూరంలోవున్న చాంబ్ సరిహద్దు మీదుగా కాల్పులు జరపటం వల్ల ఆనేకసార్లు పురుషులు మరణించారు. ఒక భారతీయునికి దెబ్బలు తగిలాయి.



ఆగస్టు 22 న లండన్‌లో ఓవల్‌వద్ద ప్రారంభమైన ఐదవ టెస్టుమ్యాచీలో వెస్టిండీస్ బౌలర్ వెస్లీహాల్ (ఎడమవైపున), జె. బి. బోలస్ (ఇంగ్లండ్) వ్యతిరేకంగా లెగ్‌బిఫోర్‌వికెట్ నిర్ణయంకోసం అంపైర్‌ను విజ్ఞప్తిచేస్తున్న దృశ్యం. ఈ కడపటిటెస్టులో వెస్టిండీస్ ఇంగ్లండ్‌ను ఎనిమిది వికెట్లతో ఓడించి 3-1 మ్యాచీలతో రబ్బర్ సాధించింది.

క్రీడారంగం

3-1 మ్యాచీలతో వెస్టిండీస్‌కు రబ్బరు

8 వికెట్లతో ఇంగ్లండ్‌పై విజయం:

లండన్, ఆగస్టు 26 : క్రికెట్ కిరీటం లనదగిన వెస్టిండీస్‌జట్టు నేడిక్కడ ఓవల్‌వద్ద తుది అయిదవ టెస్టులో ఎనిమిది వికెట్‌లతో ఇంగ్లండ్‌ను ఓడించటంద్వారా 3-1 మ్యాచీలతో రబ్బరు సాధించారు. ఒకమ్యాచి డ్రా అయింది.

తుది స్కోరు : ఇంగ్లండ్ 275; 223 — వెస్టిండీస్ 246; రెండు వికెట్లకు 255.

ఇంగ్లండ్‌లో నడిచిన అత్యుత్తమైన టెస్టుమ్యాచీలలో ఒకటిగా పరిగణించబడిన యీ పరుగులో వెస్టిండీయన్లు ప్రదర్శించిన అద్భుతమైన క్రికెట్ ప్రావీణ్యానికి యిది ఆర్హమైన ఫలితం. పిచ్‌మీదికి నెట్టుకొనివస్తున్న ఆ చేలాడిన సమూహంలో బంతి కనిపించకుండా పోవటవల్ల వెస్టిండీయన్లకు గెలుపునిచ్చిన ఆ 'హిట్'ను అధికారరీత్యా 'బౌండరీ' పరిగణించవలసి వచ్చింది. ఈ ఉదయం ఆట ప్రారంభమైన తరువాత అరగంటకు గేట్సు మూసివేశారు. 25 వేలమంది ప్రేక్షకులు యీ టెస్టును వీలయించారు. మరో 5 వేల మందిదాకా వెలుపల ఉండిపోయారు.

గెలుపును యింకా 12 పరుగులు తక్కువగా ఉండగా అప్పుడే నగరమంది జనం బౌండరీ చుట్టూకట్టిన త్రాళ్ళవద్దకు నెట్టుకొనిరావటం మొదలుపెట్టారు. జనంలో యీ ఆవేశం యిట్లా పరవళ్ళు త్రొక్కుతున్న సమయంలో స్కోరు చాలా వరకు ఒక్కొక్కటిగానే వచ్చింది ఆఖరు 'హిట్' సాధించిన ఘనత బేసిల్ బుచర్‌కు దక్కింది. వెంటనే జనం, ఆటగాళ్ళను చుట్టుముట్టారు. అద్భుతమైన 108 ఇన్నింగ్స్ జతగూడిన తరువాత అదియుదుగా విరివిన కాన్‌రడ్ హంట్‌ను కుర్చీలో ఆసీనుణ్ణి చేసి ఫీల్డ్ అంతటా ఊరేగించారు. ఆ కుర్చీ అట్లా ఒకతరలకడలి మీద విహరించింది.

వెస్టిండీస్ విజయానికి పునాది వేసిన హంట్, ఆట ప్రారంభంలో 78 పరుగులు సాధించారు. పిమ్మట రోహన్ కన్‌హైతో కలిసి రెండవ వికెట్‌కు 90 నిముషాల్లో 113 పరుగులు సమకూర్చారు. కన్‌హై స్వయంగా 77 పరుగులు చేశారు.

పేస్ బౌలర్ ఫ్రెడ్డీ ట్రూమన్ గైరు హాజరుకావటం ఇంగ్లండ్‌కు గొప్పలోటు అని పించింది. శనివారంనాడు ఆయన చీల మండకు దెబ్బతగిలింది. ఈ ఉదయం కొద్దిసేపు కుంటుకుంటూ ఆడరుగాని ఫీల్డులో అలసేపు చలబడలేక తప్పు, కోవలసి వచ్చింది. నొప్పిపారించే ఇంజక్షన్లు తీసుకున్నా మ్యాచీలో తట్టుకోలేకపోయారు. ప్రస్తుత పరుగులోని అయిదు టెస్టులలో వెస్టిండీస్ మూడింటిని. ఇంగ్లండ్ ఒకటి గెల్చుకున్నాయి. ఒకటి డ్రా అయింది.

1928 లో యీ రెండుదేశాలమధ్య టెస్టు మ్యాచీలు ప్రారంభమైన తరువాత జరిగిన 11 పరుగులలోను వెస్టిండీస్ యింతవరకు నాలుగు పరుగులు గెల్చుకున్నది. ఇంగ్లండ్ అయిదు గెలిచింది. మిగతా రెండుపరుగులు డ్రా అయినవి.

ఇంగ్లండ్‌లో వెస్టిండీస్ గెల్చుకున్న పరుగులో యిదిపరుగులో యిది రెండవది. ఇంతకు ముందటిది 1950 లో వారు నాలుగుటెస్టుల్లోను మూడింటిని గెల్చుకున్నప్పుడు లభించింది.

ఈ ఉభయదేశాలమధ్య నడిచిన 45 టెస్టులలో ఇంగ్లండ్ 16, వెస్టిండీస్ 13 గెల్చుకోగా మిగతా 16 డ్రా అయినాయి.

స్కోరు : ఇంగ్లండ్- మొదటి ఇన్నింగ్స్ 275 (పి.జె. షార్ప్ 63, డి. బి. వోల్డ్ 46, జె బి. బోలస్ 33, ఇ. ఆర్. డెక్స్టర్ 29, జె. హెచ్. ఎడ్రిక్ 25, గ్రిఫిత్ 71 కి అరు.)

వెస్టిండీస్ — మొదటి ఇన్నింగ్స్ 1246 (హంట్ 80, కన్‌హై 30, బుచర్ 53, సోబర్స్ 26, ట్రూమన్ 63 కు మూడు, స్టాథమ్ 68 కి మూడు.)

ఇంగ్లండ్ - రెండవ ఇన్నింగ్స్ : 223 (డెక్స్‌టర్ 27, బారింగ్టన్ 28, షార్ప్ 83, హాల్ 39 కి నాలుగు, గ్రిఫిత్ 66 కు మూడు, సోబర్స్ 77 కు మూడు.)

వెస్టిండీస్—రెండవ ఇన్నింగ్స్ :

సి. హంట్ (నాటవుట్)	108
డబ్ల్యుయోడ్రిగ్స్	28
కన్‌హై	77
బుచర్ (నాటవుట్)	31
ఎక్స్‌ట్రాలు	11
మొత్తం రెండు వికెట్లకు	255

వికెట్లు నష్టపడిన దశలు : 1-78, 2-191.

ఇంగ్లండ్ : బవులింగ్ వివరాలు—స్టాథమ్ 22-2-54-0; షార్టన్ 32-7-68-0; ట్రూమన్ 1-1-0-0; లాక్ 25-8-52-1; డెక్స్‌టర్ 9-1-34-1; క్లోజ్ 6-0-36-0.

కామరాజ్ పథకం : భావే మెచ్చికోలు

కలకత్తా, ఆగస్టు 26 : కామరాజ్ పథకాన్ని ఆవరణలో పెట్టడం సదాశయమని ఆచార్య వినోబా భావే మెచ్చుకున్నారు.

చేటు చేసేకు బాధ్యతలను వాయకులు (ప్రజలమధ్యకువచ్చి పనిచేయుచుండిన కనకదాస) కాంగ్రెసునాయకులు గుర్తించటం శుభం అని వారన్నారు.

పంచాయితి సమితి, నందిగామ్

RC. No. 3434/63—D/22-8-63 చిట్ టెండరు నోటీసు

నందిగామ్ బ్లాకు డెవలెప్‌మెంటు ఆఫీసరువారిచే, వారి ఆఫీసులో రిజిస్టర్డు కంట్రాక్టర్లనుండి యీ క్రింద తెలిపిన పనులకు నిర్ణయించిన ఫారములో సీలువేసిన టెండర్లు 28-9-63 తేది సా॥ 3 గంటలవరకు అందుకొనబడి, అదేదినము సా॥ 4 గంటలకు అప్పట్లో హాజరైయున్న టెండర్లు లేక వారి యేజెంట్లు యెదుట పై సందిగామ పంచాయతీ సమితి బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరుగారిచే గాని లేక వారి ప్రతినిధిచేగాని తెరువబడును. టెండరు డాకుమెంట్లు 6-9-63 తేదీనుండి 25-9-63 తేదీవరకు పనిదినములలో, పనివేళలలో జారీచేయబడును. టెండర్లు పెట్టదలచినవారు వ్రాతమూలకముగా వానికై దరఖాస్తుచేస్తూ, ఆయా పనులకు యెదురుగా యీ క్రింద తెలుపబడియున్న మొత్తమును, బుక్కొక్క సెట్టు టెండరు షెడ్యూల్సు భరీదుకుగాను చెల్లించి పొందిన చలానాకూడా జతపర్చి పంపవలెను. ఈ మొత్తమును నందిగామ పంచాయతి సమితి జనరల్ ఫండ్స్" క్రింద జమకట్టవలెను. రూపాయికి 0-02 నష్టాల వంతున చెల్లించవలసిన సేల్సుటాక్సుకు "XII—జనరల్—సేల్సుటాక్సు" అను ఖాతాకు జమకట్టవలెను. ఈ మొత్తములు రెండు యే స్థితిలోకూడా వాపసు యివ్వబడవు. టెండర్లు తీసికొనుటకు నిర్ణయించిన తేది అసాధారణ—అదన శలవు దినముగా తీర్మానింపబడినయెడల మరునటి దినము యిదివరకు నిర్ణయించిన ఆదేవేళకు, అదే పద్ధతిన టెండర్లు తెరువబడును.

అందుకొనబడిన టెండర్లను అన్నింటినిగాని లేక యే టెండరునుగాని ఎట్టి కారణములు తెలుపకనే నిరాకరించే అధికారమును, బ్లాకు డెవలెప్‌మెంటు ఆఫీసరు రిజర్వు చేసికొనియున్నారు. అన్ని రేట్లు అంకెలలోను, అక్షరములలోను, రూపాయలలోను, వయాపైసలలో తెలుపవలెను. టెండర్లతోకూడా ఇన్‌కంటాక్సు లేక సేల్సుటాక్సు చెల్లించిన సర్టిఫికేటు తప్పక జతపర్చి పంపవలెను. (ప్రతి టెండరుతో కూడా యీ క్రింద తెలిపిన మొత్తము ఎర్నెస్టు డిపాజిట్టు సొమ్ముగా చెల్లించి పొందిన చలానాకూడా జతపర్చి పంపవలెను. ఈ మొత్తమును నందిగామ్ పంచాయతి సమితి ఫండ్సు క్రింద సబ్-ట్రెజరీలో చెల్లించవలెను. లేదా నందిగామ్ బ్లాక్ డెవలెప్‌మెంటు ఆఫీసరు పేరున నేషనల్ సేవింగ్స్ సర్టిఫికేట్లుగాకూడా తీసి పంపవచ్చును. ఒక్కొక్క పనికి వేరువేరుగా ఎర్నెస్టు డిపాజిట్టు సొమ్ము చెల్లించి, చలానా పొంది, జతపర్చి పంపవలెను. చెక్కులు, బ్యాంకు డ్రాఫ్టులు, రొఖము యే స్థితిలోకూడా అంగీకరింపబడవు.

వ. నెం.	పని పేరు	ఎస్టిమేటు మొత్తం	టెండరు డాక్యుమెంటు ఖరీదు	ఎర్నెస్టు డిపాజిట్ సొమ్ము	టెండరు అంగీకారానికి ముందు చెల్లించే అదన సెక్యూరిటీ డిపాజిట్	పనిపూర్తి కావలసిన కాలము	కంట్రాక్టు స్వభావము
		రు.	రు.	రు.	రు.		
1.	నందిగామ్-పూండిరోడ్ 1 మైలు పల్లకర్రు వేయుట	10,000	2.00 + 0-04 సేల్సుటాక్సు	250	250	కలెక్షన్ : 31-12-63 కన్‌సాలిడేషన్ : 31-1-64 పూర్తికావలసిన తేది } 15-3-64	K-2 లంప్‌సమ్
2.	నందిగామ్-పూండిరోడ్ 63-64 లో మెయింటెనెన్సు పనులు	20,000	do	500	500	సామగ్రిపూర్తిగా ప్రోగు చేయుటకు : 31-12-63 కన్‌సాలిడేషన్ మరియు పని పూర్తిచేయుటకు : 15-3-64	K-2 లంప్‌సమ్
3.	లభిదానపురం రోడ్‌నకు స్పెషల్ రిపేర్లు	10,000	do	250	250	సామగ్రిప్రోగు చేయుటకు : 13-12-63 పనిపూర్తికి : 15-3-64	K-2 లంప్‌సమ్
4.	నందిగామ్-పూండిలోక్ నకు స్పెషల్‌రిపేర్లు	10,000	do	250	250	సామగ్రిప్రోగు చేయుటకు : 31-12-63 పనిపూర్తికి : 15-3-64	K-2 లంప్‌సమ్

నందిగామ్, శ్రీకాకుళంజిల్లా. } బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసరు.

ఆకాశవాణి

తెలుగులో వార్తలు : ఉ॥ 7; మ॥ 1-50; సా॥ 7;
ఆంగ్లంలో వార్తలు : ఉ॥ 8; మ॥ 1-30; సా॥ 6; రా॥ 9.]

గురువారం, ఆగస్టు 29

హైదరాబాద్ (ఎ)

(405.4 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాత్ కార్యక్రమం 6-45 భక్తిరంజని (విజయవాడనుండి రిలే) 6-55 సూక్తిముక్తావళి 7-15 సంగీతం 7-20 హిందూస్థానీ సంగీత శిక్షణ 7-30 లలిత సంగీతం 7-45 ఈమని శంకరశాస్త్రి : వీణ 8-15 విజయవాడనుండి 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 11-40 మాధ్యమిక పాఠశాలలు (విజయవాడనుండి రిలే) 12-10 మాధ్యమిక పాఠశాలలకు (ఉర్దూ) 12-30 కార్మికుల కార్యక్రమం (విజయవాడనుండి రిలే) 1-00 స్త్రీల కార్యక్రమం (ఉర్దూ) 1-30 వీరోచిత : వాల్మీకి చిత్రం సీయ విద్యాసులు 1-40 హిం. వా. 2-00 బి వరకు 2-10 ఉ. వా. 2-20 బి వరకు 2-30 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాం. వా. 6-15 ప్రస్తుతాంశం 6-20 చపాల్ నవాల్ ఉర్దులో కార్యక్రమం 7-15 పురాణ శ్రోతలకు 7-30 బి వరకు 7-45 రాగం, తానం, పల్లవి (మద్రాస్ నుండి రిలే) 8-30 (ఢిల్లీనుండి రిలే) 8-40 విరామసంగీతం 8-45 నారాయణరావు వ్యాస్ 8-55 నేటి ముఖ్యాంశాలు 9-15 ఉ. వా. 9-30 కవితాగోష్ఠి (విజయవాడనుండి రిలే) 10-00 రమేష్ నడగిర్ణి : ఇయాల్ 10-35 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి, జనగణమన.

హైదరాబాద్ (బి)

కడప

25.21 మీ (1190 కిలోహెర్ట్జ్)

(89.42 మీటర్లు)

ఉ॥ 6-30 ఎ వరకు 7-45 ప్రసార సమాప్తి.

(49 02 మీటర్లు)

8-00 ఎ వరకు 9-00 ప్రసార సమాప్తి.

(42.02 మీటర్లు)

మ॥ 11-40 ఎ వరకు 12-10 వేణువు: నీలయ విద్యాసుడు 12-30 ఎ వరకు 1-00 వయోలిన్ : నీలయవిద్యాసుడు 1-30 ఎ వరకు 2-00 వాతావరణసూచన, వేణువు : నీలయ విద్యాసుడు 2-30 ప్రసార సమాప్తి.

(60.12 మీటర్లు)

సా॥ 6-00 ఎ వరకు 6-20 గ్రామస్థుల కార్యక్రమం 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 రాష్ట్రవికాస వేడికగోష్ఠి 7-45 ఎ వరకు 8-45 లలిత సంగీతం 8-55 ఎ వరకు 9-15 భారతదేశం — చైనా భూతం 9-25 విరామ సంగీతం 9-30 ఎ వరకు 10-30 ప్రసారసమాప్తి. జనగణమన.

విజయవాడ

(357.1 మీటర్లు)

ఉ॥ 6-30 శుభోదయం 6-35 ప్రసార విశేషాలు 6-45 భక్తిరంజని: 6-55 సూక్తిముక్తావళి 7-15 నేటి విశేషం 7-20 చతురంగం కదంబ కార్యక్రమము 7-30 పాకాల సావిత్రీదేవి 8-30 వామగిరి పేట్ల కృష్ణన్: వాద్యసంగీతం 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 11-30 రాష్ట్రగానము 11-40 మాధ్యమిక పాఠశాలలకు 12-10 భారతదేశం: చైనాభూతం 12-20 లలితసంగీతం 12-30 కార్మికుల కార్యక్రమం (హైదరాబాద్‌నుండి రిలే) 1-00 పాకాల సావిత్రిదేవి 1-30 ఫిల్మ్ సంగీతం 1-40 హిం. వా. 2-00 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాం. వా. 6-20 గ్రామస్థుల కార్యక్రమం 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 ప్రసంగం (హైదరాబాద్‌నుండి రిలే) 7-45 రాగం, తానం, పల్లవి. (మద్రాసునుండి రిలే) 8-30 (ఢిల్లీనుండి రిలే) 8-40 లలిత సంగీతం 8-55 నేటి ముఖ్యాంశాలు 9-15 భారతదేశం : చైనాభూతం 9-25 లలిత సంగీతం 9-30 కవితాగోష్ఠి 10-00 సంగీత రూపకములనుండి పాటలు 10-35 ప్రసార సమాప్తి. జనగణమన.

మద్రాస్ (ఎ)

(416.7 మీటర్లు)

ఉ॥ 6-45 మంగళగానం 6-50 తుది ప్రాదర్శన్ 7-00 ఉర్దూ వాక్కు మతగ్రంథ పఠనం 7-05 వాద్యగోష్ఠి 7-10 నేటి

భారత్‌తో చైనా సంఘర్షణ :

అంతర్జాతీయ పరిస్థితిలో కొత్తదనానికి కారణం

పెకింగ్ విధానాలపై 'ఇజ్వెస్తియా' తీవ్ర విమర్శ : క్రుశ్చేవ్-టిట్ చర్చలు

మాస్కో, ఆగస్టు 26 : చైనా - భారత సంఘర్షణ ఆ రెండుదేశాల సంబంధాలను పాడు చేయటమే గాకుండా అంతర్జాతీయ ఉద్రిక్తతలో సరికొత్త దావానలాన్ని రేకెత్తించిందని రష్యన్ ప్రభుత్వ వార్తాపత్రిక ఇజ్వెస్తియాలో ప్రచురింపబడిన ఒక వ్యాసం పేర్కొన్నది.

ప్రొ. గ్రిగరీ ఇవానోవిక్ టుంకిన్ ఈ వ్యాసాన్ని రచించారు. రష్యన్ వార్తాసంస్థ 'టాస్' ఈ వ్యాసాన్ని ఉదహరించింది. పీకింగ్ విధానాలపై పోరాటం సాగిస్తున్న ఆసియా ప్రజలను చైనా-భారత సంఘర్షణ చిక్కుల్లో పడవేసిందని వ్యాసం తెల్పింది.

ప్రపంచానికి అణ్వస్త్రయుద్ధ ప్రమాదాన్ని తెచ్చిపెట్టే ఇటువంటి సాయుధ సంఘర్షణలు జరుగకుండా ప్రజలు జాగ్రత్తపడాలని వ్యాసకర్త హెచ్చరించారు.

ప్రొ. టుంకిన్ అంతర్జాతీయ న్యాయశాస్త్ర నిపుణుడు. ఆంతర్జాతీయ శాంతి కార్యాలకు వినియోగించే వ్యవహారాలసమితి న్యాయ ఉపసంఘం క్రింద సోవియట్ సమావేశముంది. ఆ సమావేశానికి హాజరైన ప్రతినిధులలో వీరొకరు.

క్రుశ్చేవ్-టిటో చర్చలు

బ్రియోనీ ద్వీపంలో నేడు శ్రీ క్రుశ్చేవ్, యుగోస్లావియా అధ్యక్షుడు శ్రీ టిటోతో మైత్రీపూర్వక, నిష్కర్షగల వాతావరణంలో రాజకీయ చర్చలు ప్రారంభమయ్యాయి యుగోస్లావియా అధికార వార్తాసంస్థ టాంజుగ్ వెల్లడించింది.

ప్రస్తుత అంతర్జాతీయ పరిస్థితి, అంతర్జాతీయ కార్మికోద్యమం సమస్యలను గురించి ఉభయదేశాల మధ్య సహకారాన్ని పెంపొందించ గూర్చి ఉభయులు రెండున్నర గంటలసేపు చర్చించారు.

ఏకాంతంగా ఉండే ఈ ద్వీపంలోనికి ప్రజలను రానివ్వటంలేదు. ప్రత్యేకానుమతిని పొందిన వార్త విలేకరులను మాత్రం రానిస్తున్నారు.

శ్రీ క్రుశ్చేవ్ బ్రియోనీ ద్వీపంలో మూడు రోజులు ఉంటారు. తర్వాత సోవియాకు వెళ్తారు.

ఆయుధోత్పత్తికి ఆరు ఫ్యాక్టరీలు

రఘురామయ్య వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 26 : దేశంలో నెలకొల్పనున్న ఆరు కొత్త ఆయుధోత్పత్తి ఫ్యాక్టరీలలో ఒకటి 1964 లో ఉత్పత్తిని ప్రారంభిస్తుంటవి మిగతా ఫ్యాక్టరీలు 1965 లో ఉత్పత్తిని ప్రారంభిస్తాయని నేడు లోక్‌సభలో ఆయుధోత్పత్తి మంత్రి శ్రీ కె. రఘురామయ్య ఒకరి ప్రశ్నకు సమాధానంగా వెల్లడి చేశారు.

అమెరికా-కామన్వెల్తు నమిష్టి విమాన రక్షణ బృందం చేసిన సిఫార్సులను పరిశీలించాలని వాటిని ఆమోదించటానికి విముఖంతో వారు ఆరుల చేయటం జరుగుతుందని రక్షణ మంత్రి శ్రీ వై. బి. చవాన్ ఒకరి ప్రశ్నకు జవాబిచ్చారు.

శ్రీ వగర్-శ్రీహ్ చుక్లీరోడ్డు అవసరాలను గూర్చి ముగ్గురు అమెరికన్ కోడ రోడ్డు, విమానక్షేత్ర నిపుణులు అంచనా వేశారని అమెరికానుండి ఎలాటి మేరకు సహాయం అవసరమో మున్ముందు తత్సంబంధ వివరాలను పరిశీలిస్తామని మరొకరి ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

హైదరాబాద్, ఆగస్టు 26 : ఉదయం రాజభవన్‌లో గవర్నరును డాక్టర్ జి. ఎస్. మేల్కోటే, శ్రీ మన్ ఫాకమా యిర్ద్దీన్ హవన్‌లు కలుసుకున్నారు.

గవర్నరు జూబ్లీహాల్ యస్. సి. సి. యూనిట్ కమాండర్ల సమావేశాన్ని ప్రారంభించారు.

ఆస్ట్రేలియాకు భారతీయ అధికారుల బృందం

రక్షణ సామగ్రుల ఉత్పత్తి పెంపకానికి అభ్యర్థన

న్యూఢిల్లీ, ఆగస్టు 26 : రక్షణ సామగ్రుల ఉత్పత్తి పెంపకానికి ఆస్ట్రేలియా సహాయం సంపాదించే విషయమై మంతనాలు జరపడానికి కేంద్ర ప్రభుత్వాధికారుల బృందం ఒకటి త్వరలో ఆస్ట్రేలియాకు బయలుదేరనున్నది.

రక్షణ సామగ్రుల ఉత్పత్తిశాఖ సహాయ మంత్రి శ్రీ కె. రఘురామయ్య ఈవేళ లోక్‌సభలో ఈ విషయం చెప్పారు.

ఆస్ట్రేలియానుంచి రక్షణ సామగ్రుల నిపుణుల బృందం ఒకటి 1963 జులై మాసంలో భారతదేశానికి వచ్చిందనీ, ఏవీ సందర్భాలలో ఆస్ట్రేలియా సాంకేతిక సహాయాన్ని వినియోగించుకుని ప్రయోజనం పొందవచ్చునో తెలిసి వచ్చిందనీ, వారు ఆ సహాయాన్ని ఇవ్వజూపినప్పుడు దానిని వినియోగించుకొనటం జరుగుతుందనీ శ్రీ రఘురామయ్య వివరించారు.

భారతీయ బృందం ఆస్ట్రేలియాలో ఈ మంతనాలు కొనసాగించగలదనీ, ప్రత్యేకంగా ఏవీ సందర్భాలలో భారతదేశానికి ఆస్ట్రేలియా సహాయం లభిస్తుందన్నదే సమస్య అనీ కూడా ఆయన చెప్పారు.

యెమెన్ గ్రామంపై బ్రిటిష్ బాంబులు

సన్నా రేడియో ప్రకటన

ఏడెన్, ఆగస్టు 25: యెమెన్ అధీనపు గ్రామంపై బ్రిటిష్ స్థావరాలు బాంబులను వేశాయని పెక్కుమంది స్త్రీలు, వృద్ధులు, యువకులు మరణించారని యెమెన్ రివల్యూషనరీ సన్నా రేడియో నేటి రాత్రి వెల్లడిచేసింది.

దక్షిణ అరేబియా సమాఖ్య సరిహద్దు సమీపంలోని దార్బ్ అబూ తుహైఫ్ గ్రామంపై బ్రిటిష్ సైనికులు శుక్రవారంనాడు 50 బాంబులను వేశారని రేడియో తెల్పింది. అంతకు ముందురోజు స్థానిక బ్రిటిష్ సేనాధిపతి ఒకరు యెమెన్ సేనలు 24 గంటల్లో సరిహద్దు ప్రాంతంనుండి యెమెన్‌వాసులను ఖాళీచేయించాలని గడువుపెట్టారు.

నేడు కూడా బ్రిటిష్ సామ్రాజ్యవాదుల సైన్యాలు బాంబులను వేశాయని సరిహద్దులోని హరీజ్ పట్టణానికి 6 మైళ్లదూరంలో ఉన్న ఖల్వాత్ తవియహ్ పట్టణం ధ్వంసమయ్యిందని రేడియో తెల్పింది.

బ్రిటన్ జరుపుతున్న ఈ దురాక్రమణ పట్ల తీవ్ర నిరసన తెలియజేయ వలసిందిగా యెమెన్ ఉపాధ్యక్షుడు, జనరల్ హసన్ అల్ శామీ సమితి, అరబ్ సమాఖ్యల్లోని యెమెన్ ప్రతినిధులకు ఆదేశాలు పంపారని రేడియో విన్నవించింది.

ఆగస్టు ప్రారంభంనుండి దార్ అబూ తుహైఫ్‌లోని యెమెన్ వాసులు రోజూ తమ స్థావరాలపైకి రైఫిల్స్, మరుతుపాకులతో కాల్పులు జరుపుతున్నారని దక్షిణ అరేబియా సమాఖ్య నేటి రాత్రి వెల్లడించింది.

తమ సేనలు 10 సార్లు ఎదురు కాల్పులు జరిపాయని కూడా వెల్లడిచేసింది. నేడు సమాఖ్య సమాచార మంత్రిత్వశాఖ ఒక ప్రకటనచేసింది. గత మంగళవారం, బుధవారం నాడు తమ సైనికులు 15 సార్లు తుపాకీ కాల్పులతో ఎదుటివారి కాల్పులకు జవాబిచ్చినట్లు ప్రకటనలో వెల్లడయ్యింది.

మంగళవారంనాడు యెమెన్ సేనలు సరిహద్దును దాటి చ్యాయని సమాఖ్య సరిహద్దు ప్రాంతంలోని ఒక కుగ్రామాన్ని ఆక్రమించుకున్నాయని ప్రకటన తెల్పింది. బుధవారం నాడు యెమెన్ సైనికులు అదేమరుసటిరోజు సమాఖ్య సైనికులపై కాల్పులు జరిపారని కూడా తెల్పింది

తమ సరిహద్దు రక్షణకు తీసుకోవలసిన చర్యలను గురించి ప్రభుత్వం త్వరితగతిని పరిశీలన జరుపుతున్నదని ప్రకటన వెల్లడిచేసింది.

సోవియట్ ప్రధాని శ్రీ క్రుశ్చేవ్, యుగోస్లావియా అధ్యక్షుడు శ్రీ టిటోతో (నల్లఅద్దాల కళ్ళజోడు వున్నవారు) కలిసి స్కోప్జీలో భూకంపంవల్ల సంభవించిన నష్టాలను పరిశీలించారు. —యు. పి. ఐ.

లాభాలు తగ్గించుకోడంద్వారా పరిశ్రమల అభివృద్ధికి కృషి

పారిశ్రామిక వేత్తలకు కేంద్ర మంత్రి సుబ్రహ్మణ్యం సలహా

ఎలూరులో ఇనుపకుశాయిల కర్మాగారానికి శంకుస్థాపన

మద్రాసు, ఆగస్టు 27 :

దేశశ్రేయస్సుకోసము ఐచ్ఛికముగా లాభాలను తగ్గించుకొని పరిశ్రమలను పెంపొందించ వలసిందిగా పారిశ్రామిక వేత్తలకు కేంద్రమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం విజ్ఞప్తిచేశారు. ఈ సందర్భమున మంత్రిపదవులను త్యాగముచేస్తున్న రాజకీయ వేత్తలను చూసి నేర్చుకోవలసిందిగా కోరారు.

కేంద్రమంత్రి వ్యాపారంలో ఇనుపకుళాయిల కర్మాగారమునకు శంకుస్థాపనచేస్తూ విదేశీ ద్రవ్య దుర్వినియోగమును విరమించి సన్మార్గము అవలంబించి శ్రేయోరాజ్యస్థాపనకు తోడ్పడగలరని ఆశిస్తున్నామన్నారు.

శుక్రవారం 31 మైళ్ల దూరములోని ఎలూరులో జరిగిన పుష్పవనికి రాష్ట్ర ఆర్థిక మంత్రి శ్రీ యం. భక్తవత్సలం అధ్యక్షత వహించారు. శక్తి సైప్లు లిమిటెడ్‌వారు నిర్మిస్తున్న ఈ కర్మాగారం 1964 లో పుష్పత్తి ప్రారంభిస్తుంది. సంవత్సరానికి 50 వేల టన్నుల పోతఇనుము కుళాయిలు తయారు అవుతాయి.

ఈ కర్మాగారంస్థాపన మద్రాస్‌రాష్ట్రంలో మరొక ప్రధానఘట్టం అంటూ శ్రీ సుబ్రహ్మణ్యం ఇలా అన్నారు: "ఈ పుష్పనానికి రావలసిందిగా ఆహ్వానించినప్పుడు రాగలనా లేదా అనిపించింది. ఇటీవల రెండు గొప్ప సంఘటనలు జరిగాయి. ఒకటి లోక్‌సభలో ప్రభుత్వంపై విశ్వాసరాహిత్య తీర్మానం చర్చ. 16 సంవత్సరాల పరిపాలనానంతరమే విశ్వాసరాహిత్య తీర్మానంరానడమే సిగ్గుచేటు అని ఒక పత్రికవ్రాసింది. వారితోసేను ఏకీభవించజాలను. నియంతృత్వముపుంటే విశ్వాసరాహిత్యాలు విమర్శలు వుండవు. ఇల్లాంటితీర్మానము రావడము ప్రజాస్వామ్యానికి మంచిదని నా అభిప్రాయం. దేశంలోని ప్రజలమ్ చక్కటిమార్గంలో పైకి తీసుకొనిరావాలి. 45 కోట్ల ప్రజలను పైకి తీసుకొనిరావడము సులభమగాదు. స్వరాజ్యము వుంటేగాని అది సాధ్యముగాదని స్వరాజ్యము సంపాదించుకున్నాము. తరువాత ప్రణాళికా బద్ధముగా అభివృద్ధికి కృషి జరుగుతోంది.

రెండవది, ప్రజాసేవ ఇంకా సమర్థవంతముగా జరుపుటకు కాంగ్రెస్‌లోని పెద్దలు రాజీనామా ఇస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రజలు హర్షించి బలపర్చగలరని ఆశిస్తున్నాము. మారిన పద్ధతులను అవలంబించి ఉత్పత్తిని అధికము చేయాలి. అన్నిటికన్న శుద్ధమైన నీటిసరఫరా అవసరము. నీటిసరఫరాకు కుళాయిలుగావాలి. కుళాయిల ఉత్పత్తికి ఇటువంటి బారీపరిశ్రమలు ఏర్పడాలి. మన దేశము పెద్దది. ఎవరికి వారు తమ ప్రాంతములోనే పరిశ్రమలు ఏర్పడాలి. పున: చోటనే పని దొరకాలని అంటే సాగదు. పనరులు అనుకూలతలు బట్టి పరిశ్రమలు ఏర్పడతాయి."

ప్రశంసనీయమైన పరిశ్రమను ఏర్పాటు చేస్తున్నందుకు మంత్రి శక్తి సైప్లు లిమిటెడ్‌వారిని అభినందించారు.

శ్రీ యం. భక్తవత్సలం కార్యాలయ భవనానికి శంకుస్థాపనచేశారు. అధ్యక్షోపన్యాసములో ఇలా చెప్పారు: ముఖ్యమంత్రి శ్రీ కామరాజ రాజీనామా పోయినందున నన్ను అధ్యక్షత వహించవలసిందిగా కోరినందుకు కృతజ్ఞత తెలుపుతున్నాను. శక్తి సైప్లు లిమిటెడ్ కర్మాగారము శంకుస్థాపన సందర్భమున ఇక్కడ చేరుపట్టణాలకే గాక పల్లెలకు కూడా శుభమైన పిరుగరఫరా కావాలి. అందుకు ఇనుము కుళాయిలు అవసరము. అది దొరకక ఈ కార్యక్రమం చురుకుగా సాగటంలేదు. ఈ లోటును తీర్చుటకు ముందుకువచ్చినందుకు శక్తి సైప్లు లిమిటెడ్‌వారిని అభినందించుచున్నాను. పరిశ్రమల స్థాపనవలన ఆ ప్రాంత ప్రజలకు ఉపయోగముగా వుంటుంది. పనిపాట్లు దొరుకుతాయి. ఈ కంపెనీ యజమాని తిరునెల్వేలివారి. వారు ఇంతదూరము వెళ్లి కుటూచ్చి ఈ పరిశ్రమను ఎలూరులో నెలకుతున్నారు. ఇంతకొంచెందూరం పోతే ఆంధ్రదేశ్ సరిహద్దువస్తుంది. ఇక్కడికి రావాలంటే దక్షిణాదివారు మద్రాస్‌మీదుగా రావలసిందే. మద్రాస్‌లో స్థలం ఇబ్బందివలన ఇక్కడికి వచ్చారు. వారికి ఈ ప్రాంతమువారు సంపూర్ణ సహకారము ఇవ్వగలరని ఆశిస్తున్నాను. భారీపరిశ్రమలతోపాటు లఘుపరిశ్రమలు కూడా ఏర్పడాలి. ఉక్కు కర్మాగారంగూర్చి కలతిచెంద నవసరము లేదు. వస్తుంది" అన్నారు.

అతిథి గృహమునకు శంకుస్థాపన చేస్తూ పరిశ్రమల మంత్రి శ్రీ ఎన్. వెంకట్రామన్ పెట్టుబడి ధారాళముగా లభించనందున పరిశ్రమల స్థాపన కుంటుపడుతోం దన్నారు.

కంపెనీలలో వాటాలను కూడా ఇళ్లు, భూములు లాంటి ఆస్తిగా భావించవలసిందిదోషధ్యకరగతిజనమునకు మంత్రివిజ్ఞప్తిచేశారు.

శక్తిసైప్లు లిమిటెడ్ అధ్యక్షులు శ్రీ కె. ఆర్. సుందరం అయ్యర్ స్వాగతము చెప్పికర్మాగారము స్థాపనకు రు 1.71 కోట్లు ఖర్చు అవుతుందని తెలియజేశారు.

కంపెనీడైరెక్టరు శ్రీ యస్. చందప్ప నివేదికతో 1964 మధ్యలో కర్మాగారంలో వుత్పత్తి ప్రారంభము కాగలదని చెప్పారు. ఈ కర్మాగారం ఏర్పాటులో సహకరిస్తున్న బెల్జియంకంపెనీ తరఫున శ్రీ జోర్గ్ ఎడ్రాన్మార్ మాట్లాడుతూ ప్రతిపాదకయంత్రాలను సరఫరాచేయడానికి తాము అంగీకరించినట్లు తెలియజేశారు. సద్భావముగల ప్రభుత్వము, ప్రతిపాదకయంత్రాలు లభ్యము అవుతున్నందును. నిర్వాహకులు సమర్థులైనందునను ఈ కర్మాగారము శీఘ్రంగా పైకిరాగలదని ఆశించారు.

కంపెనీ మరొక డైరెక్టరు శ్రీ యస్. మహాలింగం వందనసమర్పణచేశారు.

ప్రారంభములో మంత్రులకు గుమ్మిడిపూండి పంచాయతీ యూనియన్, ఎలూరు పంచాయతీ, మండల కాంగ్రెసు సంఘాల పక్షాన పూలమాలలు స్వాగతపత్రములు సమర్పించబడినవి.

డా॥ గోపాలరెడ్డి పదవీ విరమణ

తొందర అనవసరమని నెహ్రూ సలహా : డా॥ రెడ్డి పట్టుదల

న్యూఢిల్లీ, ఆగస్టు 26 : కేంద్ర సమాచారమంత్రి డా॥ గోపాలరెడ్డిని ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ, తొందరపడి తమ పదవిని వదలనవసరంలేదని, నెమ్మదిగా వదలవచ్చునని కోరారని, అయితే డా॥ రెడ్డి మాత్రం ఈ మాసాంతంలోగా పదవిలోంచి బయటపడాలని గట్టిగా అనుకుంటున్నారని తెలియవస్తున్నది.

డా॥ రెడ్డి ఇంతవరకు, - మధ్యమధ్య ఏదో కొన్నిసార్లు తప్ప-16 సంవత్సరాలుగా రాష్ట్రంలో గాని, కేంద్రంలోగాని మంత్రిగా పనిచేస్తూ వున్నారు. ఇంతవరకు ఆయన 3 సార్లు పదవిని విరమించడం జరిగింది. ఇప్పుడు ఇది నాల్గోసారి అవుతుంది.

ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ గూడా ఈ వారాంతంలోగా తన్ను పదవినుంచి విముక్తుణ్ణి చేయవలసిందిగా, ప్రధానమంత్రికి వ్రాసినట్లు తెలియవస్తున్నది.

రక్షణమంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ గూడా ఈ వారాంతంలోగా తన్ను పదవినుంచి విముక్తుణ్ణి చేయవలసిందిగా, ప్రధానమంత్రికి వ్రాసినట్లు తెలియవస్తున్నది.

రేడియాంగ మంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రిగూడా ఈ వారం లోగానే పదవినుంచి తొలగవచ్చు. మొత్తంమీద శ్రీ మంత్రులు జగ్జీవన్‌రామ్, ఎస్. కె. పాటిల్, డా॥ గోపాలరెడ్డి, డా॥ శ్రీమాలీలు అగస్టు 31 లోగా పదవి విరమణ చెయ్యవచ్చునని తెలుస్తున్నది. సంస్థలో పనిచేయడంకోసం కేంద్రంలో తమ పదవులకు ఈనలుగురు మంత్రులు తమ రాజీనామాలను ప్రధానమంత్రికి అందజేశారు. ఇప్పుడు కేంద్రమంత్రి మండలిలోకి ఎవర్ని తీసుకోవాలి? అర్హులయిన మరికొన్ని అవతరం ప్రధానమంత్రి వీరి రాజీనామాలను రాష్ట్రపతికి ఆమోదం నిమిత్తం పంపిస్తారని అభిజ్ఞులు అభిప్రాయపడుతున్నారు.

ఆహారమంత్రి శ్రీ పాటిల్ ఈ రాత్రే బొంబాయినుంచి తిరిగివచ్చారు ప్రధానమంత్రి వారి రాజీనామాను గురించి ప్రకటించినప్పుడు ఆయన ఢిల్లీలోలేదు. బొంబాయి వెళ్లారు. బొంబాయి వెళ్లే ముందు ఆయన ప్రధాన మంత్రిని కలుసుకున్నారు. తమ రాజీనామాను ఆమోదించవలసిందని కోరారు.

ఇప్పుడు ఈ మంత్రులు మంత్రిమండలిలో తమ పదవులను వదులుకున్నా, పార్లమెంటులో సభ్యులుగానే వుంటారు. అందువల్ల తమకు ఇప్పుడు తాముపుంటున్న ఇళ్లకన్నా చిన్నఇళ్లు చూపించవలసిందిగా వారు గృహవసతుల మంత్రిని కోరారు

పోతే ఇప్పుడు ఖాళీయైన మంత్రిత్వస్థానాలు, ముఖ్యంగా ఆర్థిక, ఆహారశాఖల మంత్రిత్వాలు ఎట్లా భర్తీ చేయబడతవో, ఎవర్ని నేస్తారో అని, పెద్దఎత్తున ఊహాగానాలు జరుగుతున్నాయి. ఈ స్థానాలను భర్తీచేయడానికి ప్రధానమంత్రికి ఇంకా కొన్నిరోజులు పట్టవచ్చునని పరిశీలకులు భావిస్తున్నారు.

ఇక్కడి రాజకీయ పర్యవేక్షకులు భావిస్తున్నదాన్నిబట్టి, కేంద్రమంత్రి మండలిలో క్యాబినెట్ హోదాగల మంత్రులు 9 మందికన్నా ఎక్కువమంది వుండకపోవచ్చునని తెలుస్తున్నది శ్రీ నెహ్రూ ఈ మంత్రి మండలిలోకి కొత్తవారిని తీసుకోవడమేగాక, పాత వారిలో సన్నకారు మంత్రులను కొందరినైనా కి ఎత్తవచ్చునని గూడా తెలియవస్తున్నది.

పదవులను విరమిస్తున్న మంత్రులకు కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ గురువారంనాడు విందు ఏర్పాటుచేస్తున్నది. ఆ తర్వాత పార్టీసమావేశంగూడా జరుగుతుంది. అందులో శ్రీ నెహ్రూ ప్రభుత్వము, పదవినుంచి వైదొలగుతున్న మంత్రులను అభినందిస్తారని అనుకుంటున్నారు

జరిగిన 10 సభ్యుగా శ్రీ ఎస్. నిజలింగప్ప ఆయన శ్రీ మొరార్జీ కార్యదర్శిగా పనిచేస్తూ వచ్చారు. ఇప్పుడు ఆయనగూడా ఆహోదాదులు కోవి, ప్రజాసేవకోసం వెళ్ళిపోతున్నారు.

కళాశాలల్లో సీట్ల కేటాయింపు

బెంగుళూరు, ఆగస్టు 27 : సాంకేతిక, వృత్తివిద్యా కళాశాలల్లో సీట్లు కేటాయిస్తూ జూలై 26 న మైసూరు ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వును సవాలుచేస్తూ 230 రిట్ పిటిషన్‌లు మైసూరు హైకోర్టులో దాఖలు చేయబడినవి. హైకోర్టు ఈ పిటిషన్లన్నిటిని అనుమతించింది. (స్వ. వి)

ఎనిమిది మంది యు. పి. మంత్రుల రాజీనామా

మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి నిర్గమనం: ఒరిస్సా పరిస్థితిపై శాసనసభపార్టీ చర్చ

లక్నో, ఆగస్టు 26 : ఉత్తరప్రదేశ్‌కు చెందితే ముగ్గురు కాబినెట్‌మంత్రులు, ఒక సహాయమంత్రి, ముగ్గురు ఉపమంత్రులు, ఒక గౌరవ పార్లమెంటరీ కార్యదర్శి సమర్పించిన రాజీనామాలను రాష్ట్రగవర్నర్ శ్రీ విశ్వనాథ దాస్ నేడు ఆమోదించినట్లు యూ సాయంత్రం యిక్కడ జారీచేయబడిన ఒక అసాధారణ గజెట్ పేర్కొన్నది.

వీరు: మంత్రులు శ్రీ చరణ్‌సింగ్ (న్యాయ సాయమంత్రి), శ్రీ కమలాపతిత్రిపాఠి (ఆర్థిక మంత్రి), శ్రీ చతుర్భుజశర్మ (సహకారశాఖ మంత్రి), శ్రీ గోవిందసహాయ్ (జైళ్లశాఖ సహాయమంత్రి).

ఉపమంత్రులు: శ్రీ బల్‌దేవ్‌సింగ్‌ఆర్యా, శ్రీ హేమవతీనందన్‌బహుగుణ, శ్రీ జైరామ్ వర్మా. గౌరవ పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ ధరమ్‌దత్త వైద్య.

మంత్రివర్గంలో వ్యతిరేకుర్నానికి చెందిన యూ ఎనిమిదిమంది సభ్యులు, ముఖ్యమంత్రి శ్రీ చంద్రభాను గుప్తా లోగల విభేదాల మూలంగా ఆగస్టు 1 న ముఖ్యమంత్రికి తమ రాజీనామాలను సమర్పించివున్నారు

మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మండలాయ్ రాజీనామా

భోపాల్, ఆగస్టు 26 : మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ భగవంతరావ్‌మండలాయ్ తన మంత్రివర్గ రాజీనామాను రాష్ట్రగవర్నర్ శ్రీ హెచ్. వి. పటాస్కర్‌కు సమర్పించారు.

తనను పార్టీపనికి వినియోగిస్తూ కాంగ్రెస్ కార్యవర్గం చేసిన నిర్ణయాన్ని పురస్కరించుకొని శ్రీ మండలాయ్ రాజీనామాచేశారు.

ఇతర ఏర్పాట్లు చేసేవరకు పదవిలో ఉండవలసినదిగా గవర్నరు, ఆయనను కోరారు.

శ్రీ మండలాయ్ తరువాత విలేఖరులతో మాట్లాడుతూ తాను ప్రస్తుత పదవినుంచి వీలైనంత త్వరలో నిర్గమించ గోరుతున్నట్లు తెలియజేశారు.

కామరాజ్ పథకం కాంగ్రెస్‌ను పటిష్ఠం చేయగలదన్న దృఢవిశ్వాసాన్ని వ్యక్తంచేస్తూ, ఉత్తర అని సంస్థకు, దేశానికి మేలు చేయగలదనే ఆశిస్తున్నారు.

తిరిగి పార్టీపనిని చేపట్టి తనను అప్పగించబడిన కార్యానికి యావదచక్తితో సేవచేయాలని ఎంతో ఆసక్తితో ఎదురుచూస్తున్నానని గూడా ముఖ్యమంత్రి తెలిపారు.

పట్నాయక్ రాజీనామా: శాసనసభా కాంగ్రెస్‌పార్టీ పరిశీలన

భువనేశ్వర్, ఆగస్టు 26 : కామరాజ పథకాన్ని అనుసరించి పూర్తికాలం పార్టీపని చేయటానికి తాను ముఖ్యమంత్రి పదవినుంచి నిర్గమించటం ఘోలంగా రాష్ట్రంలో ఏర్పడగల పరిస్థితిని, సెప్టెంబర్ 1 న యిక్కడ సమావేశం కానున్న శాసనసభా కాంగ్రెస్‌పక్షం పరిశీలిస్తుందని ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ బి. పట్నాయక్ నేడిక్కడ విలేఖరులగోష్ఠిలో చెప్పారు.

పార్టీ నాయకత్వానికి పోటీ ఉంటుందని తాను భావించటం లేదని మీ తరువాత ఎవరు ముఖ్యమంత్రి అవుతారు" అన్న ప్రశ్నకు శ్రీ పట్నాయక్ సమాధానంగా చెప్పారు. కొత్త నాయకుణ్ణి శాసనసభా పక్షం ఎను కొనవలసి ఉన్నదనీ, అయితే యీ ఎన్నికను కొత్తగా ఏర్పడనున్న పార్లమెంటరీబోర్డు ఆమోదించవలసి ఉంటుందని ముఖ్యమంత్రి తెలియజేశారు.

ఏంటీ-బయోటిక్స్‌వల్ల పెరుగుదలకు ముప్పు

ఆమ్‌హెర్స్ట్, మసాచ్యుసెట్స్, ఆగస్టు 26 : పెన్సిలిన్‌తోసహా కొన్ని ఏంటీ-బయోటిక్స్‌ను ఎక్కువ మొత్తంలో విడువకుండా వాడటంవల్ల మానవుని పెరుగుదలకు ఆటంకం ఏర్పడవచ్చునని వృక్షాలు, జంతువులపై చేసిన ప్రయోగాలు ఈ అపాయాన్ని సూచించాయని జీవశాస్త్రవేత్త డా. ఎడ్విన్ సోలాక్ నేడిచట ఒక శాస్త్రజ్ఞుల సమావేశంలో హెచ్చరిక చేశారు.

కామన్వెల్తు ఆర్థిక మంత్రుల సమావేశం

సెప్టెంబరు 24, 25 తేదీలలో

లండన్, ఆగస్టు 26 : కామన్వెల్తు రాజ్యసభ ఆర్థికమంత్రులు సెప్టెంబరు 24, 25 తేదీల్లో లండన్‌లో సమావేశ మవుతారని నేడిచట ఒక ప్రకటన తెలుపుతోంది.

ఆర్థికమంత్రులు కామన్వెల్తు ఆర్థిక సలహాసంఘం సభ్యులుగా సమావేశమై ఆర్థిక, అభివృద్ధి విషయాలకు ప్రత్యేక ప్రాధాన్యత నిస్తూ ఉమ్మడి ఆర్థిక వ్యవహారాలను గురించి చర్చిస్తారని ప్రకటనద్వారా తెలుస్తున్నది.

తెంప్‌వారి దివ్య ఔషధములు

రింగ్‌వర్మ్ ఆయింట్‌మెంట్

చర్మ వ్యాధులకు...

...తామర మరియు ఇతర తల, శారీరక చర్మరోగముల వలన వచ్చు దురదను శీఘ్రముగా వుపశమింప జేయును.

ఎల్పిన్ పేన్ బామ్

తక్షణ ఉపశాంతి...

...కండరముల నొప్పులు, వాతములు, బగిసిన మెడ, పెన్నును పోగొట్టును • తలనొప్పిని నివారించును • గొంతులోని నస, జలుబు, కైత్యము, తరి జ్వరమునకు దివ్య ఔషధము.

మందునుపూయండి-గుణమును చూడండి!

కెంప్ అండ్ కంపెనీ లి., బొంబాయి - 28.

maa. KC 3142 TEL

గతుకుల రోడ్ల మీద బరువు మోతకు

ప్రీమియర్ డ్యుయెల్ సర్వీస్ లాగర్

ప్రత్యేక అంశాలు

- గతుకులమీంచి రకరకాల, లోతైన గాడులు.
- చక్రపు గట్టిగా అతికినట్టుకూర్చేవుండు, లోతైన, స్వయం శుభ్రతగల, ట్రాక్టర్ అడుగులు.
- గట్టి రోడ్ల మీద వల్లగా పాకేలుండుకు, కంటిచప్పుడే సైలెంట్ కమ్మింగ్ టిబ్బులు.
- పగలుతుంటా, మెలకవగలుంటా పొడిగా, లాగ ప్రశ్నేకంగా తడూపుచేయకగాడులు.
- తిరిగి గాడుల చేయిందుకొనవారికి అమిత అవకాశాలు.

ప్రీమియర్ టైర్స్

పుట్టత్తి చేయుటకు సహాయకులు యు.ఎస్.రబ్బర్, యు.ఎస్.ఎ.

ప్రీమియర్ టైర్స్ లి.

PT-103 TELEGU

నాగార్జునసాగర్ ప్రాజెక్టు (డాం)

టెండరు నోటీసు నెం. 5/CCI/63-64 తేది 21-8-63

ఈ క్రింది పనులు చేయుటకు సీలుచేసిన టెండర్లు సూపరింటెండింగ్ ఇంజనీరుచే జస్ట్రక్షన్ సర్కిల్ నెం. I నాగార్జునసాగర్ డాం, విజయపురి నార్త్, మిర్యాలగూడ తాలూకా, నల్గొండ జిల్లా, ఆంధ్రప్రదేశ్ వారిచే 30-9-63 సా॥ 4 గంటలవరకు నాగార్జునసాగర్ ప్రాజెక్టు, ఆంధ్రప్రదేశ్, కేంద్ర ప్రభుత్వము లేక రాష్ట్రప్రభుత్వము, లేక యే ఇతర రాష్ట్ర ప్రభుత్వపు రిజిస్టరుకాబడిన (ఎ) కాన్ట్రాక్టరులనుండి అందుకొనబడి, అదేదినము సా॥ 4-15 గంటలకు తెరువబడును.

టెండరు షెడ్యూళ్ళు, డాకుమెంట్లు కావలసినవారు సెట్టు ఒకటికి రు. 5-10 వెల్లించి 28-8-63 నుండి ఆఫీసు పనిచేయు వేళలో పొందవచ్చును. ఈ సొమ్ము యే పరిస్థితులలోను తిరిగి యివ్వబడదు.

వరుస నెం.	పని పేరు	ఎర్నెస్టుమని పూర్తిచేయు కాంట్రాక్టు డిపాజిటు మొత్తము	వలసిన కట్టు స్వ కాలము	రూపాయి
1.	నాగార్జునసాగర్ డామ్, స్పిల్ వే లంగీ, ఎడమ గట్టుమీదున్న క్రషింగ్ ప్లాంటుకు, కావలసిన యినుక సప్లయిచేయుట—బూ పోలో యినుక బండ్ల కోర్కెంచుట, రవాణా; మరియు తొట్లలోకి కుమ్మరించుట పనులు కూడా కలిసియున్నవి.	12,500	8 నెలలు	K2

నూ పరింటెండింగు

గంటల పంచాంగం

శ్రీ శోభకృన్నామ సం॥ భాద్రపద శుద్ధ నవమి

1963 సం॥ ఆగస్టు 28 బుధవారం బు॥ నవమి రా. 3-28; జ్యేష్ఠ తె. 4-25; వర్జ్యం ప. 8-5 ల 9 51 కు.

శు॥ దశమి ఆగస్టు 29 గురువారం గు॥ దశమి తె 4-52; మూల (పూర్తి); వర్జ్యం ప. 1 4 ల 2-48 కు; వర్జ్యం తె. 4-39 ల.

ఆంధ్రపత్రిక

ఒరులయి యొనరించిన
పరికరి యుపకారము. తన
పనంబునకగు దా
పొరులకు నవి సేయకునిని!
పరాయణము పరమధర్మపథములకెల్లన్.
(మహాభారతము)

శ్రీ శోభకృన్నామ సం॥ భాద్రపద శుద్ధ నవమి బుధవారం

పేదల బ్రతుకు

డాక్టర్ లోహియా పార్లమెంటులో ప్రవేశించడముతో ప్రజలకు అతిముఖ్యమైన అంశానికి సంబంధించిన చర్చకు నాంది ఏర్పడింది. ఇంతవరకు అమలుజరిపిన ప్రణాళికలవల్ల దేశంలో అధిక సంఖ్యాకులైన పేదప్రజలకు కల్గిన మేలుఏమిటి? ఈవిషయంమీద ఇంతవరకు ప్రభుత్వాన్ని నిగ్గదీసి అడిగిన వారు లేరు; దానిని ఇంత గంభీరంగా చర్చకు తెచ్చినవారు కూడా లేరు. ఆ అదృష్టమే లోహియాకు దక్కింది.

లోహియా వాదం ఇది: 'దేశంలోదాదాపు27కోట్లమంది సగటున రోజుకు మూడుఅణాలు మాత్రమే ఆర్జిస్తున్నారు; ఆ ఆర్జనమీదే జీవిస్తున్నారు. ఇది అంతా సిగ్గుపడవలసిన విషయం' అని. పార్లమెంటు సభ్యుడు, అనుభవజ్ఞుడుఐన ఆర్థిక వేత్త రాజకీయ నాయకుడు ఇట్టి అంశాన్ని పార్లమెంటుముందు వుంచినప్పుడు, ప్రభుత్వం అందులోవున్న యథార్థాన్ని గుర్తించి, తప్పును ఒప్పుకొని దిద్దుకోడానికి ప్రయత్నిస్తామని హామీఇవ్వడం మర్యాదఅయిన పద్ధతి. అట్లాకాక ఏవో అంకెలు చూపి లోహియా వాదాన్ని పూర్వపక్షం చేస్తున్నట్లు లోకానికి కన్పించి ఆత్మవంచనకు దిగడం తిదితరమైన పద్ధతి.

దేశంలో ప్రణాళికా బద్ధమైన అభివృద్ధిపట్ల ఉన్నత స్థాన సంపత్తి సమవిభాగం కానడం లేదన్న విషయం అంతా అంగీకరిస్తున్నదే. మూడవ ప్రణాళికలోని రెండవ ప్రణాళిక సమీక్షా భాగంలో ఈ విషయం బాగా విశదీకృతమై కూడా వున్నది. దీన్ని అనుసరించే ప్రధాని నెహ్రూ ప్రొఫెసర్ మహాలనోబిస్ అధ్యక్షతను ఒక సంఘం వేశారు; ఆ సంఘం నివేదిక ఇంకా తయారైనట్లు కన్పించడం లేదు. అందువల్లనే డా॥ లోహియా వాదానికి జబాబు చెప్పడానికి ప్రణాళికా శాఖ మంత్రి శ్రీ నందా జాతీయ వ్యయ పరిశీలన నివేదికల మీద ఆధారపడవలసి వచ్చింది. అంతేకాని జాతీయ ఆదాయం ఎట్లా వున్నది, ఎవరెవరు ఏవిధంగా ఎంతెంత అనుభవిస్తున్నది దేశంలో పేద ప్రజలకానికి జాతీయ ఆదాయాభివృద్ధివల్ల కలుగుతున్న లాభం ఏమిటి మొదలైన విషయాలను ఆయన వివరించలేకపోయినారు.

తక్కడ వివరించేందుకు శ్రీ నందాకు తగిన ఉపపత్తులు లేవని చెప్పడానికి ఒక విషయం (ముఖ్యమైన దాన్ని) ఉదహరించడం వల్ల స్పష్టంగా విశదిమౌతుంది డా॥ లోహియా తమ ఆరోపణలో ప్రజల ఆర్జన విషయమే మాట్లాడారు; అందులోను అట్టడుగు వర్గం ప్రజ నేలీసుకుని వారిఆదాయంపై తమ వాదార్థాన్ని నిర్మించుకున్నారు శ్రీ నందా ఆ ఆర్జనను ఆధారం చేసుకొని లోహియా వాదాన్ని పూర్వపక్షం చెయ్యలేకపోయారు. వ్యయాన్ని తీసుకొని జబాబు చెప్పడానికి ప్రయత్నించారు. ఆర్జనకు, వ్యయానికి హిమాలయానికి సముద్రానికి వున్నంత తేడా వుంటుంది. ఒక మనిషి రోజుకు 3 అణాలే ఆర్జిస్తూ 12 అణాలు ఖర్చుపెట్టవచ్చు, లేదా 4 అణాలు, 5 అణాలు, 6 అణాలు, ఇట్లా 12 అణాలదాకా ఖర్చుపెట్టవచ్చు. ఇందులో మూడణాలు అతనిఆర్జన తక్కినది అప్పు అయి వుండవచ్చు. ఇప్పుడు శ్రీ నందా సగటున ఆయావర్గాలలోని ప్రజలు దినసరి ఇంత ఇంత ఖర్చు పెడుతున్నారని చెపుతున్నప్పుడు, వారు రోజువారీగా పెడుతున్న ఖర్చుఎంతో మాత్రమే తెలుస్తున్నదిగాని వారు ఎంత ఆర్జిస్తున్నారో తెలియడంలేదు. వారిలో చాలామంది లోహియా చెప్పినట్లు రోజుకు మూడణాల చొప్పునే ఆర్జనచేస్తున్నవారై వుండవచ్చు. ఎందుచేతనంటే ప్రణాళికా సంఘంతో అత్యంత సన్నిహిత సంబంధంవున్న ప్రొఫెసర్ మహాలనోబిస్ కూడా దేశంలో ప్రజలకు సగటు ఆదాయం రోజుకు 8 అణాలకుమించి లేదని లెక్కవేసి చూపించారు.

ఇక్కడ మరొక విషయం కూడా ఆలోచించవలసి వుంది. శ్రీ నందా చెప్పిన లెక్కల ప్రకారం ఆలోచించి చూచినా, ఆయన పేర్కొన్న గరిష్ఠ వ్యయం (దినసరి)తో జనం సుఖంగా జీవించడం సాధ్యమా? ఆ వెచ్చించే డబ్బు వారి నిత్యావసరాలకైనా సరిపోతుందా? రోజుకు 12 అణాలు ఒకమనిషి భుక్తికైనా సరిపోతుందా? శ్రీ నందా ఇచ్చిన లెక్కల్లో ఇంతకన్నా తక్కువ మొత్తపు దినసరి వ్యయాలు కూడా వున్నాయి. ఈ లెక్కలతో లోహియా వాదాన్ని పూర్వపక్షం చేయడం సాధ్యమా? ఈ విషయాన్ని శ్రీ నందా వ్యక్తిగతంగాగాని, ఆయన మంత్రిగా వున్న ప్రభుత్వం సమష్టిగాగాని ఆలోచించినట్లు కన్పించడం లేదు. పైగా డాక్టరు లోహియా పేర్కొన్నట్లు ప్రధాని చెప్పిన అంశాలకు, ఇప్పుడు శ్రీ నందా చెప్పిన అంశాలకు పొంతన కుదరడంలేదు. అందువల్లకూడా ప్రభుత్వం ప్రణాళికాబద్ధమైన అభివృద్ధిద్వారా ప్రజకు ఏమిచేసిందో ఒకపారి ఆత్మపరిశీలన చేసుకోవడం మంచిది.

చెఱకు సెస్సువల్ల రు 11 కోట్ల రాబడి

న్యూఢిల్లీ, ఆగస్టు 26: 1962-63 లో వివిధ రాష్ట్రాలలో వసూలుచేసిన చెఱకు సెస్సు, దిగుమతిపన్ను మొత్తం సుమారు 11.09 కోట్లు. చెఱకు అభివృద్ధికి ఖర్చుపెట్టిన మొత్తం రు. 2.54 కోట్లు. పౌర శాఖ మంత్రి శ్రీ వి. ఎం. థామస్ నేడు రాజ్యసభలో ఈ వివరాలు వెల్లడిచేశారు.

సెస్సు వసూళ్లలో చాలతక్కువమొత్తాన్ని మాత్రమే చెఱకు అభివృద్ధికి ఖర్చుపెడుతున్నారని అందుకు కారణమేమిటని సభ్యులు ప్రశ్నించారు.

చెఱకు సెస్సువసూళ్ళు మొత్తం యాభైశాతం చెఱకు అభివృద్ధికి ఉపయోగించవలసిందిగా కేంద్రప్రభుత్వం రాష్ట్రప్రభుత్వాలకు లేఖలు వ్రాసిందని శ్రీ థామస్ తెల్పారు.

భారత్‌ను సందర్శిస్తున్న నేపాల్ రాజదంపతులు

మృదుభాషి, శాంతస్వభావులైన నేపాల్ రాజు శ్రీ మహేంద్రకు, రమణీయ వతియైన నేపాల్ రాణి శ్రీమతి రత్నకు భారత్ హృదయపూర్వకమైన స్వాగతమిస్తున్నది. వారు లౌకికంగాను, సాంస్కృతికంగాను సమసంబన్ధమైన, అతి ప్రాచీనమైన నేపాల్ రాజ్యములో భారత్‌కుగల సర్వసాధారణమైన సంబంధాలకు ఈ స్వాగతము చిహ్నప్రాయము. పౌర రాజవంశములో నాముడైన రాజ మహేంద్ర 34 వ వీరు, తండ్రి శ్రీ త్రిభువన్ మరణానంతరం సింహాసన మధిష్ఠించారు.

ప్రగాఢమయిన రాజకీయ విశ్వాస సమ్మేళనాలు, కుశాగ్రబుద్ధిగల నాయకుడవటముచేత రాజ మహేంద్ర సరిపాలకుడుగా తమ పోరాటత్వరలోనే పదిలపరచుకున్నారు. విధ్వంసకర శక్తులు జరిపిన అణచివేసే చర్యలు రాజ మహేంద్రకు యువరాజుగా వున్నప్పుడుతెలియని రాణా క్రోధాన్ని ఎదిరించిన పోరాటంలో మహేంద్రతండ్రి నాయకత్వము వహించారు. ఇందులో రాజమహేంద్రకూడా భాగస్వామియే.

సింహాసన మధిష్ఠించిన 10 నిండ్లలోనే రాజమహేంద్ర నేపాల్‌లో చెప్పుకోతగిన అభివృద్ధిని, ప్రజాసామ్యంలో ప్రజావిశ్వాసాన్ని సాధించారు. ఇదంతకు తామెన్నడుగాంచని మంచి భవిష్యత్తు తమకున్నదనే ఆశాభావాన్ని నేపాల్ ప్రజలలో కలిగించారు రాజమహేంద్ర విజయము ద్వైపవశాత్తుగా సంభవించినదేమీ కాదు. ప్రజలే తానని రాజమహేంద్ర భావించడమువల్ల ఈ విజయము ఆయనకు ఉత్పన్నమైనది. చాలా విధాలుగా ఆయన అంతర్గతమైన వక్తి. ప్రజల విముక్తే తమధ్యేయమన్నది ఆయనను రాజుగా చేసింది.

రాజ మహేంద్ర ప్రజాస్వామ్యవాది, తమ జాతీయకాంక్షల ప్రతిబింబము, జాతీయ సమైక్యతాచిహ్నమన్న నంగతి నేపాల్ ప్రజలకు తెలుసు.

రాజ మహేంద్ర తమ కార్యాలయంలో ప్రతిరోజు మధ్యాహ్నము రెండుగంటలవరకు కూర్చొని పనిచేస్తారు. ఇలా ఆయన వారంలో ఆరురోజులు పనిచేస్తారు. తెల్పుకోలుతనము లేకుండా, నిరాడంబరంగా వుంటారు. తమ బాధ్యతలను బాగా ఎరిగి వ్యవహరిస్తారు. ఒక్కొక్కరోజు అర్ధరాత్రి దాటేవరకు శ్రీ మహేంద్ర తమకార్యాలయంలోవుంటారు. పనిని రేపటికి వాయిదా వేయకూడదనే పట్టుదలతోనే ఆయన అంత్యపొద్దు పోయేవరకు పనిచేస్తారు.

ఒడుదుడుకులుకలిగే మనస్తత్వం కలవారు. పరిలనస్వభావులు వివాదాలనీ బహుశ్రద్ధగా తెలుసుకునే స్వభావం లవారు చర్చ సందర్భంలో ఎవరివారు చెప్పేది ఓర్పుగావినుటూ మనసులో ముందు వెనకలు దాలాచేసుకొని మాట్లాడతారు పదునైన తార్కికుడు. ఆస్వేచ్ఛాకాముకుల ప్రజాస్వామ్యానికి దేశసీమయే ప్రధానపునాది, బలయోను అన్న భావాన్ని సదా నజీవంగా వుంచాలి; ఇది లప్పనికి అని రాజ మహేంద్ర చెపారు వారు వారికి నేపాల్‌లో ప్రజాస్వామ్యానికి గట్టి పునాదిని రాజ మహేంద్ర ఏర్పరచారని చెప్పవచ్చు.

విషయా శాంతి ఆయనకు వేళ్లమీద వుంటాయి. అంతటి మేధావి. ఆయన పుస్తకపఠనము మేరకు ఆయనకు చాలయిష్టము. ఉయిరు పోకకుగాక విషయం తెలుసుకుందామనే తృష్ణలో చదువుతారు నేపాలీ భాషేగాక, ఆయనకు హిందీ, ఉరుదు, సంస్కృతము, ఇంగ్లీషు భాషలు ప్రతిపత్తములు. కళామోజు కవితో ఆయన పద్యాలుకూడా వ్రాస్తారు. నిరాడంబరమైన ధైర్యంతో మానవోద్వేగాలు ఆయన కవిత్వంలో కానవస్తాయి. తరచూ ప్రకృతిని వర్ణిస్తూవుంటారు.

రాజ మహేంద్ర సాహిత్య, కళల పోషకులు. సంగీతమంటేకూడా ఆయనకు చాలా ఆసక్తి నేపాల్ జానపద సంగీత పోషకులలో ప్రథముడు. శాస్త్రీయ సంగీత మంటేకూడా, భారతీయ, పాశ్చాత్య సంగీతమంటే ఆయన చెవికోసుకుంటారు. ఒకసారి కాట్మాండూలో జరిగిన సంగీత కచేరీలో పండిట్ ఓంకారనాథ్ ఠాకూర్ సంగీతము వింటూ రాజమహేంద్ర 3 గంటలపేపు మైమరచి కూచున్నారు. సంగీతకుడు ఆలపిస్తే చెందడుకాని రాజు ఆలపిస్తే చెందలేదు.

రాజుకున్నంత ప్రజాదరణ రాణికూడా వున్నది, తమరాణి నెమ్మదస్తులాలు, గొప్ప వారసి, దయాళువని నేపాల్ ప్రజలు శ్లాఘిస్తారు. రాజకీయ బాధ్యతల నిర్వహణలో రాజు రాణి రత్నపెన్నిధివంటి వారని ఋజువు పరచుకున్నారు.

నేపాల్ రాజదంపతులు నేపాల్ ప్రజావిశ్వాస గౌరవాలను మూటగొన్నారు. పిరివలె ప్రజల విశ్వాస గౌరవాలను మూటగొన్నవారలు చరిత్రలో బహు కొద్దిమందిమాత్రమే కానవస్తారు.

భారత్‌కు బ్రిటన్ నుంచి మరో 13 కోట్ల ఋణం

ఒప్పందంపై సంతకాలు: 2వ ఏళ్ళలో చెల్లించాలి

న్యూఢిల్లీ, ఆగస్టు 26: బ్రిటన్ భారత్‌కు 1 కోటి స్టెర్లింగులు (రు 13.33 కోట్లు) ఋణసహాయం ఇచ్చే ఒప్పందంపై నేడిచట సంతకాలు జరిగాయి. ఈ డబ్బుతో భారత్ బ్రిటన్‌వద్దనుండి ఉత్పత్తి చేయబడిన ఆసేరకాల వస్తువులను కొంటుంది.

భారత ఋణదాతలసంస్థ ఇటీవలి సమావేశాల్లో బ్రిటిష్ ప్రభుత్వం 1963-64 సంవత్సరానికి 3 కోట్ల స్టెర్లింగులు (రు 40 కోట్లు) సహాయంచేస్తానని చెప్పింది. ప్రస్తుత ఋణం అందులోని భాగం.

ఈ ఋణాన్ని 25 ఏళ్ళ వ్యవధిలో తిరిగి చెల్లించవచ్చును. అయితే ఏడవ సంవత్సరం దాటేంతవరకు అసలును చెల్లించటం ప్రారంభించక్కరలేదు.

ఇరదేశాలలోని ప్రత్యేక పరిస్థితుల దృష్ట్యా ఈ ఋణాన్ని మొదటి ఏడు సంవత్సరాలకు రావలసిన వడ్డీని రద్దుచేసారు.

వచ్చిదంపై ఆర్థికమంత్రిశాఖ కార్యదర్శి శ్రీ ఎల్. కె. ఝా, బ్రిటిష్ తాత్కాలిక హైకమీషనర్ శ్రీ ఆర్. హెచ్ బెల్చర్ సంతకాలుచేశారు.

యన్.సి.సి. కమాండర్ల సమావేశం

గవర్నరుచే సమీక్ష

పరిస్థితుల వివరణ

హైదరాబాద్, ఆగస్టు 26: ఇవాళ ఉదయం జూబ్లీహిల్స్ యన్.సి.సి. యూనిట్ కమాండర్ల సమావేశాన్ని పారంభించి ఆంధ్రప్రదేశ్ గవర్నరు శ్రీ నగేశ్ అల్వాల్ ప్రధానమైన కర్తవ్యములకు ఎన్నికైన దుకు ఉద్యోగులకు అభినందించారు

సైనికులే దేశంలో గౌరవము, మన్ననా పొందుతున్నారు. ఈ పని బాధ్యత లభించడము అదృష్టమని, ఈ విధిని పాపభీతితో, జాగ్రత్తగా నిర్వహించాలని గవర్నరు సూచించారు.

గవర్నరు, ఉద్యోగులకు సరిహద్దుల్లో పరిస్థితుల గురించి వివరించి, వారికు మిచేయు సాధ మేరా నిర్దేశము చేశారు. ఇటీవలి పరీక్షా మయమని, దేశరక్షణ, కృషిలో దేశభక్తి పురస్కారముగా బలపరచాలని ఉద్బోధించారు.

ప్రారంభంలో ఎయిర్ కమోడోర్ సి. సత్యనారాయణ ప్రతినిధులకు స్వాగతము చెప్పారు. ప్రతి యువకుడు ఒక 'జాతీయ సైనికుడు' గావాలని అన్నారు సమావేశము 28 వరకు జరుగుతుంది.

రాజస్థాన్ మంత్రి వర్గంపై అవిశ్వాసం

శాసన సభలో చర్చ ప్రారంభం

జైపూర్, ఆగస్టు 26: రాజస్థాన్ శాసనసభలో నేడు కమ్యూనిస్టేతర ప్రతిపక్షాలు రాష్ట్ర మంత్రివర్గం రాజీనామా చెయ్యాలనీ, కొత్తగా ఎన్నికలు జరిపించాలనీ కోరాయి.

ప్రతిపక్షనాయకుడు శ్రీ ఛమన్ సింగ్, కమ్యూనిస్టేతర ప్రతిపక్షాలు ప్రతిపాదించిన ఐదు విశ్వాసరాహిత్య తీర్మానాలపై మొదటి రోజున చర్చను ప్రారంభిస్తూ, అన్నవస్త్రాలు, వసతి సదుపాయాలువంటి ప్రాథమిక సమస్యలనుకూడ ప్రభుత్వం పరిష్కరించలేకపోయిందన్నారు.

ప్రభుత్వం ధర తరలను నిలకడగా ఉంచలేకపోయిందనీ, పన్ను భారం దుర్భరంగా ఉన్నదనీకూడా ఆయన చెప్పారు.

ఆగస్టు 19 వ తేదీన సభాపతి ఆమోదించిన ఐదు విశ్వాస రాహిత్య తీర్మానాలో 4 తీర్మానాలు మంత్రివర్గంపై అవిశ్వాసం వ్యక్తం చేశాయి. ఐదవ తీర్మానం ధరవరల పెరుగుదలను, అవినీతిని, పరిపాలనలో అసమర్థతను, అధిక పన్నులను కారణాలుగా పేర్కొని వెల్లడించింది.

అస్సాం శాసనసభలో గందరగోళం

షిల్లాంగ్, ఆగస్టు 26: చలిపో మంత్రి వర్గంపై అవిశ్వాసం ప్రకటిస్తూ ఇండిపెండెంట్ సభ్యుడు తారాపద భట్టాచార్జీ ప్రతిపాదించిన తీర్మానంమీద నేటికి మూడు రోజులుగా జరుగుతున్న చర్చ సందర్భంలో ఈ వేళ శాసనసభలో పెద్ద పెట్టున గందరగోళం సంభవించింది.

సభలోకి చొచ్చుకుపోతున్న ప్రత్యర్థి పక్షాలసభ్యులను తోసివేసి తెచ్చేందుకు సభాపతి శ్రీ మొహీంద్ర మోహన్ చౌధురీ అరడజను సార్లుకుపైగా శాంతిభద్రతలు చక్కదిద్దవలసి వచ్చింది.

సాయంత్రం 7-30 గంటల వరకూ కొనసాగినా చర్చ సమాప్తం కాలేదు.

రాష్ట్రపరిశ్రమల మంత్రి శ్రీ కె. పి. త్రిపాఠీ శనివారంనాడు ప్రారంభించిన తమ ఉపన్యాసాన్ని నేడుకొనసాగిస్తూ, ప్రతిపక్షాలు చేసిన కొన్నిఆరోపణలకు సమాధానం చెప్పారు.

ముఖ్యమంత్రి శ్రీ బిమలప్రసాద్ చాలీహా, తమ ప్రభుత్వంమీద వచ్చిన ఆరోపణలకు లేదు సమాధానం ఇవ్వటంతో చర్చ సమాప్తం అవుతుంది.

ఆచార్య కృపలానీపట్ల కొందరు కాంగ్రెస్ సభ్యుల అసభ్యప్రవర్తన

ప్రధాని నెహ్రూ విచారం

న్యూఢిల్లీ, ఆగస్టు 26: విశ్వాసరాహిత్య తీర్మానంపై యీ 22 న లోక్‌సభ చర్చ జరుగుతున్న సమయంలో పార్లమెంటు మధ్యహాలులో ఆచార్య కృపలానీకి, కొందరు కాంగ్రెస్ సభ్యులకు మధ్య తీవ్రవాగ్వివాదం జరిగినప్పటి సంఘటనకు ప్రధాని మంత్రి శ్రీ నెహ్రూ విచారం వెలిబుచ్చినట్లు తెలుస్తున్నది.

సమాచార శాఖమంత్రి శ్రీ ప్రకాశ్ వీర్ శాస్త్రి లోక్ ఉదయంపై ప్రధానికి ఫిర్యాదు చేస్తూ ఒకరేక్ వ్రాశారు కొందరు కాంగ్రెస్ సభ్యులు ఆచార్య కృపలానీని పరిధులు దాటి వడ్డతిలో మాడలేదనీ, వారుచూపిన వైఖరి పక్షపాతంగా ఆర్థికపరమనీ ఎంతో ఆవేశంతో ఒక ఢిల్లీ ఆరోజు సభలో కూర్చొని ఉండే చందుకు సమాధానం చెప్పవలసిన వారైనారనీ శ్రీ శాస్త్రి తమ లేఖలో వివరించారు.

శ్రీ ప్రకాశ్‌వీర్ శాస్త్రికి శ్రీ నెహ్రూ జవాబువ్రాస్తూ, ఈ విషయమై తాను కొంతవరకు దర్యాప్తు చేశానని, ఆచార్య కృపలానీపట్ల కొంత 'దుష్ప్రవర్తన' జరగకుండా ఇతర సభ్యుల సభ్యులతో లేఖపరిపాలిస్తేగా నాకు ఒకవేళ శ్రీ కృపలానీ ఆరోపణలు పూర్తిగా సిన్హా దృష్టికి తీసుకొని వెళ్లటం జరిగిందన్నారు.

వైద్య పరీక్షకోసం వెల్లింగ్టన్ చికిత్సా కేంద్రంలో ప్రవేశించిన ఆచార్య కృపలానీ మామూలు స్థితిలో ఉన్నట్లు తెలుస్తున్నది.

హిమాలయ రాజ్యాల సమాఖ్య

జనరల్ కె. యం. కరియప్ప సూచన

హైదరాబాద్, ఆగస్టు 26 భారత సైన్య మాజీ సేనాపతి జనరల్ కె. యం. కరియప్ప నేడు హిమాలయన్ రాజ్యాలు—ఇండియా పాకిస్తాన్, బర్మా, నేపాల్, సిక్కిం, భూటాన్ సిక్కిం, అఫ్ఘనిస్తాన్‌లు సాంస్కృతికంగా, ఆర్థికంగా సమాఖ్యగా ఏర్పడితే బాగుంటుందని సూచించారు.

పాకిస్తాన్ చైనాకు సన్నిహితము అయితే అది చాల దుర్భిద్యకరమౌతుందనీ జనరల్ అన్నారు. చైనావారి ఎత్తులకు పాకిస్తాన్ కూడబడరాదు తాము అశిస్తున్నట్లు చెప్పారు.

"దేశాలు సమాఖ్యలుగా ఏర్పడటము మంచిది. అయితే ఈ సమాఖ్య ఆర్థిక, వాణిజ్య, సాంస్కృతిక వ్యవహారాలకు పరిమితమై వుండాలి" అని శ్రీ కరియప్ప అన్నారు.

కశ్మీరు సమస్యలు అరబ్ సమాఖ్యలు గూర్చి మాట్లాడుతూ, అలాంటి సమాఖ్యలు, సహకారాలవల్ల దేశాలమధ్య సద్భావము వృద్ధి అవుతుందని మాజీ సేనాపతి చెప్పారు.

కాశ్మీర్ సమస్య పరిష్కారమునకు జరిగిన కృషి విఫలమయినదు విచారకరమనీ, విభేదాల పరిష్కారమునకు శాంతియుత సంప్రదింపుల పునరుద్ధరణకు యత్నించడము అవసరమని అయన అన్నారు. ఈ ఉపఖండము భద్రత రెండుదేశాల సమిష్టి బలముమీద ఆధారపడి వుందని చైనా బెడదను పరిహరించడానికి భారత్, పాకిస్తాన్‌లు కలవడము అవసరమని జనరల్ కరియప్ప చెప్పారు.

"కేవలం యన్. సి. సి. శిక్షణ చాలదు, దాని సైన్య లో చేరటానికి అర్హతగాకూడదు. యన్.సి.సి. లో ప్రతిభ చూపినవారికి, సైన్యములో చేరదలంచినవారికి ప్రత్యేకంగా శిక్షణ ఇవ్వాలి" అని చెప్పారు.

యన్ సి సి బాలికలదళాలను మార్చాలని వారికి ప్రథమచికిత్స, సిగ్నలింగ్, డ్రయింగ్‌లలో శిక్షణ ఇవ్వడము మంచిదని శ్రీ కరియప్ప సూచించారు.

కమ్యూనిస్టు దేశాల ఉమ్మడి విపణి

ఏదేశాని కాదేశం ఎక్కువ లాభం పొందాలనే ఆశవలన పశ్చిమ ఐరోపాదేశాలలో ఉమ్మడి విపణికై చేసిన ప్రయత్నాలు పూర్తిగా ఫలించలేదు. అదేవిధంగా ఇప్పుడు తూర్పు ఐరోపా కమ్యూనిస్టు దేశాలు ఉమ్మడి విపణికై చేస్తున్న ప్రయత్నాలలో కూడ సమస్యలు, అడ్డంకులు ఏర్పడుతున్నవి. పశ్చిమ ఐరోపాలో ఫ్రాన్సు అధ్యక్షుడు డిగాల్ అడ్డు తగిలాడు; తూర్పు ఐరోపాలో ఇప్పుడు చైనా పురిగొల్పడం మూలాన రుమేనియా అడ్డు తగులుతున్నది. ప్రస్తుతం మట్టుకు ఎవరికీ వారే యమునా తీరే అన్నట్లున్నది.

ఐనప్పటికీ కమ్యూనిస్టు బృందంలో వ్యాపార విషయాలలో జరుగుతున్న పునరుజ్జీవన కార్యాలను నిర్లక్ష్యం చెయ్యడం భావ్యం కాదు. కమ్యూనిస్టు దేశాలు కన్నిటికిని ఏక ఆర్థిక వ్యవస్థను ఏర్పాటు చెయ్యడమే ప్రస్తుతం జరుగుతున్న కార్య కలాపం లక్ష్యం. ఈ సందర్భంలో శ్రీ కృశ్చేవ్ అన్న మాటలు ఇవి:

"ఒక దేశానికి మరొక దేశానికి ఉంటున్న పురాతనపు ఎల్లలు క్రమంగా నశించిపోవనీ, జాతి విభజనను సూచించే యెల్లలు మాత్రం కొన్నాళ్లు ఉండవచ్చును. ఇవి కూడ కొన్నాళ్ల తర్వాత నామకః మాత్రమే ఉంటవి. ఈ ఎల్లల దగ్గర రక్షక సిబ్బందిగాని, కస్టమ్స్ సిబ్బందిగాని ఉండరు. మన దేశాల మధ్యవున్న ఆర్థిక ఎల్లలు ఒక దాని తర్వాత ఒకటి నశిస్తవి." ఈ మాటలు ఫ్రెడరిక్ ఏంగిల్స్ అను గ్రంథకర్త "కమ్యూనిస్టు విదేశ వ్యాపార విధానం" అను పేర తాను వ్రాసిన గ్రంథంలో ఉదహరించారు.

ఈ లక్ష్యాన్ని సాధించడానికి కమ్యూనిస్టు నాయకులు పడుతున్న ఇబ్బందులు పశ్చిమ ఐరోపాలో ఉమ్మడి విపణి స్థాపించడానికి పడ్డ కష్టాలకన్న చాలా రెట్లు ఎక్కువ అనే చెప్పాలి.

రెండిటికి తేడా

పశ్చిమ ఐరోపా దేశాలలో ఉమ్మడి విపణి ఉద్దేశం ఎక్కువ రాబడి గల ప్రదేశాలలోను, అంతర్జాతీయ వ్యాపారం అలవాటు పడిన ప్రదేశాలలోను ప్రారంభించబడినది. పూర్వాన్నంచీ వ్యాపారాభివృద్ధి ఎక్కువగా ఉన్న ప్రదేశాలలో ఉమ్మడి విపణిని స్థాపించినా స్థాపించకపోయినా ఇంచుమించు ఒకటే గనుక ఉమ్మడి విపణిని నిరోధించిన దేశాలు పశ్చిమరాజ్యాలలో ఎక్కువ లేకపోయినవి.

తూర్పు ఐరోపా రాజ్యాలు అలాగు కాదు. స్టాలిన్ రోజులనుండి కూడ రష్యా తనకు కావలసిన వస్తువులన్నీ తాను తయారు చేసికొనడం, ఏ వస్తువుకీ ఇతర దేశాలమీద ఆధారపడకుండా ఉండటం, తన దేశీయ విధానంగా పెట్టుకొన్నది. రెండవ ప్రపంచ యుద్ధానంతరం రష్యా ఉపగ్రహదేశాలు కూడ ఆ పరవడినే తమ తమ దేశాలను ఆర్థికంగా పెంపొందించుకొంటూ వచ్చినవి.

ఒక్కొక్క దేశంలోను, ఉక్కు సామగ్రులు, తదితర వస్తువులు, ఎవరి దేశానికి కావలసినంత మట్టుకు వారు చేసి కొనడం ప్రారంభించారు. అన్ని వస్తువులను, ఎవరి దేశంలో వారు ఉత్పత్తి చేసికొనడం అలవాటు చేసికొన్నారు. ఈ విధానంవలన ప్రతి దేశంలోను వాళ్లవాళ్లకు కావలసిన వస్తు సముదాయాన్ని చేసికొనగలిగినప్పటికీ ముడి పదార్థాలు దొరకడంలో లేదాలను బట్టి ఒకే వస్తువునకు ఈ దేశాలలో వేరు వేరు ధరలు ఏర్పడి పోయినవి. కొన్ని కొన్ని వస్తువులకు అర్థం లేనంత ఎక్కువ ధరలు పెరిగిపోయినవి. పై దేశాలనుండి కొనుక్కొంటే వచ్చే దానికన్నా స్వదేశంలో చేసికొన్న వస్తువుల ధరలు ఎక్కువ అయినవి.

ఈ విధంగా తూర్పు ఐరోపాలో పారిశ్రామిక రంగంలో కారణయుక్తమైన కార్మిక వ్యవస్థగాని, అంతర్జాతీయ వ్యాపారంవలన ఏర్పడే లాభాలుగాని ఏ మాత్రం కలుగలేదు. అంతేకాదు. మార్క్స్ వ్రాసిన కమ్యూనిస్టు సూత్రాలలో అంతర్జాతీయ వ్యాపారం వలని లాభాలు ఏమాత్రము గమనించినట్టు కనపడదు. ఈ స్థితి మూలాన ఏ దేశం ఏ వస్తువులు ఉత్పత్తిచేస్తే లాభదాయకంగా ఉంటుందన్న విషయం వాళ్లు ఆలోచించుకొనలేని దురవస్థలో ఉన్నారు.

కమ్యూనిస్టు సిద్ధాంతాలనుబట్టి అంతర్జాతీయ వ్యాపారం జరిపే ఉమ్మడి విపణి కూడనిది కాబట్టి తూర్పు ఐరోపా దేశాలు ఉమ్మడి విపణిని స్థాపించాలంటే కొంత వరకు కమ్యూనిస్టు సిద్ధాంతాలను వదులుకోవలసి వస్తున్నది.

అయినప్పటికీ వాణిజ్య పద్ధతిలో కొన్ని మార్పులు ఈవరకే చేయబడి ఉన్నవి. Council of Mutual Economic Assistance అనుసంస్థను 1949 లోని స్థాపించారు. ఈ సంస్థలో అల్బేనియా, బల్గేరియా, చెకోస్లావేకియా, తూర్పుజర్మనీ, హంగరీ, పోలండ్, రుమేనియా దేశాలు సోవియట్ యూనియన్‌తో సహకరిస్తున్నవి.

ఈ ఏర్పాటు ప్రకారం ఈ దేశాలు తమకు కావలసిన ముడి పదార్థాలు 15 సంవత్సరాల పథకాలు వేసికొని ఒక దేశంతో మరొకటి సహకరించి ఒకరికొకరు సహాయం చేసికొనవలెనని నిశ్చయించుకొన్నారు. ఉదాహరణకు, రష్యాలోను, రుమేనియాలోను కృత్రిమపు నూనెలు తయారు చేసే యంత్రాలు బోలెడున్నవి గనుక తూర్పు జర్మనీలోను చెకోస్లావేకియాలోను వీటిని తయారు చెయ్యడం తగ్గించాలని ప్రతిపాదించారు.

ఇలాగు ఒక్కొక్క దేశంలోను ఒక్కొక్క వస్తువును ఉత్పత్తి చెయ్యడంలో ప్రత్యేక కృషి చేస్తే ఖరీదులు తగ్గడమే కాకుండా చేసిన వస్తువులో కూడ నేర్పు ఏర్పడుతుందని భావించారు.

ఈ విధానం ప్రకారం హంగరీలో రైళ్లు, కార్లు, చెయ్యడం మాని, గోధుమ ఉత్పత్తి సాధనాలు తయారు చెయ్యాలనీ, బల్గేరియాలో లారీలు చెయ్యడం మాని మెషీన్ పనిముట్లు చెయ్యాలనీ, రుమేనియాలో కొన్ని రకాలైన ఇంజనీరింగ్ సామానులు చెయ్యడం మాని గనులకువకరించే సామగ్రి తయారుచెయ్యాలనీ ప్రతిపాదించారు.

చెప్పినంత సులభంకాదు

ప్రతిపాదన చేసినంత సులభంగా కార్య నిర్వహణ మాత్రం జరుగలేదు. ఎందుకంటే ఒక వస్తువును పారిశ్రామికంగా తయారు చేస్తే, దానికి అమ్ముడు పోవడానికి తగిన విపణి ఉంటేతప్ప ఆ పరిశ్రమ విజయవంతంగా సాగదు. కమ్యూనిస్టు దేశాలలో కమ్యూనిస్టు సిద్ధాంతాలు మూలాన తయారు చేయబడిన వస్తువులకు సరియైన విపణి లేదు. సరియైన లాభాలు లేకపోతే కార్మికులచేత సరియైనపని చేయించడం సాధ్యం కాదు. ఈ కారణంచేత వాళ్లు చేసిన వస్తువులు ఉత్తమ శ్రేణిని అందుకొనజాలవు.

ఇటువంటి కష్టాల మూలాన కమ్యూనిస్టుదేశాలలో పారిశ్రామికోత్పత్తి దెబ్బతింటున్నది. ప్రస్తుతం రుమేనియాలో పారిశ్రామికులకు, కార్మికులకు మధ్య వస్తున్న కలతలకు ఇవే ప్రధాన కారణాలు. పెట్టుబడులు విషయంలోను, కార్మికులను నియమించే విషయంలోను కూడ ఆనాటి కానాడు ఒక దేశానికి ఇంకొక దేశానికీ భేదాభిప్రాయాలు పెరుగక తప్పదు. అట్టి స్థితి ఉమ్మడి విపణికి భంగకరం.

సిద్ధాంతమా సమర్థతా?

వచ్చిన చిక్కంతా కమ్య

చేనేత పరిశ్రమకు అధిక సహాయం

ఈ ఏడాది కేటాయింపును రు 140 లక్షలకు పెంచాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి

విజయవాడ, ఆగస్టు 26: రాష్ట్రంలో చేనేత పరిశ్రమాభివృద్ధికి 1963-64 సంవత్సరానికి ప్రణాళికలో చేసిన కేటాయింపును రు 45 లక్షలనుండి కనీసము రు 140 లక్షలకు పెంచవలసిందిగా రాష్ట్ర చేనేత పరిశ్రమ, చేనేత పనివారల సంఘం ప్రతినిధులు నిన్న ఇక్కడి ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిని కోరారు.

చేనేతపరిశ్రమ ప్రతినిధులు ముఖ్యమంత్రిని ప్రభుత్వ అతిథిగా హాంగ్ కలుసుకున్నారు.

ప్రాథమిక చేనేతసంఘాలలో మిగిలిపోయిన నిల్వలను కొనుగోలుచేసి, చేనేతవారికి పని కలిగించేందుకు వీలుగా ఆంధ్రా హ్యాండ్‌లూమ్ వీవర్స్ కో-ఆపరేటివ్ సొసైటీకి రు 15 లక్షలు స్వల్పకాలిక ఋణం మంజూరుచేయించవలసిందిగా కూడా ముఖ్యమంత్రికి చేనేత పరిశ్రమ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో చేనేతపరిశ్రమాభివృద్ధికి మూడవ పంచవర్ష ప్రణాళికలో కేటాయించిన మొత్తం రు 540 లక్షలుకాగా, రాష్ట్రప్రభుత్వము మొదటి సంవత్సరము రు 69.16 లక్షలు, రెండవ సంవత్సరము రు 55.38 లక్షలు మాత్రమే ఖర్చుచేసిందనీ, మూడవ సంవత్సరం ఈ పరిశ్రమాభివృద్ధికి రు 45 లక్షలే కేటాయించినదనీ, గనుక పంచవర్ష ప్రణాళికలోని మొదటి మూడు సంవత్సరాలకు ఇందుకుగాను వినియోగించిన మొత్తము రు 169.54 లక్షలు మాత్రమేనని, ఇక మిగిలిన రెండు సంవత్సరాలకాలములో రు 370.46 లక్షలు ఖర్చుచేయవలసి వుంటుందనికూడా వీరు ముఖ్యమంత్రికి తెలుపగలరు. ఇప్పటిలాగ ఖర్చు చేస్తే మిగిలిన మొత్తమును పూర్తిగా రెండేండ్లలో ఖర్చుచేయడము అసాధ్యమని వారు వాదించారు.

ప్రతినిధివర్గంలో శ్రీయుతులు ఆర్. జగన్నాథరావు, ప్రగడ కోటయ్య, అక్కిలి కోటయ్యగార్లు వున్నారు.

విజయవాడకు మంత్రుల దాడి తప్పినవైనం

విజయవాడ, ఆగస్టు 26: నేడు పురపాలక సంఘం నూతన భవన ప్రారంభోత్సవ సభకు రాష్ట్రమంత్రులు తొమ్మిదిమంది హాజరు కావలసి ఉండికూడా ముగ్గురు మాత్రమే వచ్చారు. శాసన మండలి అధ్యక్షుడు శ్రీ మాడపాటి హనుమంతరావు, మంత్రులు శ్రీయుతులు కాసు బ్రహ్మానందరెడ్డి, ఎన్. రామచంద్రారెడ్డి, మీర్ అహమ్మద్ అలీఖాన్, లక్ష్మీనరసయ్య, ఎం. ఆర్. అప్పారావు, పి. వి. నరసింహారావు, బి. వి. గురుమూర్తి, ఆలపాటి వెంకట్రామయ్య గార్లకు పౌర సన్మానం జరుపుతున్నట్లు ఆహ్వానంలో పేర్కొన్నారు. కాని ముఖ్యమంత్రి సలహాపై వీరంతా రానట్లు నేటి సభలో వెలడి అయింది.

ఈ విషయాన్ని ప్రస్తావించి శ్రీ సంజీవరెడ్డి మాట్లాడుతూ, ఇలా అన్నారు: "పది మంది మంత్రులు కార్లలో విజయవాడలో తిరగడం బాగుండని నా సహచరులతో అన్నాను. మంత్రులు వచ్చినప్పుడు సన్మానాలు చేయవచ్చు.అంతేకాని, ప్రత్యేక సన్మానాలకు పిలువనక్కరలేదు. వారు వచ్చినప్పుడయినా ఖర్చు తక్కువతో సన్మానం చేయండి."

కామరాజు పథకం ప్రకారం సీనియర్ మంత్రుల రాజీనామాలగురించి ప్రస్తావిస్తూ శ్రీ సంజీవరెడ్డి ఇలా అన్నారు:

నా రాజీనామా తర్వాత వందలాది ఉత్తరాలు వచ్చాయి నాకు. అధికారం నిజాం ఫర్మానావల్లగాని, నెహ్రూ ఉత్తర్వువల్లగాని వచ్చినది కాదనీ, ముక్కోటి ఆంధ్రుల అభిమానంవల్లనేనని నే నొక సభలో ఇదివరకు అన్నాను. మరి అలాంటప్పుడు ఎవరి అమోదంతో రాజీనామా చేస్తున్నానని ఒక అమ్మాయి రాసింది."

లంచగొండితనం ప్రబలంగా ఉన్నదన్న విమర్శను ప్రస్తావించి, ఇది నిజమేనని ఆయన అంగీకరించారు. అయితే దీని నిర్మూలనకు ఒక్క కాంగ్రెసే కంకణం కట్టుకోలేదనీ, ప్రజల సహకారం ఉంటే దీనిని మాన్పి వేయవచ్చునని అన్నారు.

తాము ప్రకాశంగారి అడుగుజాడలలో కృషి చేయడానికి ప్రయత్నిస్తున్నామనీ, ఇదే మన ధ్యేయమనీ కూడా ఆయన అన్నారు.

ఈ ప్రారంభోత్సవ సభకు పురపాలక సంఘం చేసిన ఏర్పాట్లు సంతృప్తికరంగా లేవు. ప్రత్యేకం సందర్శకులు వేశారు కాని కొంత సేపు నర్వం రావడంవల్ల ప్రేక్షకులు తడియ కున్నలేదు. కొన్ని పట్టణాలనుండి పురపాలక అధ్యక్షులు, కమీషనర్లు ఈ సభకు ఆహ్వానాలపై హాజరయ్యారు. అయితే వారికి ప్రత్యేక సీట్లు లేకపోవడమేకాక, ఎవరు వచ్చినారనయినా ఎవరూ పట్టించుకోలేదు.

మరో ముఖ్యమైన లోపం ఈ కార్యాలయ క్రొత్త భవనానికి మూల కారణమైన అజితసింగ్‌ను పురపాలక అధ్యక్షుడు తమ స్వాగత వచనాలలోగాని, సమీక్షలు తమ నివేదికలోగాని ప్రత్యేకం పేర్కొనక పోవడం. 1960 లో పబ్లిక్ వర్క్స్ మంత్రి శ్రీ అప్పట్ల ప్రత్యేకోద్యోగి శ్రీ అజిత్ సింగ్‌కు ఈ భవన నిర్మాణానికి సహకరించుమని లెటరు రాసినట్లు అన్నారు తప్పు, తప్పు ఇందుకు మూలకారణం ఆయనగా పేర్కొనలేదు. పట్టణానికి ఎంతో సేవ చేసిన వ్యక్తిని, అంతలోనే విస్మరించడం తగదని ప్రేక్షకులు చాలామంది అన్నారు.

ఇక్కడికి శ్రీ సంజీవరెడ్డి పతి సమేతంగా వచ్చారు. ఇరటినుంచి ఆయన శ్రీశైలం బయలుదేరి వెళ్ళారు.

రహదారి బంగళాలో అదనపు గదులు

అంతకుముందు శాసన మండలి అధ్యక్షుడు శ్రీ మాడపాటి హనుమంతరావు పురపాలక సంఘ రహదారి బంగళాలో అదనంగా నిర్మించిన నాలుగు గదుల బ్లాకుకు ప్రారంభోత్సవం జరిపారు. దీని నిర్మాణానికి రు. 29,200 ఖర్చు అయింది.

ఈ సందర్భంలో జరిగిన సభకు పురపాలక శాఖామంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య అధ్యక్షత వహిస్తూ, దేశం మొత్తంమీద కాంగ్రెస్ సంస్థలో వయోవృద్ధులయిన శ్రీ మాడపాటి వారిచేత ఈ ప్రారంభోత్సవం జరగడం అదృష్టమన్నారు. ఈ నిర్మాణాన్ని కొద్ది నెలల వ్యవధిలో పూర్తి చేయ గలిగినందుకు కాన్ట్రాక్టర్లను, ఉద్యోగులను ఆయన అభినందించారు.

కుమారి ఎం. సుబ్బలక్ష్మి ప్రార్థన చేశారు. పురపాలక అధ్యక్షుడు శ్రీ ఎస్. ఎం. ఎ. ఖుద్దూస్ స్వాగతం చెప్పారు. కమీషనరు శ్రీ బఖుర్ అహ్మద్ వివేదికను సమర్పిస్తూ, కొత్త బ్లాకు పై అంతస్తు వేసే ఆలోచన ఉన్నదనీ, అప్పటికి 10 గదులు ఏర్పడగలవనీ అన్నారు. (స్వ. వి.)

బ్యాంకులు వగైరా జాతీయం

దేశరక్షణకూ, అభివృద్ధికి అవసరమని డాంగే

అమృత్సర్, ఆగస్టు 26: దేశరక్షణ సందర్భంలో అధిక వ్యయభారాన్ని భరించేందుకూ, ఆర్థికవిస్థితులను అభివృద్ధిచేసేందుకూ బ్యాంకులనూ, ఎగుమతి దిగుమతి వ్యాపారాన్నీ, నూనెకంపెనీలనూ, సాధారణంగా భీమావ్యాపారాన్నీ జాతీయంచేయటం అవసరమని భారత కమ్యూనిస్టుపార్టీ అధ్యక్షుడు ఎస్. ఎ. డాంగే అన్నారు.

ఇక్కడ విన్న పాయంత్రం ఒక పెద్ద బహిరంగసభలో ఉపన్యసిస్తూ శ్రీ డాంగే ప్రజలలో నిన్నటిపై వ్యాపించడానికీ, జీవనవ్యయం పెరిగిపోవటానికీ కాంగ్రెస్ ప్రభుత్వాల దుష్పరిపాలనే కారణమన్నారు. విర్యంధపిపాజిట్టు పథకాన్ని విమర్శిస్తూ, ప్రస్తుత పరిస్థితులలో కార్మికులు ఈ భారాన్ని భరించలేరన్నారు.

స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దేశం ఆర్థికంగా, సాంఘికంగా ముందుకువెళ్ళవలసిన నిజమేనని, అయితే సామ్యవాద నమూనాన్ని కాంగ్రెస్ ప్రభుత్వాలు సాధించలేక పోయినదని ఆయన అన్నారు

ఇటీవల లోక్‌సభలో ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానాన్ని తీసుకువచ్చినందుకు ఇతర ప్రతికూలవక్తలను ఆయన విమర్శించారు. కాంగ్రెస్‌కు బదులు అధికారం వహించి వనర్థంగా పాలించగలిగింది కమ్యూనిస్టుపార్టీ మాత్రమేనన్నారు.

సౌశ్యాత్యదేశాలతో సమష్టి విమాన విన్యాసాల ఏర్పాటును విమర్శించుచూ, ఆర్థిక మన రక్షణ రహస్యాలు పగలుదేశాలవారికి తెలిసిపోతాయని శ్రీ డంగే అన్నారు.

చైనాదండయాత్రను తీవ్రంగా గర్హిస్తూ, మన గడ్డమీద ఎవరూ కాలు బెట్టినా కమ్యూనిస్టు పార్టీ ప్రతిఘటిస్తుందన్నారు.

బ్యాంకుల జాతీయకరణం; ఎస్.కె.పాటిల్ ప్రాతికూల్యం

బొంబాయి, ఆగస్టు 25: బ్యాంకులను జాతీయం చేయాలనేవారితో తాము ఏకీభవించలేంలేదని కేంద్ర ఆహారమంత్రి ఎస్. కె. పాటిల్ నేడిక్కడ అన్నారు.

ఉత్తర బొంబాయి, శివార్లలో ఒకచోట ఇండియన్ బ్యాంకు బ్రాంచికి ప్రారంభోత్సవం జరుపుతూ శ్రీ పాటిల్ ఇంకా ఇట్లా అన్నారు: బ్యాంకులను జాతీయంచేస్తే అన్ని సమస్యలూ తీరిపోతాయనుట్లు కొందరు భావిస్తున్నారు. అది చాలా ప్రమాదకరమైన ధోరణి దేశంలోని బ్యాంకు లన్నిటి వ్యవహారాలనూ రిజర్వుబ్యాంకు ఎన్నో అదుపులూ, అజ్మాయిషీల ద్వారా పటిష్టంగా పర్యవేక్షిస్తూనే వున్నది. అయినా పెట్టుబడి ఏర్పడేటందుకు బ్యాంకులు యథాశక్తి తోడ్పడుతూనే వున్నాయి.

మొదట ఇండియన్ బ్యాంకు అధ్యక్షుడు డా॥ ఎం. కె. ముత్తయ్యచెట్టియార్ శ్రీ పాటిల్‌కు స్వాగతం చెబుతూ బ్యాంకులను ప్రభుత్వ కార్యాలయాలవలె నడపటం సాధ్యం కాదనీ, కనుక వాటిని జాతీయ చేయాలని ప్రచారం చేయటం చాలా ప్రమాదభరితమైనదనీ అన్నారు.

మద్యనిషేధం: ఏడాది ఆఖరుకు నివేదిక

న్యూఢిల్లీ, ఆగస్టు 26: మద్యనిషేధంపై శ్రీ టేక్‌చంద్‌బృందం తమ నివేదికను డిశంబరు ఆఖరుకు సమర్పించగలదని ఉన కార్మికమంత్రి శ్రీ పి. ఆర్. వట్టాలిరామన్ నేడు లోక్‌సభలో శ్రీ యశపాల్‌సింగ్‌కు తెలియజేశారు. శ్రీ కామత్ వట్టాకు ప్రణాళికా మంత్రి శ్రీ గుల్జారీలాల్‌నందా సమాధానమిస్తూ మద్యనిషేధాన్ని విజయవంతం గానించాన్న దృష్టినుంచ్చాం ప్రభుత్వానికు ఉందనే అలా అనుకున్నారనడానికి ఎలాంటి ఆధారాలు అవరోధాలను వివరించమని ఆ సంస్థాన్ని కోరామని చెప్పారు.



విజయవాడలో ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి మున్సిపల్ కార్యాలయ నూతనభవనానికి మొన్న ప్రారంభోత్సవం జరిపారు.

హిమాలయాల్లో 400 మైళ్ల రోడ్డు

వచ్చేఏడాదికి పూర్తి

డెహ్రాడూన్, ఆగస్టు 25 హిమాలయ మధ్య ప్రాంతంలోని ఎత్తైన కనుమలను కలిపే 400 మైళ్ళ పొడవు హిమాయర్ రోడ్డు వచ్చేఏడాది ఆఖరుకు పూర్తవుతుంది. 1965 ప్రారంభంలో వాహనాలు రాకపోకలు సాగించవచ్చును:

ఈ రోడ్డును హిమాలయాల్లోని అత్యంత సుందరమైన ప్రాంతాలగుండా వేస్తున్నారు. ఉత్తర ప్రదేశ్. హిమాచల్ ప్రదేశ్‌లోని సుమారు 10 లక్షలమంది గిరిజనుల అర్థికాభివృద్ధికూ ఇది సాయపడుతుంది. దేశంలోని ఇతర ప్రాంతాలకు ఈ రోడ్డుద్వారా బంగాళాదుంపలు, వెళ్ళు, ఖనిజాలు, ఆటవిసంపదలు. మూలికలు మున్నగువాటిని రవాణా చేయగలరు.

రోడ్డుకు సంబంధించిన వివిధదశల్లో పని దాదాపు పూర్తికావచ్చింది. గతి, మన్సానకు మధ్య సమీపంలోని బోషీమర్ నుండి షిప్కీలా కనుమ సమీపంలోని హరంపూర్-బుషెహర్ వరకు బస్సులద్వారా రవాణాచేయటం సాధ్యమవుతుందని ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ శ్రీ పి. ఎం. మిశ్రా తెల్పారు:

ముస్సూరీ- చక్రాతా రోడ్డు నిర్మాణంలో 31 మైళ్ల పొడవుల్లోనను నిర్మించారని మిగతా 19 మైళ్ళ నిర్మాణం ఈ ఏడాది ఆఖరుకో పూర్తవుతుందని వారు చెప్పారు. యమునానదిపై వంతెన నిర్మింపబడుతుందని అప్పుడు ఈ రోడ్డు ఆన్నికాలాలకు ఉపయోగపడేదిగా ఉంటుందని వారుతెల్పారు.

బొగ్గు ఉత్పత్తిలో రష్యా ప్రథమస్థానం

మాస్కో, ఆగస్టు 25: ప్రపంచంలోకల్లా రష్యాయే ప్రస్తుతం బొగ్గును అత్యధికంగా ఉత్పత్తిచేస్తోందని ఇంధన పరిశ్రమ సంఘ అధ్యక్షులు శ్రీ నికోలాయి మెర్నికోవ్ నేడు ప్రావ్దాలో ఒక వ్యాసంలో పేర్కొన్నారు

కాస్పూర్ ఫ్యాక్టరీలో అవ్రో విమానాల ఉత్పత్తి

కొంతజాప్యం జరిగినట్టు రఘురామయ్య ఒప్పుకోలు

న్యూఢిల్లీ, ఆగస్టు 26: కాస్పూర్ ఫ్యాక్టరీలో అవ్రోవిమానాలను తయారు చేయటంలో 'కొంతజాప్యం' జరిగిందని, ఇప్పుడు ఆ కార్యక్రమ వేగాన్ని పెంచటానికి ప్రయత్నిస్తున్నామని నేడు లోక్‌సభలో ఆయుధోత్పత్తి మంత్రి శ్రీ కె.రఘురామయ్య ప్రకటించారు.

కొన్ని సంఘటనలవల్ల ఈ జాప్యం జరిగిందని శ్రీ భక్తదర్శన్ ప్రశ్నకు సమాధానంగా ఆయన వెల్లడిచేశారు.

సభలు ఈ ప్రాజెక్టు అభివృద్ధి, ఫ్యాక్టరీలో తయారైన విమానాలు నవీనస్తున్న తీరు దేశంలోని విమాన నర్వీసులకు ఆ విమానాల వినియోగానికి సంబంధించిన విషయాలనుగూర్చి ప్రశ్నించారు.

ఈ విమానాలు బాగా పనిచేస్తున్నట్టు నిపుణులు మెచ్చుకున్నారని ఇవి నమ్మదగిన మంచి విమానాలని సంకేతికులు అభిప్రాయమని శ్రీ రఘురామయ్య తెల్పారు.

ప్రస్తుతం ఫ్యాక్టరీలో ఏన్-748 మొదటిదరుసు విమానాలను ఉత్పత్తి చేస్తున్నారు. రెండవదరుసు విమానాలనింకా ఉత్పత్తి చేయటంలేదు.

ప్రస్తుత ఉత్పత్తి కార్యక్రమం ప్రకారం 1963 లో మూడు మొదటిదరుసు విమానాలనూ, రెండు మూడవదరుసు విమానాలను పూర్తిగా నిర్మిస్తారు. 1964 లో 7 రెండవదరుసు విమానాలను, 1965 లో 12 రెండవదరుసు విమానాలను తయారు చేయనున్నారు.

అవ్రో విమానాల ఉత్పత్తిని నిలిపివేయాలని తాతా సంఘం సిఫార్సుచేసిన కారణాలను గురించి శ్రీ ఇంద్రజిత్‌గుప్తా ప్రశ్నించారు

ఈ విమానం ఉన్నత ప్రదేశాలలో వాడుక చేయటానికి తగినదికాదని సంఘం అన్నదని మంత్రి జవాబిచ్చారు. ఉన్నత ప్రదేశాలలో వినియోగించే కారిబన్ విమానాలకోసం ప్రభుత్వం విదేశంలో ఎప్పుడం చేసుకున్నదని వారు తెల్పారు. దేశంలోని విమాన ప్రయాణావసరాలకు అవ్రో విమానాలను ఉపయోగించాలని ప్రభుత్వం ఉద్దేశిస్తున్నదని వారు చెప్పారు.

నమూనారశాఖ ఈ విమానాల కొనుగోలుకు ఆర్డరిస్తుందని ఆశిస్తున్నామని వారన్నారు. ఈ విమానాలను బిటన్ సహకారంతో నిర్మిస్తున్నామని వారు ఏవ్రో 748 విమానాలను పెక్కునిదేశాలకు పంపియున్నామని వాటిని నిపుణులు మెచ్చుకున్నారని మంత్రి తెల్పారు.

రాజ్యసభలో హక్కులతీర్మానం

రాజీనామాల విషయంలో ప్రధాని వైఖరి కారణం

న్యూఢిల్లీ, ఆగస్టు 26: 6 గురు కేంద్రమంత్రుల రాజీనామాల విషయంలో తాము ఏమి చేయదలచుకున్నదీ ప్రధాని పార్లమెంటులో ప్రకటించనందుకు రాజ్యసభలో కొంతమంది సభ్యులు హక్కుల తీర్మానాన్ని ప్రతిపాదించారు.

ఈ తీర్మానంలో రాజ్యాంగానికి సంబంధించిన సమస్య ఇమిడివున్నందున తాము దానిని పరిశీలించినట్లు సభలో చర్చకు అనుకూలించవచ్చునా లేదా అనే విషయాన్ని నిర్ణయిస్తామని సభాపతి డా. జకీర్‌హుస్సేన్ నేడు రాజ్యసభలో వెల్లడిచేశారు.

ప్రారంభంలో శ్రీ ఎ. బి. వాజ్‌పేయ్ (జ. సం.) శ్రీ దయాభాయ్‌పటేల్ (స్వ.పా.) శ్రీ జి. మురహరి (సో), శ్రీ అబ్దుల్ ఘనీ (ఇం) తాము ప్రతిపాదించిన హక్కుల తీర్మానాన్ని సభాపతి దృష్టికి తెచ్చారు.

ముస్లిం వైయక్తిక ధర్మశాస్త్రంలో సవరణలు

ప్రభుత్వ విధానంపై కేంద్రమంత్రి వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 20:—ముస్లిం వైయక్తిక ధర్మశాస్త్రంలో సవరణలు సూచించేందుకు ఇప్పుడొక సంఘాన్ని నియమించే ఉద్దేశ్యం ప్రభుత్వానికి లేదని న్యాయశాఖ మంత్రి శ్రీ ఎ. కె. సేన్ ఈవేళ రాజ్యసభలో ధృవపరిచారు.

అల్పసంఖ్యాక వర్గాలకు సంబంధించినంత వరకూ, ఏ సంస్కరణలకైనా వారివద్ద నుంచే సూచనలు రావాలనీ, తంతకు తాన్నే అందుకు పూనుకొనకుండా ఉండటమే ప్రభుత్వ విధానమనీ ఆయన తెలియజేశారు.

శ్రీ సేన్ శ్రీ ఎ. బి. వాజ్‌పేయీ అడిగిన ఒక ప్రశ్నకు సమాధానం చెబుతూ ముస్లిం వైయక్తిక ధర్మశాస్త్రంలో సవరణలకు ముస్లిలలో అధిక సంఖ్యాకులు సుముఖంగా ఉన్నట్లయితే, అని జరుగుతాయన్నారు. ముస్లిలకు ప్రాతినిధ్యం వహించే సంస్థల అభిప్రాయాలు తెలుసుకున్నమీదట ప్రభుత్వం తప్పకుండా తగువర్య తీసుకోగలుగుతుందన్నారు.

దేశంలోని ప్రజలందరికీ సమానంగా వర్తించే ధర్మశాస్త్రాన్ని తయారు చేయాలని రాజ్యాంగంలోని ఆదేశ సూత్రాలు ప్రభుత్వానికి సూచిస్తున్నదీ లేదీ, న్యాయశాస్త్ర వివరణ సంఘం కూడా ఆ విషయమే నొక్కి చెప్పందీ దేనిదీ తెల్పవలసిందని శ్రీ వాజ్‌పేయీ అడిగారు. ముస్లిం, క్రైస్తవ ధర్మశాస్త్రాలను సంస్కరించటంలో ఆలస్యం జరిగినట్లయితే జాతి సమైక్యతకు హాని కలుగుతుందా? కలుగదా? అని కూడా ఆయన ప్రశ్నించారు.

సమష్టి ధర్మశాస్త్రంలో వివిధ మతవర్గాల వైయక్తికధర్మశాస్త్రాలు కూడా చేరుతాయనీ, అయితే వైయక్తిక ధర్మశాస్త్రాల విషయంలో మినహా మిగతా విషయాలలో సమష్టి ధర్మశాస్త్రాన్ని రూపొందించి ప్రభుత్వం రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాలను దాదాపు పూర్తిగా పాటించిందని శ్రీ సేన్ వివరించారు.

రాజ్యసభలో ప్రశ్నలు

చైనా-పాకిస్తాన్ వైమానిక ఒప్పందం

న్యూఢిల్లీ, ఆగస్టు 26: చైనా, పాకిస్తాన్ చేసుకొన్న వైమానిక ఒప్పందంగురించి నేడు రాజ్యసభలో మన దేశ భద్రతపై ఆ ఒప్పందం ప్రభావం ఏమిటని శ్రీ కృష్ణన్ దత్తు అడిగారు.

రవాణా ఉపమంత్రి అహ్మద్ మొహిద్దీన్ పత్రికలలో పడిన వార్తలు తప్ప మరే సమాచారమూ ప్రభుత్వానికి తెలియదన్నారు.

ఆ ఒప్పందం ప్రకారం చైనా ప్రయాణీకులనో, విమానాలు మన దేశంమీదుగా ప్రయాణిస్తాయని తెలుస్తున్నదనీ, ప్రభుత్వం ఏమి చేయబోతున్నదనీ శ్రీ వాజ్‌పేయీ అడిగారు.

అందుకు సంబంధించిన వారు ఆ విషయమై మనలని అడిగేవరకూ మనం చేయవలసిందేమీ లేదని రవాణా మంత్రి జగ్జీవన్‌రాం చెప్పారు.

సంబంధిత ప్రశ్నకు ప్రత్యుత్తరంగా శ్రీ జగ్జీవన్‌రాం ఇట్లా చెప్పారు: భారతదేశమూ పాకిస్తానూ అంతర్జాతీయ పౌర విమానయాన సంస్థలో సభ్యత్వంకల దేశాలు. చైనా కు అందులో సభ్యత్వంలేదు. సభ్యత్వదేశాలు ఇతర దేశాలతో ఒప్పందాలేవో నా చేసుకొంటే వాటి షరతులను ఆ సంస్థ మిగతా సభ్యత్వదేశాలకు తెలియబరుస్తుంది. ఆరీత్యా చైనా విమానాలు మన దేశంమీదుగా వెళ్ళవలసి వుంటుందేమో మనకు తెలుస్తుంది. మనమైతే ఈ విషయాన్నిగురించి ఎవరినీ అడగటంమర్యాదకాదు. మన దేశంమీదకు రాకుండానే చైనావిమానాలు థక్కా వెళ్ళవచ్చు. కరాచీకూడా అదేవిధంగా చుట్టుదారిని పోవచ్చు.

చైనా ప్రతిపాదన: కాంబోడియా సమర్థన

హాంగ్‌కాంగ్, ఆగస్టు 26: పూర్తి నిరాయుధీకరణ, అణ్వస్త్రాల ధ్వంసం, గురించి చర్చించేందుకు ప్రపంచదేశాల సమావేశం జరగాలన్న చైనా ప్రతిపాదనను కాంబోడియా అధిపతి శ్రీ నరోదంసిహనోక్ సమర్థించారని సవచైనా వార్తాసంస్థ తెలిపింది. చైనా విజ్ఞప్తిని అంతా శ్రద్ధగా విని ఆమోదించగలరన్న ఆశను శ్రీ నరోదం ఆ లేఖలో వ్యక్తంచేశారు.

రాజభవన్ వార్తలు

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 26 —నిన్న ఉదయం గవర్నరు, ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డికి దర్శనం ఇచ్చారు

రాజధాని వార్తలు

నౌబత్ పహాడ్ అభివృద్ధి పథకం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 26: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ ఎన్. సంజీవరెడ్డి ఆగస్టు 29 వ తేదీన ఆంధ్రప్రదేశ్ శాసన సభాభవనాల కెదురుగా ఉన్న కొండపై 'నౌబత్‌పహాడ్ అభివృద్ధిపథకం'నకు ప్రారంభోత్సవం కావిస్తారు. ఈ కొండపై అందమైన పార్కునకూడా ఏర్పాటు చేయాలని సంకల్పిస్తున్నారు. విదేశీ సందర్శకులకు వసతి గృహంగా ఉపయోగపడుతున్న రిట్స్‌హోటల్ కూడా ఈ పరిసరాల్లోనే ఉన్నది. ఈ పార్కు రాజధానిలోని ఒక రమణీయ ప్రదేశంగా ఉండగలదు. రెవెన్యూమంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి ప్రారంభోత్సవానికి అధ్యక్షతవహిస్తారు.

కార్పరేషను కమీషనరుగా శ్రీ అజిత్‌సింగ్ పదవీవిరమణానంతరం రాజధానిలో నిర్వహించనున్న తొలిపథకమిది. శ్రీమతి రాణీ కుముదినీదేవి తనెంపికరుగ మేయర్‌పదవినుండి విరమిస్తున్నారు కావున వారి పదవికాలంలో జరిగే ఆఖరి విశేషకార్యక్రమం కూడా ఇదే.

ఆగస్టు 27నఆమె బాగ్ అంబర్‌పేటలో పునరావాసకేంద్రానికి శంకుస్థాపన చేస్తారు. ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి అధ్యక్షత వహిస్తారు.

అనకాపల్లి ట్రాక్టరు డ్రైవరుపై అభియోగం

హైకోర్టులో అప్పీలు

గెలుపు: ముద్దాయివిడుదల

హైదరాబాదు ఆగస్టు 25 అనకాపల్లి మోటారు ట్రాక్టరుడ్రైవరు పూసర్ల అప్పన్న వేసుకున్న అప్పీలును ఆమోదించి, హైకోర్టువారు మొన్న గురువారంనాడు, క్రింది కోర్టులో విధింపబడిన శిక్షను రద్దుచేసి అతనిని విడుదల చేయవలసిందిగా ఉత్తర్వు చేశారు.

ఈ డ్రైవరు తన ట్రాక్టరును అజాగ్రత్తగా నడిపించి, దారిని పోతున్న ఒక వ్యక్తి మరణానికి కారణమైనట్లు వచ్చిన నేరం ఆరోపణపై క్రింది కోర్టులో వివారణ చేశారు అప్పుడు అతనికి ఒక సంవత్సరం కఠినశిక్షైదు రు 500 జరిమానా విధింపబడింది. హైకోర్టులో ఈ శిక్షపై రివిజన్ చరభాన్నువేసుకొనగా, న్యాయమూర్తి శ్రీ మీర్జాదానిని వివారించి ఆశిక్షను కొట్టివేసి, ముద్దాయిని విడుదల చేయవలసిందిగా ఉత్తర్వు చేశారు.

ఈ అభియోగంలో ప్రాసిక్యూషన్‌వారి కథనం ఇది. 1962 అక్టోబరు 22 ఉదయం ముద్దాయి, రోడ్డుపక్కగా నడుస్తున్న శ్రీ ఎం. గురులింగం (70) అనే అతనిని ట్రాక్టరుతో ఢీకొట్టి అతని మృతికి కారకుడైనాడు. ముద్దాయి ట్రాక్టరును అజాగ్రత్తగాను, ఒళ్ళుమరచి నడిపించాడు. ఇందుకు కారణం అతను అప్పుడు త్రాగిన విషాలే వుండటమే.

ఈ కేసును ఎలమంచిలి జుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేటు విచారించారు. ముద్దాయి నేరం చేసినట్లు నిర్ణయించి శిక్ష విధించారు. ఈ శిక్ష విశాఖపట్నం సెషన్సుకోర్టులో ఖాయం చేయబడింది.

ఇప్పుడు హైకోర్టులో, డివిజన్ దర్యాప్తుపై తీర్పునిస్తూ, ముద్దాయి ట్రాక్టరును ఒళ్ళుమరచి అజాగ్రత్తగా నడిపించినట్లు రూపించే సాక్ష్యం ఏమీలేదని న్యాయమూర్తి శ్రీ మీర్జా పేర్కొన్నారు. అదీగాక ఈ ప్రమాదంలో మరణించిన వ్యక్తి ట్రాక్టరు వెనుక భాగం కట్టుకున్నదని. అదని పూర్తిగా దైవాధీనం జరిగిందనిగూడా ఆయన అన్నారు.

అరభాస్తుదారుని తరఫున [illegible] గారు హాజరైనారు

"పదవులకు ముందు పార్టీ" ఉద్యమం

జయాపజయాలనుగూర్చి బసవరాజు వ్యాఖ్య

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 26: "సంస్థ కోసం పదవులు త్యజించాలనేది చాలా ధైర్యయుతమైన ఉద్యమం. అయితే సంస్థ నిర్వహణను తీర్చి దిద్దటానికి నియమించబడిన పదకొండుమంది సభ్యులసంఘం ఇచ్చే నాయకత్వంపైన, అనుసంధించే దూరదృష్టిపైన ఉద్యమం జయాపజయాలు ఆధారపడి ఉన్నాయి" అని శ్రీ వల్లూరి బసవరాజు "పదవులకుముందు పార్టీ అనే ఉద్యమాన్నే గూర్చి వ్యాఖ్యానిస్తూ చెప్పారు.

శ్రీ బసవరాజు ఇంకా ఇలా అన్నారు: "ఈ ఉద్యమం ఒక్క పైపైనే జరుగుతే చాలదు. రాష్ట్రంలోకూడా ఇది వ్యాపింపజేసి ఇక్కడకూడా మార్పు తేవాలి. కాంగ్రెసు పునరుజ్జీవనానికి, ఉజ్జ్వలమైన విధాన మొకదాన్ని రూపొందించాలి. ఈ ఉద్యమం జయాపజయాలు ఏకాదశ సభ్య సంఘం ఇచ్చే కార్యక్రమం, వారు అవలంబించే దూరదృష్టిపైన ఆధారపడి ఉన్నది. త్యాగం చెయ్యడమనేది భారతీయ సంస్కృతికి సంప్రదాయానికి అనుస్యూతంగానే ఉన్నది."

నిజామాబాద్ జిల్లాలో సాంద్ర వ్యవసాయం

231 గ్రామాలలో అభివృద్ధి కృషి

హైదరాబాదు, ఆగస్టు 25: నిజామాబాద్ జిల్లాలో నవిపేట, ఆర్మూరు, మేధాడ్, భీమ్‌గల్, బోధన్, యెడ్‌పల్లి, బిన్‌స్వాడా, ఎల్లారెడ్డి, దోమకొండ పంచాయతీసమితి, బ్యాక్ష్ ప్రాంతాలలో సాంద్ర వ్యవసాయపథకం అమలు జరుపబడుతున్నది.

ఈ పథకంక్రింద 231 గ్రామాలు వస్తాయి. 103434 ఎకరాలలో వరిసాగు, 24538 ఎకరాలలో జోవార్‌సాగు, 17745 ఎకరాలలో జొన్నసాగు, 6785 ఎకరాలలో వెరుశెనగ, 1495 ఎకరాలలో వేరుశెనగ, ఈ పథకం సాగు అవుతాయి.

ఇందు నిమిత్తం జిల్లాపరిషత్తు బడ్జెట్టులో రు. 211350లు కేటాయించబడింది.

రక్షణ మహాసభ: దేశప్రాండే సూచన

న్యూఢిల్లీ, ఆగస్టు 25: ముఖ్యమయిన దేశీయ వ్యవహారాలు, విదేశవిధానాలు గురించి సలహాలిచ్చేందుకు జాతీయ రక్షణవిషయాల మహాసభనొకటి ఏర్పాటు చేయవలసిందిగా ప్రధాని శ్రీ నెహ్రూకు అఖిలభారత హిందూ మహాసభ అధ్యక్షులు శ్రీ వి. జి. దేశప్రాండే నేడు విజ్ఞప్తిచేశారు. రాజకీయనాయకులనేగాక వివిధ రంగాలకు చెందిన ప్రముఖులనుకూడా దీనికి ఆహ్వానించాలని కోరారు.

ఆ మహాసభ సిఫార్సులను ప్రభుత్వంఆమోదించి నిజాయితీపరులయిన మంత్రులను, సమర్థవంతమయిన పరిపాలనను కలిగివుంటే ప

తాజంగి గిరిజన పునరావాస పథకం

ద్రవ్యలోపంవల్ల అమలుకు ప్రతిబంధకాలు

(స్వకీయవిలేఖరి)

విశాఖపట్నం, ఆగస్టు 26: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము చేపట్టిన తాజంగి గిరిజన పునరావాస పథకం వల్ల గిరిజనసంక్షేమశాఖకు అధిగమించరాని ఇబ్బందులు ఎదురవుతున్నవి.

మాన్‌ఖుడ్ జలవిద్యుత్ ప్రాజెక్టుతాలూకు జలాశయ డాం నిర్మాణంవల్ల మునిగిపోయిన గ్రామాల గిరిజనులకు పునరావాసం కల్పించే నిమిత్తముపై పథకాన్ని రాష్ట్రప్రభుత్వం ఈజిల్లాలో అమలుజరుపుతున్నది. గిరిజన సంక్షేమశాఖ రాష్ట్రసాంఘిక సంక్షేమశాఖలో ఒకభాగము.

తాజంగి గిరిజన పునరావాసపథకం అమలు 1956 లో ప్రారంభింపబడినది. 213 కుటుంబాలకు పునరావాసము కల్పించవలసి వుండగా, ఈ కుటుంబాలకు చింతపల్లి దగ్గర జరిజన ప్రాంతంలో ఒకటానీని ప్రభుత్వం నెలకొల్పింది. ఈ కుటుంబాలవారిలో ఎక్కువమంది వ్యవసాయదారులు డాంనిర్మాణంవల్ల మునిగిపోయిన గ్రామాలు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆధీన ప్రాంతములో వున్నందున, ఆ గ్రామాలవారికి పునరావాసం కల్పించే బాధ్యత రాష్ట్రప్రభుత్వంపై పడింది. చింతపల్లి గిరిజన ప్రాంతీయులు తెలుగు మాట్లాడేవారు. పునరావాసం కల్పించబడిన గ్రామాలవారు పూర్తిగా ఒరియాభాష మాట్లాడేవారు. వీరికి పునరావాసం కల్పించబడి చాలాకాలము అయినప్పటికీ-చింతపల్లి ప్రాంతీయులకు, జిల్లాపుట్ డాం ప్రాంతపు గిరిజనులకు మధ్య అగాధమైన "భావసమైక్యత" ఏర్పడలేదని గిరిజన సంక్షేమశాఖవారు మొదట తెలుసుకున్నారు.

జిల్లాపుట్ డాం నిర్మాణంవల్ల మునిగిపోయిన గ్రామాలవారు వ్యవసాయదారులుగా చింతపల్లిదగ్గర స్థిరపడేటందుకుగాను సహాయంగా వారికి అన్నిరకాల ఆర్థికసహాయాలు చేయాలని పై పునరావాస పథకం ప్రకారం మొదట అనుకోబడినవి: పూరిపాక వేసుకోవడానికి ఒక్కొక్క కుటుంబానికి రు 250 ల చొప్పున యివ్వడమైనది. ఒక్కొక్కకుటుంబాని: 3 ఎకరాల నూగాణి, 2 ఎకరాల మెట్ట భూమిని వ్యవసాయం చేసుకునేందుకు యివ్వాలని ప్రతిపాదించబడినది. వీరికి కల్పించ దలచిన యితర సదుపాయాలలో మంచినీటి బావి, స్కూలు భవనము, చికిత్సాలయము, పిల్లలకు మధ్యాహ్న భోజనము వగైరా వున్నాయి.

రెండేండ్ల క్రితం రిజర్వ్ పోర్టు ప్రథమ సభ్యుడు శ్రీ కె. ఎం. ఉన్నితన్ ఈకేంద్రాన్ని సందర్శించినప్పుడు—టీచర్లు, మంత్రసానులు, పాల్ట్ విజిటర్లు అంతా తమకు 6 నెలలుగా జీతాలు రాలేదని పిర్యాదుచేశారు. పునరావాస పథకం అమలు ఎలా అమలు జరుగుతున్నదో సూచించడానికి పై ఉదహరణ ఒక్కటేచాలు. ముందుకానీ ప్రాంతములో నిటిపాదుదలవలసిన అభివృద్ధి పరచడానికిగాను 'తాజంగిగెడ్డ పథకం' అమలుకు రు 13 లక్షలు లేక 14 లక్షలు ఖర్చవుతుందని పి. డబ్ల్యు. డి. వారు అంచనా వేశారు. అంచనావేయబడినది గాని దానిని ప్రభుత్వము మంజూరుచేయలేదు. తాజంగి గిరిజన పునరావాస పథకానికి అంచనావేసిన రు 9 లక్షల ఖర్చులో ఇంతవరకు రు 2 లక్షలు మాత్రమే ఖర్చుచేయబడినది. ఇప్పుడు అత్యాయిసపరిస్థితిదృష్ట్యా, ఈ పథకం అమలు కొనసాగింపుకు బ్యాకు గ్రాంటు మంజూరు చేయబడలేదు. గిరిజన సంక్షేమశాఖకు లభ్యమయ్యే డబ్బుతో ఈ పథకం కొనసాగింపు సాధ్యంకాదని కూడా తెలిస్తోంది.

సాంఘిక సంక్షేమశాఖ డైరెక్టరు శ్రీ బి. ఆర్. కె. శాస్త్రి కానీప్రాంతాన్ని సందర్శించి, గిరిజనుల పునరావాస పథకం పరిస్థితి నుతటిని పరిశీలించారు. అయనవెంట కలెక్టరు వర్మవల్ అసిస్టెంటు కూడా వున్నారు. ఇరిగేషన్ వసతులు లేనందువల్ల, పూర్తిగా వ్యవసాయాత్మకమైన ఈ పునరావాసపథకంవల్ల 1957 నుండి ఏమాత్రం ఫలితాలు కలగలేదు. చిత్తనాల కొనుగోలుకుగాను ఉచిత గ్రాంటు ఇవ్వబడినది. వ్యవసాయ పనిముట్లుకూడా వచ్చాయి చేయబడినవి. కాని చెప్పుకోతగిన ఫలితాలు మాత్రము కన్పించలేదు

ఇప్పుడు చింతపల్లి పంచాయతీ సమితి ఏర్పడినది. తాజంగిగెడ్డ పథకాన్ని ఈ సమితి చేబట్టవచ్చు, తాజంగి కాలనివాసులకు సహాయపడవచ్చు.

తాజంగి పునరావాస కేంద్రాన్ని చింతపల్లి పంచాయతీసమితి దీనికోవాలని రాష్ట్రసాంఘిక సంక్షేమశాఖ అభిప్రాయపడుతున్నది. ఇలా చేయడము పునరావాసుల శ్రేయోభివృద్ధికి తోడ్పడినట్లవుతుంది: తాజంగి కాలనీని ఎంత తొందరగా చింతపల్లి పంచాయతీ సమితి తీసుకుంటే అంతమంచిదని భావించబడుతున్నది.

జిల్లా గిరిజన సలహాసంఘ సమావేశం

జిల్లా గిరిజన సలహాసంఘ సమావేశము, కలెక్టరు శ్రీ కె. వి. విద్యాసాగర్ అధ్యక్షతన గత సోమవారం పాడేరులో జరిగింది. గిరిజనాభ్యుదయానికి ప్రతిపాదించబడిన అభివృద్ధి, సంక్షేమ ప్రతిపాదనలు పరిశీలించబడినవి. ఈ సమావేశానికి గిరిజన సంక్షేమశాఖ డైరెక్టరు శ్రీ బి. ఆర్. కె. శాస్త్రి కూడా హాజరయ్యారు. తాజంగి, రాంపులలోని మధ్యాహ్నభోజన కేంద్రాలు, కె. డి. పీట్‌లోని ఆశ్రమపాఠశాల పరిపాలన కొనసాగించబడునని, వీటికిగాను కొత్తగా మంజూరు లభించినదని, 1963-64 సంవత్సరానికి "అమ్మాసింగి భోజనగృహము" కూడా నడపబడుతుందని ఈ సమావేశంలో వెల్లడించబడినది. రాంపుల, అమ్మాసింగి, గొండిపాకలు, చింతపల్లి, పెద్దవలస గ్రామాలలో 5 ప్రాథమిక పాఠశాలల భవనాల నిర్మాణానికిగాను నిధులను చింతపల్లి పంచాయతీసమితి కిచ్చే విషయమై జిల్లా పరిషత్ అధ్యక్షుడు, ఇతర ప్రత్యుత్తరాలు జరుగుతున్నాయని జిల్లా పరిషత్ విద్యాశాఖాధికారి తెల్పారు. చింతపల్లిలో సర్క్ అఫీసరు నియామకాన్ని, చౌక రేటింగ్ సెంటర్‌ను ప్రారంభించటాన్ని ప్రభుత్వము మంజూరు చేసింది. కాని, ప్రభుత్వము అధికారులను ఇంకా నియమించలేదు. తాజంగి, పెద్దవలస, అనంతగిరి గ్రామాలలో ఖాళీగావున్న వైద్యుల ఉద్యోగాలకు క్రమంగా నియామకాలు జరుగుతాయని జిల్లా వైద్యశాఖాధికారి శ్రీ గోవిందరాజులు తెల్పారు.

ఆ తరువాత బహిరంగసభలో మాట్లాడుతూ కలెక్టరు శ్రీ విద్యాసాగర్ ఇలా అన్నారు: "ఏజెన్సీ ప్రాంతాలలో రహదారి వసతులు కల్పించేందుకు, ఇరిగేషన్ వసతులను అభివృద్ధి పరచి గిరిజనుల జీవన సమరాణాన్ని మెరుగు పరచేందుకు చాలా పథకాలు అమలుజరుపడం జరుగుతున్నది. 150 ఎకరాల ప్రాంతములో కాఫీతోటలు, పెంచే పథకాన్ని ప్రభుత్వము అమలు జరుపదలచింది. ఈపథకం అమలుకు మొదట ఎకరానికి రు 1000 ల పెట్టుబడి అవసరం కాఫీతోటలపై ఎకరానికి రు 250 ల అప్పుగా పెట్టుబడి కావలసివుంటుంది. సాలీనా ఎకరం కాఫీ తోటపై వెయ్యి రూపాయల వంటవస్తుంది. ఈ పథకం చాలా సరళీకరంగా వుంటుంది. సహకారభావంతో, సహకార బ్యాంకుల రూపేణా అవసరమైన బ్యాంకులు తదితర సహాయాలను ప్రభుత్వమునుండి పొందవలసినవారు గిరిజనులే.

జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ రాజాసాగి సీతారామరాజు మాట్లాడుతూ జిల్లాపరిషత్ సమితులకు శక్తివంచనలేకుండా సహాయం చేస్తుందని హామీ యిచ్చారు. మైనర్ ఇరిగేషన్‌కుమాత్రమే ఈ ఏడాది విశాఖట్టం జిల్లా ప్రభుత్వమునుండి రు 27 లక్షలు పొందనదన్నారు.

యమునానది వరదిలవల్ల ఢిల్లీ పరిసరాలలో వేలకొలది ఎకరాలు జలమయమైనది. దెబ్బతిన్న గ్రామాలవారు పడవలమీద సమీప ప్రాంతాలకు చేరి తలదాచుకున్నారు.

పాక్ తుఫానుబాధితులకు భారతదేశ సహాయం

న్యూఢిల్లీ, ఆగస్టు 25: చిట్టగాంగ్‌లో తుఫాను తాకిడికి లోనైన ప్రజల వినియోగార్థం భారత్ పాకిస్థాన్‌కు 35 టన్నుల ఎండు చేపలను పంపింది.

శనివారం నాడిచట ఆహార, వ్యవసాయ సంస్థ తాలుకు జాతీయ సామాన్య సంఘం వ్యవసాయమంత్రి డా॥ రాంసుభాగ్‌సింగ్ అధ్యక్షతన సమావేశమయ్యింది సమావేశంలో పై విషయం వెల్లడయింది.

ఇరాన్ భూకంపంలో బాధితులకు భారత్ 100 టన్నుల పంచదార, 170 టన్నుల పంచదార అచ్చులు, 27 టన్నుల లేయాకు పొడిని పంపింది. అగ్నిసరంతం ప్రేమేదు సంభవించిన బలిదీవం (ఇండోనేషియా) ప్రజలకు సుమారు 200 టన్నుల ఎండు చేపలను పంపింది. ఈ విషయాలుకూడా సమావేశంలో వెల్లడయాయి.

ప్రపంచ ఆహార కార్యక్రమంక్రింద ఆహార, వ్యవసాయసంస్థ అభ్యర్థించగా ఈ సరఫరాలను చేసింది.

సోవియట్ యూనియన్‌లో వర్గపోరాటం సాగుతోందట

చైనా పత్రికల విషప్రచారంపై ప్రావ్దా ఖండన: పెకింగ్‌ను హేళనచేస్తూ రష్యాలో వ్యంగ్యచిత్రాలు

మాస్కో, ఆగస్టు 26: సోవియట్ యూనియన్‌ను అప్రతిష్టపాలు చెయ్యాలనే ఉద్దేశంతో ఆ దేశంలో వర్గపోరాటం కొనసాగుతోందని ప్రత్యేకించి ఆరోపిస్తూ చైనా కమ్యూనిస్టు పత్రికలు చేస్తున్న ప్రచారాన్ని సోవియట్ కమ్యూనిస్టుపార్టీ దినపత్రిక ప్రావ్దా నేడు దుయ్యబట్టింది.

పెకింగ్ డేట్‌లైన్‌క్రింద ప్రావ్దా నేటి సంచికలో ఇలా వ్రమరించింది టాస్ వార్తా సంస్థ ఉట్టంకించింది. "సోవియట్ యూనియన్‌ను అప్రతిష్ట పాలు చెయ్యడానికి చైనా పత్రికలు తహతహలాడు చూపుతున్నంత శ్రద్ధనక్కు లను, పెట్టుబడిదారీ విధానంలోని లోపాలను విమర్శించటంలో ఎన్నడూ చూపలేదు!

ప్రభుత్వ క్షేత్రాలలోనూ, సమిష్టి క్షేత్రాలలోనూ సంభవించిన కొన్ని వైఫల్యాలనుగూర్చి సోవియట్ పత్రికలు విపరీతవిమర్శ చేసినా, చైనాపత్రికలు అతిమర్మను గోంతలు కొండంతలుగా చేసి ప్రచురిస్తున్నాయని ప్రావ్దా పేర్కొన్నది. సోవియట్ యూనియన్‌లో వర్గపోరాటం కొనసాగుతోందన్న తమ వాదాన్ని సమర్థించుకునేందుకే ఈ పత్రికలు ఇలా చేస్తున్నాయని ప్రకటించింది.

అయినప్పటికీ చైనా పత్రికలు సోవియట్ యూనియన్ సాధించిన ఫలితాలను కప్పి పుచ్చలేక పోతున్నాయని ప్రావ్దా తెలియజేసింది.

చైనా వ్యతిరేక వ్యంగ చిత్రం

సోవియట్ పత్రికలు ఈవేళ ప్రధానంగా చైనా వ్యతిరేక కార్టూన్ ఒకటి ప్రచురించాయి.

రష్యన్ సమాచారపత్రిక "సోవియట్ రష్యా" మొదటి పేజీలో అణ్వస్త్రపియుల వ్యంగ్యచిత్రాలు కొన్ని ప్రచురించింది.

ఫ్రెంచి అధ్యక్షుడు చార్లెస్ డిగాల్ ఒక చెత్తబాబుతో గొప్పనం సాధించాలని పాటుపడుతున్నట్లుగా ఒక చిత్రంలో ప్రదర్శించారు. పశ్చిమ జర్మనీ మాజీ రక్షణ మంత్రి శ్రీ ఫ్రాన్జ్ జోసెఫ్‌స్ట్రాస్ నల్లకాగుర్తు గంపరణ ధరించి మోగిన్నట్లుగా మరొక చిత్రంలో చూపారు. మాస్కోలో కుదిరిన అణ్వస్త్ర పాటపరీక్షం పాక్షిక నిషేధం ఒప్పందాన్ని చూపి, అమెరికా అణు శాస్త్రవేత్త శ్రీ ఎడ్వర్డ్ టెల్లర్ తన చంటిబిడ్డ అణుబాంబును పీల్చుకున్నట్లు మరొక చిత్రంలో ప్రదర్శించారు

ఇలా చిత్రంలో, పిల్లవాడు నూనెలు కంటి ఒక పెద్ద పుస్తకాన్ని తెరచి ఉంచిట్టు, దాని వెనుక నిలబడిన ఒక వ్యక్తి చెయ్యి ఎత్తినట్టు, మరొక చేతిలో ఒక శాసనాన్ని పట్టుకున్నట్లు చూపారు. "ఉంటే అంతా ఉండాలి" అనే అర్థం వచ్చేట్లుగా తప్పదు చైనా భాషలో దానిమీద వ్రాసిఉంది. వక్త ముఖం మాత్రం చిత్రంలో కనిపించలేదు.

తాతా కంపెనీ సిబ్బందికి బోనసు

జంషెడ్‌పూరు, ఆగస్టు 25: తాతా ఇనుము-ఉక్కుసంస్థ సిబ్బందికి 1962-63 లో రు 150 లక్షలు బోనసుగా లభిస్తుంది. సరుడు 135 లక్షలే ఇచ్చారు జాతీయ కార్మిక కాంగ్రెసు అధ్యక్షులగల కార్మికసంఘ కార్యదర్శి (బి.జి. గోపాల్ నేటిరాత్రి ఒకబహిరంగసభలో ఈ విషయం ప్రకటించారు. మామూలుగా బోనసులో 25 శాతం కంపెనీ తన వద్దనే వుంచుకుని సిబ్బందికి కష్టకాలంలో ఇస్తుంది.

రాజధాని ప్రభుత్వ కళాశాలలో అసౌకర్యాలు

పట్టణ పౌరులు శ్రద్ధవహిస్తే పరిస్థితి మెరుగవుతుందని ప్రిన్సిపాల్ హితవు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, ఆగస్టు 25: తమ కళాశాలలో నేటికీ అనేక అసౌకర్యాలున్నాయనీ పౌరులు కొంతశ్రద్ధవహిస్తే ఖర్చులేకుండా అవి తొలగిపోగలవనీ ప్రిన్సిపాల్ ఆర్. ఆర్. సి. వి. ఆర్. ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ రామారావు సాయంకాలం కళాశాల విద్యార్థి యూనియన్, ఇతర యూనియన్‌ల ప్రారంభోత్సవ సభకు అధ్యక్షతవహిస్తూ అన్నారు.

పి. డబ్ల్యు. డి. సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీ ఎన్. సుబ్బారావు ఈ యూనియన్‌లకు ప్రారంభోత్సవం జరిపారు. ఇదే సందర్భంలో 'ప్రెషర్స్' దినోత్సవంకూడా జరిగింది. శ్రీ ఎ. లక్ష్మీనారాయణ స్వాగతం చెప్పారు సీనియర్ తరఫున ఎ. రామకృష్ణరావు, కుమారి ఎ. వెంకటలక్ష్మి జూనియర్లకు స్వాగతం చెప్పగా, శ్రీ సుందర్‌లాల్, జి. గాంధీ, కుమారి ఆర్. సత్యశారద జూనియర్తరఫున జవాబు యిచ్చారు.

ఆనంతరం ప్రిన్సిపాల్ శ్రీ రామారావు మాట్లాడుతూ ఇలా అన్నారు: "ఈ కళాశాలను ప్రభుత్వం 1958 జూలైలో తీసికొంది. కాని దీనివ్యవస్థలో ఎలాంటి మార్పూ రాలేదు. 1958 లో ఉన్నట్లే ఉంది. ఇప్పటికీ కళాశాలలో 150 మంది బాలికలు చదువుతున్నారు. స్త్రీ-కళాశాల రాకపూర్వం 250 మంది ఉండేవారు. అయితే నేటికీ ఇదొక్కటే సహ విద్యాకళాశాల. ఇక్కడి పరిస్థితి ఏమంటే-ఇటీవలే వచ్చే విద్యార్థులలో చాలామంది సాధారణ ప్రజ్ఞగలవారుగానే ఉంటున్నారు. అయితే ఫలితాలు మాత్రం బాగానే ఉంటున్నాయి. ఇక్కడి అధ్యాపకులకు ఎంతో అనుభవం ఉంది అందుచేత విద్యార్థుల ప్రతిభ ఎలాఉన్నా, ఫలితాలు బాగుంటున్నాయి. అయితే కళాశాల అవసరమాత్రం బాగులేదు. కళాశాలకు ఎవరికైనా అప్పగించడం సిగ్గుచేటుగా ఉంది. ఇక్కడ ఉద్యోగులకు, బాలికలకు, బాలురకు తగిన సౌకర్యాలయితే లేవు. మంచి రీడింగ్ రూంగాని, ఆధ్యాపకులు, బాలికలు తీరికవేళలలో ఉండడానికిగాని మంచి గదులు లేవు. సరయైన ఆటస్థలం కూడ లేదు అయితే ఇక్కడ పనిచేస్తున్నందుకు మేమేమీ సిగ్గు చెందడంలేదు. ఇందుకు నిజంగా మేం ఎంతో గర్విస్తున్నాం. ఇక్కడి విద్యార్థులను చూసికూడ మేము సిగ్గు చెందడంలేదు. పౌరులు తమ బాలబాలికలను చదువునిమిత్తం ఇచటికి పంపుతున్నారేగాని కళాశాలలోని పరిస్థితులను గమనించి, తగు శ్రద్ధ చూపేందుకు హామీ దుకు రావడం లేదు. తమ పిల్లలకు తగిన సౌకర్యాలు అయినా ఉన్నవో లేదో వారు పట్టించుకోవడం లేదు. ప్రజలు కొంత శ్రద్ధవహిస్తే పరిస్థితులు ఎంతో సుఖభంగా మెరుగు పడగలవు. అయితే ప్రజలు విరాళాలు ఇవ్వాలని నేను కోరడంలేదు. ప్రభుత్వమే తగినంత ఖర్చు చేయగలదు"

విద్యార్థులనుగురించి మాట్లాడుతూ వారు చాపరకు క్రమశిక్షణలోనే వ్యవహరిస్తున్నారనీ, పిల్లల నడవడికపైనే కళాశాలకు మంచిపేరు రావడం ఆధారపడి ఉన్నదని అన్నారు.

తరువాత శ్రీ సుబ్బారావు ప్రసంగిస్తూ వివేక విజ్ఞానాలు, ప్రజ్ఞను అలవరచుకొనవలసినదిగా విద్యార్థులకు హితవు చెప్పారు. విద్యార్థులు సత్ప్రవర్తన ద్వారా కళాశాలకు, పట్టణానికి పేరుతేవడానికి ప్రయత్నించాలని కోరారు.

శ్రీ నేరెళ్ల లక్ష్మణరావు వివిధరంగాలలో ప్రముఖ వక్తలను అనుకరిస్తూ వినోదప్రదర్శన జరిపారు.

శ్రీ ఎస్. ఎం. పి. ప్రసాదశర్మ వందన సమర్పణ చేశారు.

అస్పృశ్యతా నిర్మూలనకు సమాజాభివృద్ధి సిబ్బంది

నిమ్నజాతుల కమీషనర్ సూచన: చట్టం కట్టుదిటంగా అమలుచెయ్యాలని సిఫార్సు

న్యూఢిల్లీ, ఆగస్టు 26: విద్యావిషయకమైన చర్యలతోపాటు, అస్పృశ్యతా నిర్మూలన చట్టం నిబంధనలను నిక్కచ్చిగా అమలుజరపాలని నిమ్నకులాల, జాతుల కమీషనర్ శ్రీ అనీల్ చాందా తమ వార్షిక నివేదికలో సూచించారు.

ఇందుకు సమాజాభివృద్ధి కార్యక్రమ సాంఘిక సంక్షేమశాఖల సిబ్బంది బాగా ఉపయోగపడుతాయనీ ఈ చట్టంక్రింద జరిగిన నేరాలనుగూర్చి ఫిర్యాదులుచేసే బాధ్యతను గ్రామసేవకులకు అప్పగించాలనీ ఆయన సిఫార్సు చేశారు.

తమ తమ ప్రాంతాలలో అస్పృశ్యతా దురాచారం ఎంత ప్రబలంగా ఉందో తెలుసుకునేందుకు సంఘాలను నియమించే విషయం పరిశీలించాలని రాష్ట్రప్రభుత్వాలకు ఆయన సలహా చెప్పారు.

బజార్ సూతులు వినియోగించుకొనడాని ఎవరినీ అడ్డగించరాదని తెల్పుతూ, అట్లా అడ్డగించినట యితే అస్పృశ్యతానివారణ చట్టంక్రింద విధించే శిక్షలు విధించాలని సూచించారు. నిమ్నజాతుల వారిపట్ల వివక్షత చూపుతున్నారో టి సులు ప్రదర్శిస్తేనే క్షౌరశాలలకు, హోటళ్లకు, తదితర సంస్థలకు లైసెన్సులు మంజూరు చెయ్యాలని చెప్పారు.

అస్పృశ్యతా నివారణ కార్యక్రమంలో పంచాయతీలకు ప్రముఖమైనపాత్ర ఉండాలనీ ఈ దురాచారాన్ని రూపుమాపటంలో అవిశ్రాంత ఉపయోగపడగలవనీ కమీషనర్ సూచించారు నిమ్నకులాలకు జాతులకు చెందిన విద్యార్థులకు ఉపకారవేతనం సాధ్యమైనంతగా లభించేటందుకు ప్రతిరాష్ట్రం ఒక పథకాన్ని రూపొందించుకోవాలని శ్రీ చందా సూచించారు

సంవత్సర ప్రారంభంలో విద్యార్థులకు అర్థికపుస్తకాలు కలుగకుండా ఉండేందుకు రాష్ట్రప్రభుత్వాలు విద్యాసంస్థల ప్రధానాధ్యాపకులకు తగిన మొత్తాలు అందుబాటులో ఉంచాలని సిఫార్సుచేశారు.

పాంకేతిక, విద్యాసంస్థలలో ప్రవేశానికి కనీసవిద్యార్హతలు నిర్ణయించాలనీ, నిర్ణయించబడినదానికి మార్కులకంటే 50 శాతం మార్కులు తక్కువవచ్చిన నిమ్నకులాల, జాతులవిద్యార్థులను రిజర్వుడ్ సీట్లకు చేర్చుకోవాలనీ తెల్పారు.

వ్యవసాయకూలీకు జీవన భృతికలిగించే ధనరూపం దిచే పనిదగ్గర నిమ్నకులాల, జాతులపట్ల ప్రత్యేకశ్రద్ధ చూపాలనీ, పంచాన్‌లో మారిగా పిరికి వడ్డీలేని ఋణాలు మంజూరు చెయ్యడానికి శాసనాలు తయారు చేయవలసినదని కమీషనర్ రాష్ట్రప్రభుత్వాలకు సూచించారు.

నిమ్నజాతుల వారిపట్ల వివక్షత చూపుతున్నారని పేర్కొంటూ దుకాణాలలో ప్రముఖంగా నోటీసులు ప్రదర్శిస్తేనే క్షౌరశాలలకు, హోటళ్లకు, తదితర సంస్థలకు లైసెన్సులు మంజూరు చెయ్యాలని చెప్పారు.

అస్పృశ్యతా నివారణ కార్యక్రమంలో పంచాయతీలకు ప్రముఖమైనపాత్ర ఉండాలనీ ఈ దురాచారాన్ని రూపుమాపటంలో అవిశ్రాంత ఉపయోగపడగలవనీ కమీషనర్ సూచించారు నిమ్నకులాలకు జాతులకు చెందిన విద్యార్థులకు ఉపకారవేతనం సాధ్యమైనంతగా లభించేటందుకు ప్రతిరాష్ట్రం ఒక పథకాన్ని, రూపొందించుకోవాలని శ్రీ చందా సూచించారు

సంవత్సర ప్రారంభంలో విద్యార్థులకు అర్థికపుస్తకాలు కలుగకుండా ఉండేందుకు రాష్ట్రప్రభుత్వాలు విద్యాసంస్థల ప్రధానాధ్యాపకులకు తగిన మొత్తాలు అందుబాటులో ఉంచాలని సిఫార్సుచేశారు.

పాంకేతిక, విద్యాసంస్థలలో ప్రవేశానికి కనీసవిద్యార్హతలు నిర్ణయించాలనీ, నిర్ణయించబడినదానికి మార్కులకంటే 50 శాతం మార్కులు తక్కువవచ్చిన నిమ్నకులాల, జాతులవిద్యార్థులను రిజర్వుడ్ సీట్లకు చేర్చుకోవాలనీ తెల్పారు.

వ్యవసాయకూలీకు జీవన భృతికలిగించే ధనరూపం దిచే పనిదగ్గర నిమ్నకులాల, జాతులపట్ల ప్రత్యేకశ్రద్ధ చూపాలనీ, పంచాన్‌లో మారిగా పిరికి వడ్డీలేని ఋణాలు మంజూరు చెయ్యడానికి శాసనాలు తయారు చేయవలసినదని కమీషనర్ రాష్ట్రప్రభుత్వాలను కోరారు

న్యూఢిల్లీ, ఆగస్టు 25: నేపాల్ రాజదంపతులు మంగళవారంనాడు ఇక్కడకు వస్తున్నారు. దేశంలో 13 రోజులపాటు పర్యటిస్తారు. కాఠ్మాండూ నుంచి 9 రోజులు గడువు తరువాత సెప్టెంబరు 8 నతిరిగివచ్చి బెల్ హెలీప్యాడ్ వెడతారు. ఆయనవెంట విదేశమంత్రి శ్రీ తులసిగిరి, వారి సతీమణి, 8 మంది ఉద్యోగులు వుంటారు.

అస్సాం-తూర్పు పాకిస్థాన్ సరిహద్దుల్లో రక్షణ ఏర్పాట్లు

అస్సాం ప్రభుత్వానికి కేంద్రం సూచన

న్యూఢిల్లీ, ఆగస్టు 26. అస్సాం-తూర్పు పాకిస్థాన్ సరిహద్దున వున్న తాతీతిల్ గ్రామాలలో ప్రజలు ప్రశాంతంగా జీవించటానికి అవసరమైతే సాయుధ రక్షణ ఏర్పాట్లు చేయవలసిందిగా కేంద్ర ప్రభుత్వం అస్సాం ప్రభుత్వాన్ని కోరింది.

గడచిన పదిరోజుల్లో ఆ గ్రామాలలో రెండు సంఘటనలు జరిగిన సంగతి తెలిసిందే.

లోక్‌సభలో నేడు ఒకప్రధాన ప్రతిపాదనకు జవాబుగా ప్రధానమంత్రి ఈ విషయం వెల్లడించారు. తూర్పు పాకిస్థాన్ ఛీఫ్ మినిస్టరువారు ఆ ప్రాంతపు ప్రజలను బెదిరించటం మొదలైనవి చేస్తూండటంవల్ల ఈ చర్య తీసుకోవలసివచ్చిందని ఆయన తెలిపారు.

అడపాదడపా అశాంతికి ఆకరమవుతున్న ఆ ప్రాంతంలో సరిహద్దునుగుర్తుపెట్టి కొందరు మనం కోరామనీ, పాకిస్థాన్‌నుంచి సరియైన జవాబు రాలేదనీ, ఆదేశంలో చేసుకొన్న యుద్ధాదర్శ ఒడంబడిక ప్రకారం ఆ ప్రాంతం అస్సాం సివిల్ అధికారం క్రింద వున్నదనీ కూడా ప్రధానమంత్రి అన్నారు.

నేపాల్ జాతీయమండలి: పంచసూత్ర కార్యక్రమం

ఖట్మండు, ఆగస్టు 26 జాతీయ మార్గదర్శక మండలి రాజు శ్రీ మహేంద్ర పంచసూత్ర కార్యక్రమాన్ని ఇచ్చారు మండలి ప్రత్యేక సమావేశం నిన్న ఆయన అధ్యక్షతన జరిగింది కార్యక్రమ వివరాలు:

వివిధవర్గ సంస్థలు అనుసరించదగు కార్యక్రమం రూపొందించడం; ఈ విధ సంస్థల కార్యక్రమాలపాలు సమన్వయం; పంచాయతీలకు నిరియైనమద్దతు తయారుచేయడం; పంచాయతీల తగాదాలలో అవసరమయిన సంధానం చేయడం; ప్రజలలో ధర్మనిర్వహణ మనస్తత్వం పెంపొందేట్లు చూడడం.

వివిధ జిల్లాలలో పంచాయతీలకు, వారి సంఘాలకు ఆర్థికసాయం చేయడానికి ప్రత్యేక నిధులు ఏర్పాటు చేయడం కూడా ప్రధానమంత్రి అన్నారు.

శనివారం ఢిల్లీలో జరిగిన చరిత్రాత్మకమైన కాంగ్రెసు కార్యవర్గ సమావేశానికి వస్తున్న ప్రధాని శ్రీ నెహ్రూ, దేశీయ వ్యవహారాల మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి.

శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం

తబీజ్-ఇ-రమిల్ ప్రిలిమినరీ ఫలితాలు

తిరుపతి, ఆగస్టు 26 గతమార్చి ఏప్రిల్ మాసాలలో జరిపిన క్రింది పరీక్షలలో ఉత్తీర్ణులయిన వారి నంబర్ల వివరం:

అరబిక్‌లో ప్రవేశ పరీక్ష

పరీక్షకు కూర్చున్న 6వ నంబరు విద్యార్థి ఒక్కడూ తప్పిపోయారు.

తబీజ్ - ఇ - రమిల్ (ఫైనల్ మినరీ)

ప్రథమశ్రేణి : లేదు.
ద్వితీయ శ్రేణి 9 మరియు 10.
తృతీయ శ్రేణి 8 మాత్రం.

నిర్మల్ ఆయుర్వేదిక్ ఫార్మసీ

ఆయుర్వేదిక్ మెడిసిన్స్ తయారీదారులు

నిర్మల్ (ఆదిలాబాద్ జిల్లా)

ఫోన్ నెం. 2

తయారీ మందులు: ఆరోగ్యవరం, ఆరోగ్యవర్ధిని, ఆరోగ్యవటి, ఆరోగ్యరసాయనం, ఆరోగ్యరసాయనం, ఆరోగ్యరసాయనం